తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 10+4 వెల : 8.00





అసోంలోని తేజ్‌పూర్‌లో శనివారం సుఖోయ్ యుద్ధవిమానంలో ప్రయాణించిన రాష్ట్రపతి ముర్ము

# సీమకు మళ్లిస్తాం

>> పాటు మార్కెట్ లింకేజీ చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో అరటి రైతులు 45వేల టన్నులను ప్రతియేటా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేసి రికార్డు సృష్టిస్తున్నారు. దీనికి కారణం టిడిపి ప్రభుత్వ హయాంలో అరిటి రైతుల కోసం అప్పుడు సిఎం చంద్రబాబునాయుడు తీసుకున్నచర్యలే కారణం అన్నారు. అరటి రైతులను ప్రోత్సహించినట్లే చీనీ, పట్టు రైతులు ఇతర రైతులు పండించిన పంటలకు, పండ్లకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయానికి టెక్నాలజీని అనుసంధానం చేసే విషయంలో టిడిపి ప్రభుత్వం వచ్చాక ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. నేటి యువత బెంగుళూరు, హైదరాబాద్, ఇతర నగరాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల వైపు మొగ్గు చూపుతోంది. ఆ యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ రంగాన్ని ప్రక్షాళన చేసి అన్ని విధాలా రైతులకు మేలు కల్పించేందుకే చర్యలు తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ రేట్లు విపరీతంగా పెరిగాయి. వాటివల్లే ఎరువులు, క్రిమి సంహారక మందులు, ఇతర యంత్రాల ధరలు పెరిగాయని లోకేష్ అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుని, ఎరువులు, క్రిమి సంహారక మందులు ఇతర వ్యవసాయ యంత్ర పరికరాల ధరలు తగ్గే విధంగా చర్యలు తీసుకుంటాం. బటన్ నొక్కితేనే సబ్సిడి ధరలతో ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాలు సబ్సిడి ధరలతో అందే విధంగా టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. రైతులకు పంటనష్టం జరిగితే ఆదుకునే విధంగా ఇన్స్యూరెన్స్ ప్రీమియర్‌లు మేమే కడతామని ప్రభుత్వం చెప్పింది కానీ ఆచరణలో చేతులెత్తేసిందన్నారు. పంట నష్టంకూడా రాజకీయ కోణంలో వైఎస్సార్సీ ప్రభుత్వం చూస్తూ వైఎస్సార్సీ రైతులకే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు. చీనీ రైతులకు సంబంధించి ఇప్పటికీ మార్కెట్లలో మధ్య దళారి వ్యవస్థ ఉందని, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

**తలపాగ చుట్టి.. పంచె కడతా..:**

యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తూ.. పాదయాత్రను పూర్తి చేసి రైతుల మనస్సును గెలిచిన తర్వాత టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. తాత ఎన్టీరామారావు తరహాలో తలపాగా చుట్టి పంచ కడతానని యువనేత నారా లోకేష్ వెల్లడించారు. విశ్రాంత ప్రొఫెసర్ రమేష్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోకేష్ మాట్లాడుతూ.. ఏదో ఫోజులు ఇవ్వాలని ఇప్పుడు తలపాగా చుట్టి, పంచెలు కట్టడం సరికాదని, రైతుల మనస్సు గెలిచిన తర్వాతనే తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల బాగుకోసం ప్రయత్నిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ప్రభుత్వంపైన పోరాడుతున్నాని, ప్రజలు కూడా తగిన రీతిలో స్పందించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా స్పందించాలన్నారు. పిల్లల ఆలోచనలను బట్టి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఏతల్లిదండ్రులకైనా ఉందని, తన కుమారుడు దేవాన్ష్ వ్యవసాయంపై మొగ్గు చూపితే తప్పక ప్రోత్సహిస్తానని లోకేష్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# అవినీతిపై కొరడా

>> లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం. మండల స్థాయి వరకు కూడా ఏసిబిని బలోపేతం చేయాలిఅవినీతి నిరోధం, దిశ, ఎస్ఈబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లో ఉండాలి, ఈ మూడు అంశాలను పర్యవేక్షించడానికి ప్రతి జిల్లా స్థాయిలో ఒక అధికారి ఉండాలి. దిశ మాదిరిగా అవినీతి నిరోధానికి ఒక యాప్‌ను పెట్టాలనే ఎసిబి యాప్ తీసుకుని వచ్చామన్నారు. నెలరోజుల్లోగా యాప్‌ను తయారు చేయాలి, కార్యచరణ కూడా సిద్ధం చేయాలి. దీని ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు, తమ వద్దనున్న ఆడియో, వీడియో సహా పత్రాలను నేరుగా అప్‌లోడ్ చేయొచ్చు వీటిని నిర్ధారించడానికి అధునాతన ఫోరెన్సిక్ వ్యవస్థలు కూడా ఉండాలన్నారు. లంచాల కేసుల్లో అరెస్టయిన వారికి వేగంగా శిక్షలుకూడా పడాలన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాలను పరిశీలించి, మార్పులు, చేర్పులు ఉంటే చేసి సమర్ధవంతంగా అమలు చేయాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాల్లో అవినీతికి, లంచాలకు తావు ఉండకూడదు. ఏ అవినీతి వ్యవహారంపైన ఏసిబి పర్యవేక్షణ చేపట్టాలి ప్రభుత్వ పథకాల్లో అవినీతిపైన వచ్చిన ఫిర్యాదులపైన ఎసిబి దృష్టి పెట్టాలి సంబంధిత శాఖలు ఆ ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను ఎసిబి పర్యవేక్షించాలి దీనికోసం వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎసిబి మధ్య సినర్జీ ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలిఏసిబికి ఫిర్యాదు చేయాల్సిన నంబర్‌ను ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా బాగా కనిపించేలా హోర్డింగ్స్ పెట్టాలి-యాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయొచ్చుఅన్నదానిపై తగిన సూచనలు కూడా ఈ హోర్డింగ్‌లో ఉండాలి. దిశయాప్‌లు ఇంకా డౌన్‌లోడు కావాల్సిఉంది. ఈ యాప్ కచ్చితం అందరు ఆడపిల్లల దగ్గర ఉండాలి. ఇంట్లో నుంచి బయటకు అడుగుపెట్టిన ప్రతి బాలిక, మహిళ చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు. ఆపద, అవసరత సమయాల్లో ఎస్ఓఎస్ బటన్ నొక్కినా ఫోన్‌ను 5 సార్లు అటు, ఇటు ఊపితే చాలు 10–15 నిముషాల్లో పోలీసులు ఉంటారు. ఎంత వేగంగా ఘటనా స్థలానికి చేరగలిగితే అంతే వేగంగా నేరాన్ని నివారించగలుగుతాం. దీని వల్ల మహిళలు, బాధితులకు భద్రత కల్పించే విషయంలో గొప్ప మార్పు వస్తుంది. మధ్యం అక్రమ రవాణా, అక్రమ మధ్యం తయారీలను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు. విద్యా సంస్థల మీద పూర్తిగా నిఘా పెట్టాలి. ఎక్కడ ఏం జరిగిన.. మనకు వెంటనే సమాచారం వచ్చేలా అందుకు తగ్గ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కేవలం డ్రగ్స్‌ను విక్రయిస్తున్న వారిపైనే కాకుండా.. మూలాల్లోకి పోయి.. ఆ వ్యవస్థలను కూకటి వేళ్లతో పెకలించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాల యాల్లో ఉన్న మహిళా పోలీసుకు కూడా దిశ, ఎస్ఈబి, ఏసిబి ఈ మూడింటి కార్యకలాపాలపైన అవగాహన కల్పించాలని సిఎం జగన్ అన్నారు. యాప్స్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు, దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న వారికి సలహాలు, సూచనలను నోటిఫికేషన్స్ రూపంలో పంపించాలని సిఎం జగన్ సూచించారు. దీనివల్ల ఘటన జరగ్గానే యాప్‌ను చురుగ్గా వాడుకునేలా సిద్దంగా ఉంటారని సీఎం జగన్ అనా న్నరు. నేర నిర్ధారణకు అత్యంత కీలకమైన ఫోరెన్సిక్ వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు. అవసరమైన వాటిని అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది. అధికారులకు స్పష్టం చేసిన సిఎం. ఏసిబికి యాప్ ద్వారా ఆడియో ఫిర్యాదు సైతం చేయొచ్చని పేర్కొన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనని ఆయన అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లోగా ఏసిబి యాప్ రూపకల్పన జరగనుందని, నేర నిర్ధారణకు ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేయాలన్నారు. అలాగే మండల స్థాయి వరకు ఏసిబి స్టేషన్లు ఉంటాయని చెప్పారు. ఇతర విభాగాల్లో అవినీతి ఫిర్యాదులపైన ఏసిబి పర్యవేక్షణ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. డ్రగ్స్ వ్యవహారాలకు రాష్ట్రంలో చోటు ఉండరాదని తెలిపారు. ఇందుకోసం.. విద్యాసంస్థల పైన ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చీకటి ప్రపంచంలో వ్యవహారాలను నిర్మూలించాలని తెలిపారు. ప్రతినెలా ఈ అంశాల్లో ప్రగతిని నివేదించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఈబికి ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్ ఉంటుందని సిఎం వైఎస్ జగన్ దిశ తరహాలో అవినీతి ఫిర్యాదులకు గాను ఎసిబి యాప్ తేవాలని ఆయన అధికారులకు సూచించారు. ఏసిబి, దిశ, ఎస్ఈబిలు కార్యకలాపాలు సహా సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు చెక్ పెట్టాలన్నారు. అందుకు వీటికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. అవినీతి చోటు చేసుకుంటున్న విభాగాలను క్లీన్ చేయాల్సిందేనన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై చిత్రంలో ఉన్నారు

# పేదలకు ఉచిత వైద్యం

>> యాడారు. కడప నగరంలో 4 అర్బన్ హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండేవి. నూతనంగా 9 అర్బన్ హెల్త్ సెంటర్లను కడప నగరంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3 అర్బన్ హెల్త్ సెంటర్లను ఈ రోజు ప్రారంభం చేసినట్లు చెప్పారు. రూ.80లక్షల ఎప్రభుత్వ నిధులు కేటాయిస్తే మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి రూ.15లక్షల నుంచి రూ.16లక్షలు చొప్పున ఒక్కో అర్బన్ హెల్త్ సెంటర్‌లకు రూ.95 లక్షలతో నూతనంగా నిర్మాణాలు చేపట్టామన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని 172 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని 63 ల్యాబ్ టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతోందని ఇక్కడ ఒక ఎంబీబీఎస్ డాక్టరు సుమారుగా 12 మంది పారా మెడికల్ సిబ్బంది అర్బన్ హెల్త్ సెంటర్‌లో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచితంగా నెలకు సరిపడే మందులు ఇస్తారని తెలిపారు. ఉచితంగా రక్తపరీక్షలు నిర్వమిస్తారన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లు ఉదయం 9 గంటల సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్‌బేగం, కార్పొరేటర్లు అజమతుల్లాఖాన్, షఫీ, పాకా సురేష్, కె.బాబు, నాయకులు తోట క్రిష్ణ, జయచంద్రారెడ్డి, సుభాన్ బాషా, నిరంజన్‌రెడ్డి, రెడ్డిప్రసాద్, జమాల్ వలీ, రామచంద్రయ్య, కాంట్రాక్టర్లు బసవరాజు, సుదాకర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కె.నాగరాజు, అదనపు డీఎంహెచ్‌వో ఉమామహేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఈ రత్న రాజు, ఈఈ నారాయణ, డీఈలు రాజేష్, వేణుగోపాల్, ఏఈలు అంజనీ కుమార్, అబ్దుల్, వైద్యులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి

>> గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు. బిజెపి నేతలు రాష్ట్రంలో కుటుంబ పార్టీలను అంగీకరించమని చెప్పినట్లు సమాచారం. పోలవరం విషయంలోను అవగాహనతో మాట్లాడాలని వారు పవన్‌కు సూచించినట్లు సమాచారం. పవన్, నాదెండ్ల తాము బిజెపితో కలిసి నడుస్తామని, ఈ క్రమంలో తమ లక్ష్యం సీఎం జగన్‌ను గద్దెదించడం తమ ఆశయమని, టిడిపితో కలిసి నడవాలని చెప్పినట్లు వారే మీడియాకు వెల్లడించారు. దీనిప బిజెపి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. ప్రధాని నరేంద్రమోడీ హైదారాబాద్‌లో కుటుంబ పార్టీలపై తమ వైఖరి వెల్లడించారు. ఏపీలో జనసేనతో తాము కలిసి నడుస్తామని కుటుంబ పార్టీలతో కలిసే పనిలేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు పలు పర్యాయాలు స్పష్టం చేసారు. ఇటీవల గుంటూరు వచ్చిన బిజెపి మాజీ ఎంపీ యలమంచిలి సుజన చౌదరి తన బంధువు టిడిపి నేత ఆలపాటి రాజేంద్ర ఇంటికి వచ్చిన సందర్భంలో నర్మగర్భంగా టిడిపితో తమ పార్టీ కలిసి వెళ్లాలనే భావన వ్యక్తం చేసారు. ఆ సందర్భంలోను సోము వీ ర్రాజు కుటుంబ పార్టీలతో తమ పార్టీ కలిసి అడుగులు వేయదని తెల్చిచెప్పారు. ఈ క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ చివరి (మాజీ)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నిన్న బిజెపిలో చేరారు. ఆయనకు పార్టీ జాతీయ కార్యదర్శి బాధ్యతను అప్పగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయనకు ఎపి, కర్ణాటక, తెలంగాణా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. అంతేకాకుండా రాజంపేట ఎంపీగా నిలిపే ఆలోచనలో ఉందంటున్నారు. ఈ పరిణామాల మధ్య సోము వీర్రాజు ఢిల్లీ చేరుకున్నారు. ఆయన మూడు రోజులు అక్కడ పార్టీ జాతీయ అధ్యక్షుడితో పాటు అమిత్‌షాతో సహా అందరు కీలకనేతలతో మాట్లాడతారు. కిరణ్‌కుమార్‌రెడ్డి చేరికను సోము హర్షిస్తున్నారు. అందువలన పార్టీ కేంద్రనాయకత్వం ఇద్దరి సమన్వయంతో కొన్ని కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి కీలకాదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. పార్టీ నాయకత్వంతో సోము రాష్ట్రంలో వైకాంగ్రెస్ పాలన, ఆ పార్టీ వైఖరిని గురించి అధిష్టానానికి తెలుపనున్నారు. ఇటీవల ఎంఎల్‌సీ ఎన్నికల్లో గెలవడానికి అవకాశం ఉన ్నప్పటికి బిజెపి ఎంఎల్‌సీ మాధవ్‌కు సహకరించని జనసేన నేత పవన్ తీరును వివరించే అవకాశం ఉందంటున్నారు.

# కిరణ్ కీలకం!

సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కలుసుకునే అవకాశం ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. కిరణ్‌కుమార్ భారతీయ జనతాపార్టీలో చేరిన సందర్భంలో సమైక్యాంధ్ర ఉద్యమ నేపథ్యంలో ఆయనతో సన్నిహితంగా ఉండి ఇప్పుడు టిడిపిలో కీలకంగా పనిచేస్తున్న కొందరు నేతలు బిజెపి తీర్థం పుచ్చుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# గ్రీన్ సిగ్నల్

>> ఇటల రాజేందర్ స్వాగతం పలికారు. బేగంపేట్ నుంచి ఎస్పీజీ దళాల ప్రత్యేక కాన్వాయ్ పర్యవేక్షణలో మోడీ సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్నారు.

**రైల్వే స్కూల్లో చదివే విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన ప్రధాని**

వందే భారత్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా రైల్లో ప్రయాణించేందుకు ట్రైన్ ఎక్కిన రైల్వే స్కూల్ విద్యార్థులను ప్రధాని ఎంతో ఆత్మీయంగా పలకరించి వారితో ముచ్చటించారు. అదేవిదంగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయా రైల్వే స్టేషన్లలో ప్రజలు, బీజేపీ శ్రేణులు జాతీయ జెండాలతో ట్రైన్‌కు స్వాగతం పలికారు. మరికొందరు ట్రైన్ వద్ద సెల్ఫీలు దిగి ఆనందం వ్యక్త పరిచారు.

సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో వివిధ అభివృద్ది పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధాని నరేంద్రమోడీ బిజేపీ కార్యాలయ సిబ్బందితో ఆప్యాయంగా పలకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీసుకున్న చొరవతో ఆఫీస్ సిబ్బందిని కలిసేందుకు పీఎం కార్యాలయం అనుమతి నిచ్చింది. దీంతో స్టేషన్‌కు చేరుకున్న సిబ్బందితో మోడీ మాట్లాడారు. ఎలా ఉన్నారంటూ వారి యోగ క్షేమాలను అడిగారు. ఎన్నిఏళ్లుగా కార్యాలయంలో పనిచేస్తున్నారని వారిని అడిగారు. కార్యాలయంలో పనిచేస్తున్న డ్రైవర్, ఆఫీస్ స్వీపర్, ఆఫీస్ బాయ్, బంగారు శ్రుతి, ఆఫీస్ ఇంచార్జి కేవీఎస్ఎన్‌రాజు, ఉమాశంకర్‌తో పాటు అక్కడికి వచ్చి మరికొందరి సిబ్బందితో ఆప్యాయంగా ప్రధాని మాట్లాడారు. దేశప్రధానిని కలిసే అదృష్టం తమకు దక్కడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

# భారీగా ఐపిఎస్‌ల బదలీ

>> పట్టణం లా అండ్ ఆర్డర్ డీసీపీగా, అక్కడ డీసీపీగా ఉన్న గరుడ్ సుమిత్ సునీల్ ఎస్ఐబీ ఎస్పీగా బదిలీ అయ్యారు. పాడేరు అదనపు ఎస్పీ తుహిన్ సిన్హా అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. కాకినాడ ఎస్పీని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయమన్నారు. వెయిటింగ్‌లో ఉన్న కెవి మురళీ కృష్ణను అనకాపల్లి ఎస్పీగా బదిలీ చేసారు. అక్కడ ఎస్పీగా ఉన్న గౌతమిశాలిని విశాఖపట్టణం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండంట్‌గా బదిలీ చేసారు. డాక్టర్ అంబెద్కర్ కోనసీమ ఎస్పీ సిహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డిని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న పి.శ్రీధర్‌ను కోనసీమ జిల్లా ఎస్పీగా బదిలీ చేసారు. విజయవాడ శాంతిభద్రతలు డిసిపి డి.మేరీ ప్రశాంతిని ఏలూరు ఎస్పీగా నియమితులయ్యారు. ఏలూరు ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మను విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న తిరుమలేశ్వర్‌రెడ్డిని నెల్లూరు జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు, నెల్లూరు ఎస్పీ సీహెచ్ విజయరావు కాకినాడ ఏపీఎస్పీ బెటాలియన్‌గా నియమించారు. ఎసిబి ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నమయ్యజిల్లా ఎస్పీగా నియమితులయ్యారు. అక్కడి ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును సిఐడి ఎస్పీగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కె.వి శ్రీనివాసరావును ఎస్పి అనంతపురంగా నియమితులయ్యారు. అనంతపురం ఎస్పీ ఫక్కీరప్పను ఎస్పి సిఐడిగా నియమితులయ్యారు. వెయిటింగ్‌లో ఉన్న ఎస్వి మాధవరెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా ఏస్పీగా నియమితులయ్యారు. అక్కడి ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్‌ను విజయవాడ రైల్వే ఏస్పీగా నియమించారు. రంపచోడవరం అదనపు ఏస్పీ ఆపరేషన్ జి.కృష్ణకాంత్‌ను ఎస్పీ కర్నూలుగా నియమించారు. అక్కడి ఎస్పీ సిద్దార్ధ కౌశల్‌ను అక్టోపస్ ఏస్పీగా నియమించారు. అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ అజిత వేజెండ్లను డిసిపి విజయవాడగా నియమించారు. చిత్తూరు ఎస్పీ(పరిపాలన) పి.జగదీష్‌ను అనంతపురం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్‌గా నియమించారు. పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) బిందు మాధవ్ గరికపాటిని గ్రేహౌండ్స్ ఎస్పీగా నియమితులయ్యారు,

**మరికొందరు ఐఎఎస్ అధికారులు బదిలీ**

రాష్ట్రంలో మరి కొంతమంది ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇటీవల 57 మందిని ప్రభుత్వం బదిలీ చేసిన నేపథ్యంలో కొత్తగా ఇందనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు ఇందన ట్రాన్స్‌కో సీఎండీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇప్పటి వరకు సర్వశిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న ఎస్.శ్రీనివాసరావును బదిలీ చేసారు. ఆయన స్థానంలో బి.శ్రీనివాసరావును నియమించారు. ఐఎఎస్ అధికారి వెట్రిసెల్వి బదిలీ చేస్తూ ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది. ప్రసవ సెలవుపై వెళ్లిన నారపురెడ్డి మౌర్యను కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న హరితను తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా బదిలీ చేసారు. ఆయన స్దానంలో వికాస్ మర్మత్ నియమితులయ్యారు. సిసిఎల్‌ఏ జాయింట్ సెక్రెటరీ (విజిలెన్స్) చామకూరి శ్రీధర్‌ను, బాపట్ల జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌ను ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించారు.

## వారం - వర్జ్యం

**9-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె రేవతి
తదియ ఉ.09-09; విశాఖ మ.01-43
వర్జ్యం సా.05-38 ల 07-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతాన ప్రాప్తి. రుణాలు లభిస్తాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభాలుంటాయి.

**మిథునం:** విద్యార్థులకు శ్రమ అధికం. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కన్య:** వాహన యోగం. సాహితీ సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** రుణాలతో ఇబ్బందులుంటాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. శారీరక శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శ్రమ అధికం.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురయ్యే ఆస్కారం. ఉద్యోగులకు అధిక వత్తిడి.

**మీనం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆచి తూచి మాట్లాడటం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:08/04/23

| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 679284 | 1st Prize Rs.100000/- 524537 |
| 2nd Prize Rs.7000/- 30818 | 2nd Prize Rs.7000/- 97990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05339 14626 41481 43891 48887 | 07555 20982 27546 30191 37084 |
| 58406 58887 63647 64362 66549 | 42039 48511 70174 95458 95989 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0903 4395 5271 5281 5297 5446 6493 | 0346 1225 1565 1874 3413 6598 7491 |
| 7749 9203 9792 | 7785 9020 9758 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0350 1041 1224 1603 4627 5088 5950 | 3401 3469 3924 4157 4620 5737 5770 |
| 6195 9305 9774 | 7578 9035 9861 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1392 2849 5210 6592 7727 8959 | 0100 1083 2199 3671 5468 7082 9308 |
| 0265 1715 3274 5303 6725 7728 8984 | 0228 1271 2201 3683 5654 7168 9435 |
| 0375 1792 3553 5486 6834 7789 8990 | 0264 1335 2403 3792 5703 7221 9601 |
| 0471 1847 3585 5571 6975 7869 9106 | 0423 1346 2420 3837 5724 7385 9615 |
| 0523 1945 3729 5587 7093 7872 9185 | 0491 1349 2673 3935 6248 7386 9694 |
| 0561 1992 3770 5763 7109 7879 9215 | 0517 1379 2983 4010 6295 7579 9721 |
| 0633 2145 3942 5782 7153 7962 9488 | 0555 1398 3013 4061 6351 7674 9732 |
| 0659 2208 4011 5825 7277 8430 9555 | 0583 1511 3107 4077 6370 8057 9750 |
| 0953 2242 4454 6062 7282 8588 9563 | 0699 1524 3126 4426 6420 8177 9855 |
| 0966 2262 4501 6114 7345 8623 9828 | 0712 1625 3190 4596 6430 8227 9888 |
| 0981 2288 4838 6180 7399 8656 | 0721 1626 3271 4668 6437 8459 |
| 1075 2324 4840 6350 7540 8675 | 0745 1629 3388 4869 6699 8558 |
| 1203 2506 4867 6486 7567 8775 | 0756 1654 3520 4920 6849 8685 |
| 1229 2603 5082 6515 7595 8799 | 0810 1915 3529 4949 6886 8902 |
| 1234 2645 5175 6576 7724 8942 | 0841 2189 3603 5437 6978 9184 |

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:08/04/23

| DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 146749 | 1st Prize Rs.100000/- 863891 |
| 2nd Prize Rs.7000/- 88020 | 2nd Prize Rs.7000/- 72286 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18165 19812 28117 50730 55552 | 08207 26395 52755 61780 69500 |
| 66938 68138 70560 87910 89962 | 71168 85454 88589 91861 94614 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0500 0643 1468 1630 2387 4357 4471 | 3153 3501 4509 4929 5573 5768 6107 |
| 6558 8512 8624 | 7890 8598 9599 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0963 1435 2598 3302 3530 3653 5050 | 0381 0849 0987 1559 2034 4403 4550 |
| 6188 6989 9803 | 7152 8526 9992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 2025 2975 4853 6351 7445 8691 | 0024 2100 4185 5668 6782 8150 9279 |
| 0129 2027 2980 4946 6360 7738 8700 | 0328 2171 4197 5699 6785 8181 9311 |
| 0179 2227 3166 4968 6458 7773 8957 | 0366 2236 4257 5725 6888 8239 9322 |
| 0229 2253 3256 5058 6465 7861 9020 | 0393 2285 4603 5770 6914 8244 9611 |
| 0348 2259 3326 5102 6546 7885 9121 | 0660 2330 4628 5947 6924 8293 9640 |
| 0443 2275 3648 5141 6700 7928 9395 | 0699 2515 4919 6095 6930 8453 9711 |
| 1037 2528 3763 5270 6725 8137 9406 | 0851 2535 5003 6112 6978 8462 9758 |
| 1436 2619 3814 5429 6770 8168 9522 | 0880 2824 5243 6134 7030 8493 9887 |
| 1443 2640 4025 5451 7017 8245 9556 | 1190 2915 5316 6151 7204 8726 9908 |
| 1496 2665 4093 5453 7059 8274 9685 | 1332 3163 5362 6193 7214 8908 9958 |
| 1581 2692 4098 5620 7247 8284 | 1477 3212 5481 6349 7270 8983 |
| 1748 2767 4229 5659 7279 8408 | 1480 3482 5651 6406 7370 9047 |
| 1909 2881 4496 5719 7332 8458 | 1591 3918 5653 6581 7406 9171 |
| 1938 2898 4781 5882 7337 8640 | 1801 3961 5656 6724 7586 9266 |
| 2014 2932 4823 6237 7419 8653 | 2053 3990 5660 6737 7632 9277 |

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:08/04/23

| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.100000/- 621852 | 1st Prize Rs.50000/- 469573 |
| 2nd Prize Rs.7000/- 49123 | 2nd Prize Rs.7000/- 90980 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04061 07486 23292 28896 30253 | 04835 21621 27954 29282 41535 |
| 36950 42844 49149 72949 93105 | 42528 46551 53415 55528 90995 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1784 2969 2978 3174 3253 3532 3795 | 0181 0742 0750 0881 2529 3844 4014 |
| 8137 8434 8655 | 4050 6463 9662 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0648 1156 2498 5171 5337 6608 6689 | 0717 1993 2961 3183 6294 7245 7559 |
| 7408 7730 9808 | 7946 8866 9857 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0248 1712 3182 4481 6157 7872 9088 | 0306 1860 3413 4512 5889 7791 9168 |
| 0403 2046 3262 4629 6219 7981 9190 | 0309 1896 3449 4736 6066 7814 9207 |
| 0491 2148 3337 4683 6222 7993 9231 | 0394 1920 3452 4776 6191 7971 9227 |
| 0575 2153 3415 4733 6500 8184 9466 | 0417 2540 3507 4916 6477 8035 9336 |
| 0619 2201 3541 4810 6605 8185 9491 | 0548 2591 3558 5104 6654 8100 9598 |
| 0636 2417 3550 4911 6944 8335 9590 | 0559 2628 3581 5143 6674 8182 9683 |
| 0643 2502 3558 5219 6988 8377 9756 | 0622 2805 3588 5197 6858 8232 9826 |
| 0667 2534 3789 5311 7108 8515 9880 | 0791 2869 3612 5234 6879 8278 9905 |
| 0748 2582 3839 5498 7201 8554 9958 | 0898 2972 3671 5456 6974 8346 9920 |
| 0794 2635 3903 5578 7389 8576 9975 | 0987 2974 3681 5460 6983 8397 9987 |
| 0876 2707 3924 5691 7446 8648 | 0996 3025 4000 5695 7052 8422 |
| 1273 2819 3971 5751 7481 8669 | 1381 3162 4052 5717 7502 8441 |
| 1398 2897 4040 5864 7516 8967 | 1415 3226 4216 5779 7562 8769 |
| 1664 2973 4338 5974 7693 8996 | 1603 3242 4395 5861 7665 8800 |
| 1709 3070 4381 6144 7803 9037 | 1820 3397 4438 5875 7667 8922 |

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:08/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 355238 | 1st Prize Rs.50000/- 578475 |
| 2nd Prize Rs.7000/- 78725 | 2nd Prize Rs.7000/- 78626 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02250 26109 37537 38002 65106 | 14548 16351 20983 21604 24737 |
| 66836 74282 80175 91584 97274 | 25610 35588 80019 96981 98461 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0099 1350 2098 3085 4303 5654 5982 | 1416 1719 2258 4450 5391 5704 7198 |
| 7956 8829 9421 | 7837 9812 9916 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2272 2597 2635 3937 5117 5421 5903 | 0612 0961 3009 4832 6373 6697 7129 |
| 6069 6480 8211 | 8803 9235 9378 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0095 1906 4060 5290 6798 8132 9158 | 0060 1624 3136 5193 6049 7776 8967 |
| 0318 2289 4095 5291 6874 8340 9174 | 0068 1673 3191 5241 6117 7798 9042 |
| 0365 2865 4172 5320 6928 8353 9248 | 0217 1910 3350 5291 6227 8036 9269 |
| 0612 2911 4180 5490 7084 8416 9389 | 0258 1994 3512 5299 6240 8051 9339 |
| 0639 2944 4304 5653 7308 8547 9610 | 0300 2431 3517 5367 6370 8105 9397 |
| 0676 2980 4333 5947 7337 8555 9651 | 0362 2480 3615 5463 6435 8295 9451 |
| 0708 3186 4364 6170 7379 8565 9696 | 0580 2537 3644 5491 6483 8340 9459 |
| 1006 3253 4719 6247 7431 8573 9746 | 0696 2676 3746 5509 6760 8436 9547 |
| 1126 3361 4860 6311 7454 8752 9894 | 0868 2773 3758 5575 6842 8553 9695 |
| 1169 3435 4882 6333 7566 8916 9897 | 1043 2859 3866 5827 7015 8744 9807 |
| 1254 3656 4911 6432 7567 8981 | 1107 2966 3870 5854 7153 8765 |
| 1581 3693 5086 6456 7611 9003 | 1148 2991 3982 5861 7241 8776 |
| 1640 3711 5123 6461 7768 9004 | 1310 2997 4210 5880 7295 8852 |
| 1784 3732 5154 6663 7931 9040 | 1529 3119 5013 5945 7536 8893 |
| 1902 3923 5180 6725 8092 9119 | 1584 3131 5151 5971 7649 8901 |

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:08/04/23

| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.50000/- 662925 | 1st Prize Rs.50000/- 432637 |
| 2nd Prize Rs.7000/- 35389 | 2nd Prize Rs.7000/- 82541 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03724 04208 09348 25086 42306 | 06330 12371 25206 26676 31152 |
| 42603 56039 73685 81134 89618 | 45382 46321 52319 61720 86393 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0878 1452 5519 6083 6474 7774 9227 | 1639 3113 4132 5086 5198 6493 7357 |
| 9499 9637 9747 | 8100 8564 9181 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0251 1106 1825 4355 4960 6166 6189 | 1586 1775 2029 3218 4003 5761 6097 |
| 7457 9053 9579 | 6610 6943 7076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0100 1584 2762 4455 6237 7661 8983 | 0004 1472 2098 3983 5376 7548 8869 |
| 0302 1683 2770 4545 6291 7685 9015 | 0091 1488 2294 4013 5392 7607 9049 |
| 0346 1701 3093 4754 6340 7716 9156 | 0159 1513 2437 4088 5456 7610 9058 |
| 0401 1832 3337 4856 6414 7747 9190 | 0361 1573 2535 4185 5527 7758 9472 |
| 0510 1842 3366 4888 6421 7781 9247 | 0373 1576 2542 4407 5809 7782 9511 |
| 0513 1862 3495 5129 6462 7786 9249 | 0445 1614 2805 4493 5951 7839 9553 |
| 0552 1872 3683 5171 6486 7829 9441 | 0460 1657 2929 4587 6105 8027 9571 |
| 0631 2011 3714 5184 6578 8328 9632 | 0545 1743 3087 4618 6338 8065 9667 |
| 0668 2038 3737 5458 6954 8408 9690 | 0588 1766 3274 4740 6711 8288 9932 |
| 0716 2182 3742 5496 6969 8451 9700 | 0657 1841 3423 5157 6751 8467 9970 |
| 0919 2259 4159 5674 6972 8600 | 0718 1890 3505 5165 6876 8489 |
| 1092 2362 4195 5685 7081 8608 | 0758 1917 3559 5177 6931 8493 |
| 1151 2559 4343 5714 7177 8657 | 0824 1980 3618 5295 6954 8771 |
| 1243 2689 4382 5986 7344 8780 | 0834 1993 3780 5326 7155 8782 |
| 1483 2739 4433 5987 7604 8949 | 1013 2073 3857 5341 7398 8797 |

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:08/04/23

| SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 173776 | 1st Prize Rs.50000/- 237493 |
| 2nd Prize Rs.7000/- 48583 | 2nd Prize Rs.7000/- 94638 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12795 25849 35902 37650 43751 | 17847 23683 36897 41245 58858 |
| 58897 63482 74229 81352 96336 | 63585 69446 74689 82367 99792 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0006 1018 1660 2141 4623 4719 5210 | 1246 1793 4956 5139 5178 6018 6640 |
| 6239 7939 8199 | 8146 8891 9790 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0493 0760 0812 2306 4116 6157 7790 | 0568 0854 1742 1788 2722 2743 3088 |
| 7850 8615 9369 | 4312 4628 5104 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1511 2989 4828 6087 7615 8923 | 0031 1973 3374 4508 6969 7852 9292 |
| 0071 1943 3064 4844 6171 7631 9195 | 0115 1995 3400 4758 7016 7898 9293 |
| 0181 1981 3377 4875 6344 7634 9239 | 0117 2035 3498 5097 7022 8042 9336 |
| 0191 2113 3378 4936 6371 7666 9278 | 0219 2037 3504 5362 7143 8069 9469 |
| 0193 2184 3444 4987 6373 7730 9351 | 0511 2128 3735 5544 7146 8113 9664 |
| 0322 2237 3477 5013 6464 7752 9354 | 0628 2368 3856 5838 7167 8114 9727 |
| 0445 2289 3478 5041 6532 7762 9424 | 0889 2484 3880 5911 7332 8152 9734 |
| 0455 2304 3522 5145 6698 7779 9469 | 1074 2625 3883 5954 7351 8228 9878 |
| 0467 2369 3919 5265 6984 7973 9541 | 1137 2719 3974 6118 7477 8258 9914 |
| 0795 2468 4091 5291 7091 8024 9841 | 1432 2947 4131 6131 7529 8351 9943 |
| 0867 2525 4180 5507 7396 8428 | 1506 3006 4252 6203 7536 8650 |
| 0891 2576 4270 5576 7485 8441 | 1715 3179 4357 6334 7586 8812 |
| 0927 2659 4312 5702 7527 8592 | 1722 3220 4401 6383 7682 8826 |
| 1073 2696 4655 5986 7541 8875 | 1724 3230 4445 6680 7713 9210 |
| 1353 2748 4670 6014 7589 8886 | 1902 3330 4458 6743 7851 9241 |

సాహితీ గత సంచికలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
9-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 68, పేజీలు : 10+4 వెల : 8.00

గంజాయి సాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్ 5లో
10, 11 తేదీల్లో అమిత్‌షా అరుణాచల్ పర్యటన

# అవినీతిపై కొరడా

## • అన్ని ప్రభుత్వ యంత్రాంగాల్లో అవినీతి నిరోధానికి కఠిన చర్యలు • దిశ ఎస్ఇబికి అత్యంత ప్రాధాన్యత • పారదర్శకంగా గోరుముద్ద, సంపూర్ణ పోషణ: సిఎం జగన్



**విజయవాడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త ప్రతినిధి** :రాష్ట్రంలో అన్ని యంత్రాంగాల్లో అవినీతిని పూర్తి స్థాయిలో నియంత్రించేందుకు సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంలో అవినీతి నిరోధకశాఖ అత్యంత అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించాలని సిఎం జగన్ ఆ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎసిబి, దిశ ఎస్ఈబి కార్యకలాపాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలవైపు ఏకాగ్రతతో ముందుకు సాగాలన్నారు. అవినీతి నిరోధానికి ఏసిబిలో 14400 నెంబర్ పెట్టామన్నారు. ఈ నెంబర్‌ను మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకురావాలి. ఏసిబి విధులేంటి, ఎలా పనిచేస్తుందన్నది విస్తృతంగా తెలియాలన్నారు. అవినీతికి ఎక్కడ కూడా ఆస్కారం ఉండకూడదు. ఎక్కడ కూడా అవినీతి అన్నది కనిపించకూడదు. ఏసిబికి ఇది ప్రాథమిక విధి కావాలన్నారు. ఆడియో, వీడియో రికార్డింగ్ సాక్ష్యాలున్నా వాటిని ఎసిబి నెంబరు చేరవేసే ఏర్పాటు ఉండాలన్నారు. అందుకు తగినట్టుగా నెంబరు ఏర్పాటు చేసి, దాని విస్తృతంగా ప్రచారం చేయాలి. అవినీతి కేసులు ఎక్కువగా నమోదవుతున్న విభాగాల్లో మరింత దృష్టి పెట్టాలన్నారు. గ్రామ, వార్డుసచివాలయాలు అవినీతికి దూరంగా ఉన్నాయి. భవిష్యత్తులో కూడా ఈ వ్యవస్థలో అవినీతి వ్యవహారాలు కనిపించకూడదన్నారు. దీనికోసం అవసరమైన ఎస్ఓపిలు తయారు చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోకి సబ్ రిజిస్ట్రారు వ్యవస్థలు వస్తున్నాయి. సర్వేయర్లు వస్తున్నారు. భూముల పంపకాల వల్ల వచ్చే డివిజన్, సర్వే, రిజిస్ట్రేషన్ తదితరప్రక్రియలన్నీ సచివాలయాల్లోనే జరుగుతాయన్నారు. అలాంటి సందర్భాల్లో కూడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు.

అవినీతి చోటు చేసుకుంటున్న వ్యవస్థలను క్లీన్ చేసుకుంటూ వెళ్లాలన్నారు. అవినీతి జరుగుతున్నట్టుగా ఆడియో రికార్డు ఉన్నా, దాన్ని పంపించినా సరే .. చర్యలు తీసుకునేటట్టుగా వ్యవస్థ ఉండాలి. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎక్కడా కూడా పైసా అవినీతి, వివక్షకు తావు లేకుండా ప్రజల ఖాతాలకు పంపాం. దేవుడి దయవల్ల ఎలాంటి అవినీతికి చోటు లేకుండా ఇవన్నీ చేస్తున్నాం. మండల స్థాయివరకు కూడా ఎసిబిని బలోపేతం చేయాలి. అవినీతి నిరోధం, దిశ, ఎస్ఇబి.. ఈ మూడు అంశాలకు సంబంధించి మండల స్థాయిల్లో స్టేషన్లు ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. రూ.1.35 లక్షల కోట్లు మూడేళ్లు కాకముందే డిబిటి పద్ధతుల్లో ప్రజలకు ఇచ్చాం ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఎక్కడ కూడా పైసా అవినీతి, వివక్షకు తావు ≫2



శనివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో వందేభారత్ రైలును పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని

## సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్‌కు

# గ్రీన్ సిగ్నల్

### పచ్చజెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్...తిరుపతి మధ్య నడువనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రెన్‌ను శనివారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సికింద్రాబాద్ స్టేషన్‌ల్లో జెండా ఊపి ప్రారంభించారు. 10వ నెంబర్ ఫ్లాట్‌ఫాం వద్ద ఆయన ట్రేన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా ప్రధాని సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులకు, ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్‌లో భాగంగా 13 ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను ప్రారంభించారు. మొత్తం రూ.11వేలకోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని స్వీకారం చుట్టారు. బేగంపేట్ విమానాశ్రయం నుంచి సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్న ప్రధాని మొదట వందేభారత్ ట్రైన్ ఎక్కి అనంతరం జెండా ఊపి రైలును ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గవర్నర్ తమిళిసై సౌందరాజన్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి గవర్నర్ తిమిళిసై, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డా.లక్ష్మణ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్, ఎమ్మెల్యే ≫2

# ఇక కిరణ్ కీలకం!

## కర్ణాటక ఎన్నికలలో ప్రత్యేక బాధ్యతలు!

### ఢిల్లీలో అమిత్‌షా, నడ్డాతో భేటీ

### కిషన్ రెడ్డి ఇంట్లో సోము వీర్రాజుతో సమావేశం



శనివారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన కిరణ్

**విజయవాడ, ఏప్రిల్8, ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీలో చేరిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ(చివరి)ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా నివాసంలో అమిత్‌షాను కిరణ్ కుమార్‌రెడ్డి కలుసుకున్నారు. అమిత్‌షాతో నల్లారి తాజా రాజకీయాలపై కొద్ది సేపు చర్చించారు. నడ్డా నివాసంలోనే పార్టీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కర్ణాటక మాజీ సిఎం యడ్యూరప్పను, కర్ణాటక ప్రస్తుత ముఖ్యమంత్రి బొమ్మైలను కిరణ్‌కుమార్‌రెడ్డి కలిసారు. అనుసరణగా జెపి నడ్డాఇంట్లోనే జరిగిన కర్ణాటక ఎన్నికలపై చర్చలోను కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల్లో అనుసరించాల్సిన వైఖరి, అభ్యర్థుల ఖరారు, ఇతరంశాలపై ఈచర్చ సాగినట్లు సమాచారం. కర్ణాటక ఎన్నికలకు సంబంధించి కిరణ్‌కుమార్‌రెడ్డికి పలు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా తెలుగు ఓటర్లను ఆకర్షించేందుకు బెంగుళూరు కేంద్రంగా కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు వినియోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ప్రధాన మంత్రి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరి, పార్టీ పార్లమెంటరీ బోర్డు భేటీలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో భేటీకి ముందు గాని, తరువాతగాని నరేంద్రమోడీని మాజీ ≫2

# రాష్ట్రంలో భారీగా ఐపిఎస్‌ల బదలీ

## ఏలూరు రేంజ్ డిఐజిగా అశోక్ కుమార్

### విశాఖ కమిషనర్‌గా త్రివిక్రమ వర్మ


**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను బదలీ చేసారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎసిబి అదనపు డైరెక్టర్ జివిజి అశోక్‌కుమార్‌ను ఏలూరు రెంజ్ డిఐజిగా బదిలీ చేసారు. ఏలూరు డిఐజి జి.పాలరాజును గుంటూరు ఐటి దిశకు, ఏఐజీ, శాంతి భద్రతలు ఆర్ఎన్ అమ్మిరెడ్డిని అనంతపురం డిఐజిగా బదిలీ చేసారు. అనంతపురం డిఐజిను డిఐజి సెబ్‌కు బదిలీ చేసారు. దిశ డీఐజీ బి,రాజకుమారిని ఏపీఎస్పీ బెటాలియన్ డిఐజిగా, సర్వశ్రేష్ట త్రిపాఠి వెయింటింగ్ నుంచి డిఐజి పరిపాలన, పోలీసు ప్రధాన కార్యాలయానికి బదలీ అయ్యారు. కమాండెంట్ ఏపీఎస్పీ విశాఖపట్టణం బెటాలియన్ కోయ ప్రవీణ్ డిఐజీ గ్రేహౌండ్స్‌కు బదిలీ అయ్యారు. డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శంఖబ్రత బాగ్చీ అదనపు డిజిపి, శాంతిభద్రతల విభాగం, అదనపు డిజిపి పర్సనల్ అండహ్ అడ్మిన్ అదనపు బాధ్యతలు అప్పగించారు. రవిశంక్ అయ్యాన్నార్ అదనపు డిజిపి శాంతిభద్రతల విభాగం డిజి విజిలెన్స్ అండ్ ఎన్‌పోర్సుమెంట్‌కు బదిలీ అయ్యారు.

అదనపు డిజిపి ప్రోవి జన్స్ అండ్ లాజిస్టిక్ అతుల్‌సింగ్ పోలీసు నియామక మండలి చైర్మన్‌గా, అదనపు డీజీపీ, ఏపీఎస్పీ బెటాలియన్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. పోలీసు నియామక మండలి చైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా సెలవులో వెళ్ళారు. ఐజీ సిఐడిగా శాఖ పట్టణం పోలీసు కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ నియమితులయ్యారు. విశాఖ కమీషనర్‌గా గుంటూరు ఐజి సిఎం త్రివిక్రమవర్మ నియమితులయ్యారు. ఐజీ ట్రైనింగ్ సెంటర్ పి.వెంకట్రామిరెడ్డి ఎండీ, పోలీసు గృహ నిర్మాణసంస్థ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విజయనగరం ఏపీఎస్పీ కమాండెంట్ విక్రాంత్‌పాటిల్ పార్వతీపురం మన్యంఎస్పీగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆజిల్లా ఎస్పీగా ఉన్న వాసన్ విద్యాసాగర్ విశాఖ ≫2

# రాష్ట్ర వ్యాప్తంగా మిన్నంటిన నిరసన సెగ

## ఎపి జెఎసి మలిదశ ఉద్యమం షురూ

**సచివాలయం, మార్చి8, ప్రభాతవార్త:** ఎపి జెఎసి అమరావతి తన మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల డిమాండ్లను సకాలంలో జీతాలు చెల్లించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని ప్రధాన కూడళ్లలో శనివారం పోస్టర్లను విడుదల చేశారు. నల్ల కండువాలు ధరించి, ప్లకార్డులతో విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని కోరారు. 11 పీఆర్‌సీ ప్రతిపాదిత స్కెల్ అమలు చేయాలన్నారు. మలిదశ కార్యాచరణకు సంబంధించి బొప్పరాజు వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. ఏప్రిల్ 17, 20వ తేదీల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి మద్దతు కోరతామని తెలిపారు. ఏప్రిల్ 21న సెల్‌డౌన్ యధావిధిగా ఉంటుందని.. 27వ తేదీన కారుణ్యనియామకాలకు సంబంధించి కుటుంబాలను కలిసే కార్యక్రమం ఉంటుందన్నారు. మే 5వ తేదీన మరోసారి సమావేశమై మరోసారి చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



## ఒక్క రోజులో 6155 కొత్త కేసులు

### విజృంభిస్తున్న కరోనా, మృతులు-11

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 6155 కేసులునమోదుకాగా క్రియాశీల కేసులు ఇపుడు మొత్తం 31,194కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. భారత్‌లో కొవిడ్‌కేసులు ఇపుడు మొత్తంగా 4,47,51, 259కిపెరిగాయి. మరణాలుకూడా 11 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య 5,30, 954కి చేరింది. క్రియాశీలకేసులు మొత్తం 0.07శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీరేటు 98.74శాతం కాగా మరణాలు 1.19 శాతంగా ఉన్నాయి. రోజువారి పాజిటివిటీరేటు 5.63శాతంగా ఉంది. గత 24 గంటల్లో 1963 వ్యాక్సిన్‌డోసులు వేసినట్లు తేలింది. దేశంలో ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా టీకాలు వేసినట్లు బులిటెన్‌లో వివరించింది.



శనివారం సింగనమల ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్న లోకేష్ తదితరులు

## గోదావరి జలాలు

# సీమకు మళ్లిస్తాం

### యువత వ్యవసాయంవైపు మళ్లే విధంగా చర్యలు

### బటన్ నొక్కగానే ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అందజేస్తాం: లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త బ్యూరో:** పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసినరిబ్బన్ కటింగ్ చేసేది రాబోయే టిడిపి ప్రభుత్వమే. పోలవరం పూర్తి చేసే విషయంలో మూడు సార్లు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చి చేతులు ఎత్తేశారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక పోలవరం పూర్తి చేసి అటు విశాఖకు, ఇటు రాయలసీమకు సాగు నీరు, తాగునీరు ఇస్తామని గోదావరి జలాలను రాయలసీమకు తీసుకొస్తామని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం జమ్ములదిన్నెలో శనివారం సాయంత్రం జరిగిన రైతు ప్రతినిధులతో ఇష్టాఘోష్టి కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి సంబంధించి విశ్రాంత ప్రొఫెసర్ రమేష్, ఇతర రైతు ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు నారా లోకేష్ సమాధానం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్‌పుట్ సబ్సిడి అందే విధంగా చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా ప్రాసెసింగ్ సెంటర్లతో ≫2

# పేదలకు ఉచిత వైద్యం

## కడప నగరంలో మూడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగర మేయర్ సురేష్‌బాబు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గత టిడిపి పాలనలో వైద్య రంగాన్ని వ్యాపార పరంగా మార్చి వేశారని, జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ప్రజానీకానికి, పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖామంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబు అన్నారు. విద్య, వైద్యం, వ్యసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వైద్య రంగంలో 40 వేల కాళీలను భర్తీ చేసినట్లు తెలిపారు. శనివారం కడప నగరపాలక సంస్థ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలో మోచంపేట, పక్కీరుపల్లె, మారుతీనగర్‌లలో నూతనంగా 3 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, నగరమేయర్ సురేష్‌బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2వేల జనాభా ఉన్న ప్రతి గ్రామంలోనూ ఒక అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో హెల్త్ సెంటర్‌లో ఒక డాక్టర్ కూడా ఉండేవారు కాదని ప్రస్తుతం ఇద్దరు ఎంబీబీఎస్ డాక్టర్లను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తారని తెలిపారు. మరో వైద్యుడు సమీప ఆరోగ్య కేంద్రానికి రాలేని వారికి రోగుల ఇంటికివెళ్లి అక్కడే వైద్యం అందించడం జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే ఫ్యామిలీ పిజిషియన్ కాన్సెప్ట్‌ను సీఎం జగన్ ప్రవేశపెట్టారని కొని ≫2

# సోము వీర్రాజు హుటాహుటిన ఢిల్లీకి



**విజయవాడ,ఏప్రిల్8,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సోము వీర్రాజు శనివారం ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వీర్రాజు ఢిల్లీపర్యటన ఆసక్తికరంగా మారింది. సోము వీర్రాజు ఢిల్లీలో మూడు రోజులుంటారు. నిజానికి శుక్రవారం ఢిల్లీ వెళ్లాల్సి వుంది. అయితే వీర్రాజు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలదృష్ట్యా ఆయనవెళ్లలేదు. ఈరోజు ఢిల్లీ వెళ్లారు. ఇటీవల జనసేన నేతలు పవన్, నాదెండ్ల మనోహార్‌లు ఢిల్లీలో పర్యటించారు. వారు బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జీ మురళీధరన్, జలశక్తివనరుల మంత్రి ≫2

# పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల్లో టెన్షన్

ఇక్కడ రెండు ప్రశ్నాపత్రాలు కూడా పరీక్ష ప్రారంభం కంటే ముందుగా బయటికి రాలేదు. పరీక్షలు ప్రారంభమైన తరువాతనే బయటికి వచ్చాయి. అంటే కేవలం భద్రతా వైఫల్యం వల్లనే ప్రశ్నపత్రాలు, పరీక్షలు ప్రారంభమైన తరువాత బయటికొచ్చాయి. మొదటి రోజు ఉపాధ్యాయులు సెల్‌ఫోన్స్ తీసుకెళుతున్నారో లేదో చెక్ చేయకుండా లోపలికి పంపించడం వల్ల, అలాగే రెండోరోజు జరిగిన ఘటనలో పాఠశాలకు చుట్టుపక్కల ఎలాంటి పరిస్థితులున్నాయి.. వాటి ద్వారా ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయనే అంచనా అనేది పరీక్షల నిర్వహణలో ఉండే స్థానిక అధికారులకు అవగాహన లేకుండా పోయింది. దీంతో పరీక్షా కేంద్రం ఉన్న పాఠశాల పక్కనే ఉన్న చెట్టుపైకి ఎక్కిన నిందితుడు తనకు కావల్సిన ప్రశ్నపత్రాన్ని విద్యార్థి నుంచి బలవంతంగా లాక్కొని ఫోటో తీసుకొని ప్రశ్నపత్రాన్ని బయ




టికి తీసుకొచ్చాడు. గతంలో ఇటువంటిఘటనలు జరిగిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొనివిధుల్లో ఉన్న ఉన్నతాధికారులు వాటిపై స్థానికంగా ఉండే వారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం లేదా? అనే ప్రశ్నాలు తలెత్తుతున్నాయి. టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలకు సంబంధించిన పేపర్ల లీకేజీ కావడానికి కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ నేమ్, పాస్‌వర్డ్ బహిర్గతంకావడంకారణమైతే 10వ తరగతి ప్రశ్నపత్రాలు బయటికి రావడానికి పరీక్షా కేంద్రాల దగ్గర, పరీక్షల నిర్వహణలో భద్రతా వైఫల్యాలు కారణాలుగాకన్పిస్తున్నాయి. వీటిని అనుభవాలుగా తీసుకొని భవిష్యత్‌లో జరగబోయే పోటీపరీక్షలను వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులు, నిరుద్యోగులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, టెన్త్ వార్షిక పరీక్షల ప్రశ్నపత్రాలు పరీక్ష ప్రారంభమైన తరువాత బయటికి రావడంతో పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు, వార్షిక పరీక్షల కోసం కష్టపడి చదివిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్రమైన టెన్షన్ పడుతున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి, తిండి తిప్పలు మాని పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులు ఇప్పుడు వారురాసిన పరీక్షలు ముందే లీకైనట్టు తెలియడంతో ఎంతో నిరాశతో ఉన్నారు. ఇక 10వ తరగతి విద్యార్థులు అయితే వారి పరీక్షల కోసం రాత్రి, పగలు కష్టపడి భయంతో పరీక్షలు రాసిన విద్యార్థులకు వారు పరీక్షలు రాస్తుంటే ప్రశ్నపత్రాలు బయటికి రావడంతో ఇటు విద్యార్థులు, అటు వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కష్టపడి చదివిన వారికి కష్టపడకుండా ప్రశ్నలు తెలుసుకున్న వారికి ఒకేలాగా మార్కులు వస్తే తాము కష్టపడి చదివి ఏమీ ఉపయోగమని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దేశంలోనే నంబర్ 1 పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా చెప్పుకునే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇంటి దొంగలే పోటీ పరీక్షలకు సంబంధించిన పేపర్లను కాజేసి వాటి ద్వారా ఆదాయ మార్గాలను వెతుక్కోవడం చరిత్రలో మాయని మచ్చగా మారింది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా కమిషన్‌లో పనిచేసే ఉద్యోగుల మూలంగా పేపర్ లీకేజీలు జరిగిన సంఘటనలు లేవని గతంలో పోటీ పరీక్షలకు హాజరైన వారు చెబుతున్నారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు రాష్ట్రానికి అత్యున్నతమైన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం నుంచి ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించినదాదాపు అన్ని పోటీపరీక్షల ప్రశ్నపత్రాలను దొంగిలించి ఆర్థికలబ్ధి పొందడమే కాకుండా స్వామికార్యం స్వకార్యం అన్నట్టు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఎక్కువ మార్కులు సాధించి మెయిన్స్‌కు అర్హత సాధించారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్ తవ్వుతున్న కొద్దీ కొత్త విషయాలు బయటికొస్తున్నాయి. ఇప్పటివరకు టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ స్కామ్‌లో 17 మందిని అరెస్టు చేశారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా కమిషన్ కార్యదర్శి అయిన ఐఏఎస్ అధికారిని సైతం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు చెందిన అధికారులు ప్రశ్నించారు. చివరాఖరుకు రాష్ట్ర హైకోర్టు జడ్జితో సమానమైన హోదాలో ఉన్న కమిషన్ చైర్మన్ వాంగ్మూలం సైతం సిట్ అధికారులు విచారణలో భాగంగా తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది అంటే లీకేజీ వ్యవహారం ఎంతవరకు దారితీసిందో అర్థంచేసుకోవచ్చు. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది ఏప్రిల్ 26న 503 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ నంబర్ 4ను జారీ చేసింది. అప్పటి నుంచి డిసెంబర్ డిసెంబర్ 28న 1365గ్రూప్-3 పోస్టులకు



జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 29 వరకు చూసుకుంటే ఒకే ఏడాది గ్రూప్-1, 2,3, 4 తోపాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని పోస్టుల భర్తీ కోసం 22నోటిఫికేషన్లను 17,457 పోస్టుల కోసం జారీ చేసింది. ఇందులో గ్రూప్-1కి సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షతోపాటు మరికొన్ని పరీక్షలను పూర్తిచేసింది. గత ఏడాదిలో టీఎస్‌పీఎస్‌సీ జారీచేసి ఇప్పటి వరకు నిర్వహించిన దాదాపు అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను కమిషన్ కార్యదర్శి పీఏగా వ్యవహరించిన ప్రవీణ్ దొంగిలించినట్టు సిట్ విచారణలో వెల్లడవుతోంది. సిట్ విచారణలో భాగంగా ఎన్నో విషయాలు బయటికి వస్తున్నాయి. మొదట ఒక్క ప్రశ్నపత్రం మాత్రమే హ్యాక్ చేశారని భావించి విచారించాలని పోలీసు కేసు నమోదు చేసిన టీఎస్‌పీఎస్‌సీ.. ఆ తరువాత తవ్వినకొద్దీ విషయాలు బయటికొస్తున్నాయి. కమిషన్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిలోనే 26 మంది గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయడం, అందులో 8మంది మెయిన్స్‌కు అర్హత సాధించడం అందులో ఇద్దరికి 100కిపైగా మార్కులు రావడం ఇది గతంలో ఎప్పుడు ఏ కమిషన్ కార్యాలయంలోనూ జరగలేదు. కమిషన్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నారంటే ఇంకా ఆ కమిషన్‌కు సాంటిటీ ఏముంటుంది, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి నమ్మకం ఎలా కలుగుతుంది. ఇంతమంది పరీక్ష రాస్తున్నారంటే కమిషన్‌లో ఉన్న ఉన్నతాధికారులకు గానీ కమిషన్ సభ్యులకు గానీ అనుమానం రాలేదంటే లోపం ఎక్కడుందని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇంటిలోనే దొంగలను పెట్టుకొని ఎక్కడో వెతికి ప్రయోజనం ఏముంటుందని నిరుద్యోగులు వాపోతున్నారు. ఎంతో కష్టపడి సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు సిద్ధమైన వారు ఇప్పుడు పరీక్షలను రద్దు చేయడంతో వారు తీవ్రఆందోళనలో ఉన్నారు. మళ్లీ పరీక్షలు రాయాలని, అప్పుడు కూడా ఇలా జరగదనే గ్యారంటీ ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన పోటీ పరీక్షల ప్రశ్నపత్రాల వ్యవహారం బయటికెలా వెల్లింది. వాటికి సంబంధించిన కాన్ఫిడెన్షియల్ పాస్‌వర్డ్, యూజర్‌నేమ్‌లు ఇతరులకు చెప్పాల్సిన పనేంటి అనేప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాన్ఫిడెన్షియల్‌గా ఉండాల్సిన యూజర్ ఐడీ, పాస్ వర్డ్ బయటికి వెళ్లడంవల్లనేప్రశ్నాపత్రాలు బయటికి వచ్చాయని సిట్‌విచారణలో వెల్లడైనట్టు అధికారులు చెబుతున్నారు. సిట్‌విచారణలో కుట్ర కోణంఉందా.. లేకపోతే కేవలం ఆర్థికంగా లబ్ధిపొందడం అలాగే ఉద్యోగాలు సంపాదించడం ఇవే ప్రధాన కారణాలా? అనే అంశంపై ఇంకా లోతుగా విచారణ చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో ప్రశ్నాపత్రాలను లీకేజ్ చేసిన నిందితులు ఆర్థికంగా లబ్ధి పొందడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా జరిగినట్టు తెలుస్తోంది. కుట్రకోణం ఏమైనా ఉందా? అనే అంశంపై కూడా సిట్ అధికారులు విచారిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ నెల3నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. వాటి కోసం రాష్ట్రవ్యాప్తంగా 4,96,620 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎస్‌ఎస్‌సీవిద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం కోసం అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ నెల3న జరిగినతెలుగు ప్రశ్నపత్రం పరీక్ష ప్రారంభమైన 7నిమిషాలకే అంటే ఉదయం 9.37గంటలకే వాట్సాప్ ద్వారా బయటికి వచ్చింది. తాండూర్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలలోని పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ తన ఫోన్ ద్వారా ప్రశ్నపత్రాన్ని ఫోటో తీసి మరో పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇదిఅంతా కూడా పోలీసు విచారణలో తేలింది. ఘటనపై జిల్లాకలెక్టర్ స్వయంగా విచారణ జరిపించి సాయంత్రం నలుగురిని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. మరుసటి రోజు అంటే ఏప్రిల్ 4న హిందీ ప్రశ్నపత్రం కూడా ఉదయం 9.50 గంటలకు బయటికి వచ్చింది. ఇది ఎలా జరిగిందంటే హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి అంతస్తులో పరీక్ష రాస్తున్నవిద్యార్థి నుంచి చెట్టుపైకి ఎక్కిన ఒక వ్యక్తి బలవంతంగా ప్రశ్నపత్రం లాక్కొని ఫోటో తీసుకొని తిరిగి విద్యార్థికి ఇచ్చాడు. ఆ నిందితుడు తనకు తెలిసిన ఒక మాజీ జర్నలిస్టుకి వాట్సాప్ చేశాడు. ఆ మాజీ జర్నలిస్టు తనకు తెలిసిన మీడియా మిత్రులకు, కొందరు బ్యూరో చీఫ్‌లకు, రాజకీయ నాయకులకు కూడా హిందీ ప్రశ్నపత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపించాడు. ఇది కూడా పోలీస్ కేసు నమోదు అయిన తరువాత పోలీసు విచారణలో బయటికొచ్చింది. ఈ ఘటన జరిగిన తరువాత హిందీ ప్రశ్నపత్రం బయటికి వెళ్లిన రూమ్‌లో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గణితం ఉపాధ్యాయురాలు సబియా మదాహత్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులిచ్చారు. మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చారు. అలాగే తెలుగు ప్రశ్నపత్రం బయటికి రావడానికి కారణమైన ఇద్దరు ఉపాధ్యాయులను కూడా సర్వీస్ నుంచి తొలగిస్తున్నట్టు డీఈవో ఉత్తర్వులు ఇచ్చారు. ●

# పేర్లతో రణం!


సమాలోచన

అరుణాచల్‌ప్రదేశ్

మన ఇంటిలో ఉన్న వస్తువులను ఎవరైనా వచ్చి తమవే అన్నా, వాటికి వారు ఏవో కొత్త పేర్లు పెట్టుకున్నా, ఎవరికైనా ఎలా ఉంటుంది! చైనా వ్యవహారం చూస్తుంటే భారత్‌కు కూడా ఇప్పుడు అలాగే ఉంది. అరుణాచల్‌ప్రదేశ్ విషయంలో చైనా తాడుతెగేదాకా లాగుతోందని ఇటీవల ఆ దేశం చర్యలను చూస్తే స్పష్టమవుతుంది. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం. భారత్ రాజ్యాంగం ప్రకారమే అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. అక్కడి ప్రజలు భారత ప్రభుత్వానికే పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వంకూడా ఇతర రాష్ట్రాల మాదిరిగానే అరుణాచల్‌కు కేటాయింపులు జరుపుతోంది. మరి ఈ చైనా జోక్యం ఏమిటి? కారణం చైనా సరిహద్దులో అరుణాచల్ ఉండడమే. ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలు తమవేనని ఒక సారి, మొత్తం రాష్ట్రమే చైనాలో అంతర్భాగమని మరో సారి ఆదేశం వాదిస్తోంది. ఇప్పుడు ఇంకొంచెం శ్రుతి మించి అరుణాచల్‌లోని 11 ప్రాంతాలకు చైనా పేర్లు పెట్టి, వాటిని తమ మ్యాప్‌లో చూపడంతో అంతర్జాతీయంగా ఈవిషయం మళ్లీ వివాదాస్పదమవుతోంది. రాష్ట్రంలోని రెండు భూభాగాలు, రెండు జనావాసాలు, ఐదు పర్వతప్రాంతాలు, రెండునదులకు మొత్తం 11 ప్రాంతాలకు సొంత పేర్లు పెడుతూ చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వశాఖ గతవారం ఆ జాబితాను విడుదల చేసింది. చైనా తెంపరితనానికి ఇదిపరాకాష్ట. చైనా అధికార వార్తా సంస్థ అయిన గ్లోబల్ టైమ్స్ గత సోమవారం హఠాత్తుగా ఈ జాబితాను విడుదలచేస్తూ ఇకనుంచి ఆ ప్రాంతాలను చైనా పేర్లతో పిలవడం జరుగుతుందని తెలిపింది. నిజానికి చైనా ఇలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలా రెండుసార్లు పేర్ల మార్పిడికి పాల్పడింది. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో అప్పట్లో కొంత వెనక్కి తగ్గి, ఇప్పుడు మరికొన్ని కొత్త పేర్లను ప్రకటించింది. అసలు అరుణాచల్‌ప్రదేశ్ పేరునే 'జాంగ్నాన్' గా మార్చేసింది. చైనా తన అధికార ప్రకటనలలో 'జాంగ్నాన్' అనే పిలుస్తూంటుంది. 1987లో అసోంను విభజించి

**ఎ.వి.వి ప్రసాద్**

అరుణాచల్‌ను ఏర్పాటు చేసినప్పటి నుంచి చైనా దుందుడుకు చర్యలు మరింత పెరిగాయి. ఈ రాష్ట్రంపై తనపట్టును ఎలాగైనా పెంచుకోవాలని తహతహలాడుతున్న చైనా అందుకే అరుణాచల్ ప్రాంతాలకు తమ పేర్లు పెట్టుకుంటోంది. దాదాపు రెండు వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఇప్పటికే ఆక్రమించినట్లు ఆధారాలున్నాయి. దానికితోడు కొత్తగా ఈ పేర్ల మార్పిడి కొత్తసమస్యలు సృష్టిస్తోంది. చైనా దురాక్రమణవాదం ఈనాటిది కాకపోయినా, ఇటీవల మరింతగా పెరగడమే ఆందోళనకరమైన అంశం. అరుణాచల్‌ను దక్షిణ టిబెట్‌గా పరిగణిస్తూ, దానిపై సర్వహక్కులు తమవేనని చైనా ప్రకటించడం, దానిని భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టడం గతంలో చాలా సార్లే జరిగాయి.



అరుణాచల్ మ్యాప్

బౌద్ధమతగురువు దలైలామా భారత్‌లో ఉంటూ టిబెట్‌లో తన కార్యకలాపాలను సాగిస్తుండడంతో దానిపై మరింత ఆగ్రహించి చైనా తనదుందుడుకు చర్యలను పెంచింది. 2017లో ఆరు ప్రదేశాలకు చైనా తన పేర్లుపెట్టి, అరుణాచల్‌లోని ఆ ప్రాంతాలపై తమదే అధికారమని చైనా ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా, మరికొన్ని దేశాల మద్దతుతో భారత్ చైనా ప్రయత్నాలను అప్పట్లో గట్టిగానే వ్యతిరేకించింది. అయినా రెండేళ్ల క్రితం మళ్లీ 15 ప్రాంతాలకు చైనా భాషలో డ్రాగన్ ప్రభుత్వం పేర్లు పెట్టింది. ఇప్పుడు మరో 11 ప్రాంతాలకు మళ్లీ తన పేర్లు పెట్టుకుంది. ఇలా మొత్తం అరుణాచల్ ప్రాంతాలన్నీ తమవే అని చెప్పుకొనడానికి చైనా వ్యర్థ ప్రయత్నాలు చేస్తోంది. భారత్ ఇరుగుపొరుగు దేశాలన్నిటిని తన అధీనంలోకి తెచ్చుకొని, తద్వారా భారత్‌పై పెత్తనం చెలాయించాలనే చైనా దురాక్రమణవాదానికి ఈ పేర్లమార్పిడి మరింత ఊతమిస్తుందనే చెప్పాలి. చైనా రూపొందించిన కొత్త సరిహద్దు చట్టంపట్ల భారత్ ఇప్పటికే తన నిరసనను ప్రకటించింది కానీ అది చైనా దుందుడుకు చర్యలను నిరోధించలేకపోతున్నదనే చెప్పాలి. ఈ కొత్త చట్టం పరిధిలోకి అరుణాచల్‌ను తీసుకురావడానికి చైనా గట్టిగా ప్రయత్నిస్తోంది. చైనా అప్పుడప్పుడు తనవిగా ప్రకటించిన ఇతర దేశాల భూభాగాలను స్వాధీనం చేసుకొనడానికి ఈ కొత్త చట్టం చైనా ప్రభుత్వానికి అధికారం ఇస్తోంది. చైనా తన ఇష్టం వచ్చినట్లుగా అందుకే చొరబాట్లకు పాల్పడుతోంది. కొద్ది నెలల క్రితం తవాంగ్ సెక్టార్‌లోని ఒక సైనిక పోస్టును చైనా దురాక్రమించుకొని సరిహద్దులను మార్చివేయడానికి ప్రయత్నించింది. అంతేగాక చైనా, భారత్ సరిహద్దు ప్రాంతంలో కొన్ని శాశ్వత నిర్మాణాలు చేపట్టి క్రమంగా ముందుకు కదులుతోంది. భారత్ సార్వభౌమాధికారాన్ని పట్టించుకోకుండా చైనా పాల్పడుతున్న ఈ దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజం అనేకసార్లు ఖండించింది. కానీ డ్రాగన్ మాత్రం తన దుర్మార్గబాటలోనే సాగుతోంది. చైనా అంతర్గతంగా ఏ దేశానికి ఏపేరు పెట్టుకున్నా, ఏ దేశంలోని ఏ ప్రాంతానికి ఏ పేరు పెట్టుకున్నా వచ్చిన నష్టమేమిలేదు. కానీ తాను పేరు పెట్టుకున్న ప్రాంతాలన్నీ తమవే అనడమే హాస్యాస్పదంగా ఉంది. గతంలో లడఖ్‌లోని డెమ్‌చోక్ ప్రాంతం తమదే అని ప్రకటిస్తూ దానికి పరిగాన్ అని పేరు పెట్టినప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించి ఐక్యరాజ్య సమితి దృష్టికి తీసుకు వెళ్లింది. అమెరికా, సమితి చేసిన కృషితో చైనా అప్పట్లో కొంతవెనక్కి తగ్గింది. చైనా తెంపరితనాన్ని నిలువరించడంలో భారత్ విఫలమైతే అది చాలా ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుంది. త్వరలో జరిగే షాంఘై సహకార సంస్థ సదస్సులో భారత్ దీనిపై గట్టి చర్యలు తీసుకొనకపోతే మరిన్ని ప్రమాదాలను స్వాగతించినట్లవుతుంది. కేంద్ర నాయకత్వం పటిష్టమైన వ్యూహాన్ని రూపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# రష్యా పొరుగుదేశాలకు 'నాటో' భరోసా!

సమాలోచన

బెల్జియం

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు దిగి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఇపుడు ఉక్రెయిన్ లాంటి దండయాత్రల భయాలు తమకు కూడా భవిష్యత్తులో ఎదురవుతాయన్న ముందస్తు వ్యూహంతో కొన్ని యూరోపియన్ చిన్నదేశాలు నాటో కూటమిలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నాయి. ఉక్రెయిన్ రష్యా వివాదం నాటో కూటమిలో చేరిక నుంచే ప్రారంభం కావడంతో ఇతరత్రా చిన్నదేశాలు కూడా ఇపుడు నాటో కూటమిలో చేరడం ద్వారా తమ సైనిక మద్దతును పెంచుకోవచ్చని భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ వారం సుదీర్ఘకాలంగా నాటోలో చేరేందుకు యత్నిస్తున్న చిన్నదేశం ఫిన్‌ల్యాండ్ ఎట్టకేలకు నాటోలో చేరగలిగింది. ఫిన్‌ల్యాండ్‌ను నాటో కూటమిలోకి స్వాగతిస్తున్నట్లు నాటో ఛీఫ్ స్టోల్టెన్‌బర్గ్ ప్రకటించడంతో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు నాటో కూటమిలో సభ్యత్వం లభించినట్లయింది. మరో చిన్న దేశం స్వీడన్ కూడా నాటోలో చేరిక కోసం దరఖాస్తు చేసింది. గడచిన 200 ఏళ్లుగా ఇతర పాశ్చాత్య సైనిక కూటమిలో చేరని స్వీడన్ ఇపుడు ఉక్రెయన్ రష్యా యుద్ధంతో నాటోలో చేరేందుకు దరఖాస్తు చేసింది. ఈ దరఖాస్తును టర్కీ, హంగరీ దేశాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. నాటోలో చేరాలన్న దేశం పట్ల కూటమిలోని ఏ ఒక్కదేశం అభ్యంతరం చెప్పినా ఆ దేశం నాటోలో చేరడం వాయిదాపడుతూ వస్తుంటుంది. ఇప్పటికి అలా పలు పర్యాయాలు ఈ రెండు దేశాల చేరిక వాయిదా పడింది. ఇపుడు ఫిన్‌ల్యాండ్‌కు లైన్‌క్లియరవడంతో ఇక స్వీడన్ వంతు వచ్చింది. ఫిన్‌ల్యాండ్ చేరికతో ఇపుడు నాటోకూటమిలో సభ్యదేశాల సంఖ్య 31కి పెరిగింది. రెండోప్రపంచ యుద్ధంలో సోవియట్ సేనల చేతిలో ఓటమి చెందినప్పటినుంచి ఫిన్‌ల్యాండ్ తటస్థవైఖరితోనే కొనసాగింది. అయితే ఉక్రెయిన్‌పై దండయాత్రతో రష్యానుంచి ఎప్పటికైనా ముప్పుతప్పదన్న భావనతో ఇపుడు ఆదేశం నాటో కూటమిలో చేరింది. 1949 నాల్గవ తేదీ నాటో ఆవిర్భావం జరిగింది. 74వ వార్షికోత్సవం రోజున ఫిన్‌ల్యాండ్ నాటోలో చేరడాన్ని అమెరికా, బ్రిటన్,

**గన్ని మోహన్**

ఫ్రాన్స్ వంటి దేశాలు స్వాగతించాయి. ఫిన్‌ల్యాండ్‌తో పాటు ఇపుడు ఉత్తర యూరోప్‌లోని దేశాలుసైతం నాటోలో చేరికకు ఉత్సాహం చూపుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ కూటమి కూడా నాటో నైతిక మద్దతుతో సరిహద్దును అంగుళం కూడా పోనివ్వకుండా కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసింది. రష్యాతో ఫిన్‌ల్యాండ్‌కు 1340 కిలో మీటర్ల సరిహద్దు ఉంది. ఎప్పటికైనా మళ్లీ తమపైకి దాడికి రావచ్చన్న భావనతో నాటోలో చేరాలనే దృఢ సంకల్పానికి వచ్చింది. ఫిన్‌ల్యాండ్ పార్లమెంటు కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 1939 ఆ తర్వాత 1940ప్రాంతాల్లో ఫిన్‌ల్యాండ్‌కు తక్కువ సైనిక బలగం ఉందని గుర్తించి రష్యా దాడికి దిగింది.



నాటో

వింటర్‌వార్‌గా చెప్పుకునే ఈ యుద్ధంలో కొంతభూభాగం కోల్పోయినా ఫిన్నీష్ బలగాలు రష్యాసేనలను తిప్పి కొట్టాయి. అప్పటి నుంచి సైనిక బలగాలను పెంచుకుంటున్న ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు 2.80 లక్షలమంది సైనిక బలగం ఉంది. ఇపుడు నాటోలో చేరడంద్వారా 5.5 మిలియన్ల జనాభా ఉన్న ఈ చిన్నదేశం అన్ని రంగాల్లోను రక్షణ వ్యవస్థను పెంచుకున్నట్లయింది. అంతేకాకుండా 1995నుంచి యూరోపియన్ యూనియన్ సభ్య దేశంగా కూడా ఉంది. నాటో కూటమి విస్తరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రష్యా ఇపుడు ఆ కూటమి చర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెపుతోంది. సైనిక చర్య, లేదా దౌత్యపరం గాను, మిలిటరీ, టెక్నికల్ ఇతర అన్ని మార్గాల్లోనూ ప్రతీకారం తీర్చుకుంటామని చెపుతోంది. నాటోలోనికి ఫిన్‌ల్యాండ్‌ను ఆహ్వానించడం వల్ల తమ దేశ సరిహద్దు చుట్టూ నాటో కూటమి విస్తరించేందుకు కుట్రలు చేస్తోందని, ఎంతమాత్రం ఆమోదించబోమని చేసిన రష్యా హెచ్చరికలను కూడా నాటో లక్ష్యపెట్టలేదు. భూగోళంపై ఎదురవుతున్న యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (నాటో) విస్తరణ ప్రణాళికలు అమలు చేయాల్సిందేనని వాదిస్తోంది. ఫిన్‌ల్యాండ్ చేరడం వల్ల నాటో తన ఆయుధ సామగ్రి, స్థావరాలను, వైమానిక, నావికా స్థావరాలను కూడా ఆ సరిహద్దుల్లో మొహరించి తమకు యుద్ధ హెచ్చరికలను జారీచేసే ప్రమాదం ఉందని చెపుతోంది. రష్యాకు ఇప్పటికీ ఫిన్‌ల్యాండ్‌తో సరిహద్దు వివాదాలున్నాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై దాడికి పూనుకున్నట్లే రష్యా ఫిన్‌ల్యాండపైకి వస్తే భద్రతకోసం ఆ దేశం కోరిన పక్షంలో భారీ సైనిక బలగాలు, ఆయుధ సామగ్రిని తరలిస్తామని చెప్పడం ద్వారా నాటో ఛీఫ్ ఇపుడు రష్యాకు పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయింది. నాటో సభ్యత్వం వల్ల ఫిన్ల్యాండ్ భద్రతకు కూటమి ఇనుపచక్రం లాంటి రక్షణ వ్యవస్థను కల్పించినట్లయిందని, అలాగే ఇక స్వీడన్‌ను కూడా అడ్డంకులన్నింటినీ అధిగమించి కూటమిలో చేర్చుకునేందుకు త్వరలోనే ముహూర్తం ఖరారవుతుందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు రష్యా యుద్ధవిస్తరణకు కొంత బ్రేకులు వేసినట్లయింది. అయితే నాటో కూటమిలో చేరాలన్న ఉక్రెయిన్ కాంక్ష ఇప్పటికీ అనిశ్చిత స్థితిలోనే ఉంది. అసలు ఈ నాటో సభ్యత్వం ప్రతిపాదనే ఇపుడు రష్యా ఆగ్రహానికి కారణం అయిందన్న వాదన కూడా ఉంది. ఇపుడు ఫిన్ల్యాడ్ చేరిక ద్వారా నాటో విస్తరణకు మార్గం మరింత సులువయింది. ఇప్పటికే నాటో ఉనికిని మరింత విస్తరిస్తామని, మరిన్ని కసరత్తులు చేస్తామని, నార్డిక్ ప్రాంతంలో తమ ఉనికి, పట్టు, స్థావరాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని చీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు నాటో సైనిక కూటమి మరింత విస్తరణ దిశగా ముందుకు పోతున్నదని నిస్సందేహంగా చెప్పగలం. ●

# కాలం చెల్లిన మార్గంలో మావోయిస్టులు!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కీలక మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇద్దరిపై రూ.25 లక్షల చొప్పున, మరో ఇద్దరిపై రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉందని ఆ రాష్ట్ర డిజిపి అజయ్ కుమార్ సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా రెండు ఎ.కె 47 తుపాకులు, రెండు నాటు తుపాకులు, మరికొన్ని ఆయుధాలు, మందుగుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మరి కొందరు మావోయిస్టులు గాయపడి ఉంటారని కూడా చెప్పారు. ఏప్రిల్ ఒకటిన మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో లక్షరూపాయల రివార్డుగల ఓ మావోయిస్టు మరణించాడని పోలీసు అధికారులు ప్రకటించారు. మరుసటి రోజు ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో సముండ్ అలియాస్ సుమన్ సింగ్ సంజయ్ కుమార్ ఊసిండీ, పరాశరం ధన్‌గుల్ అనే కీలక మావోయిస్టులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు పలు ప్రాంతాల్లో వాహనాలు దగ్ధం, పోలీసు ఇన్‌ఫార్మర్ల పేర అమాయకులను హత్య చేశారని తెలుస్తోంది. అలాగే పోలీసులే లక్ష్యంగా ఏర్పాటు చేసిన పెద్దమందు పాతరను పోలీసులు నారాయణ్‌పూర్ జిల్లాలో నిర్వీర్యం చేశారు. దాంతో ప్రమాదంతప్పింది. ఇది కేవలం మూడు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో మావోయిస్టులు హల్‌చల్, వారు ఎదుర్కొన్న ఎదురు దెబ్బలు. అంతేగాక ఇంకా ఎంతో నెత్తురు నేలపాలైంది. వీటిని పరిశీలిస్తే ఇవి కాలానుగుణమైన కార్యక్రమాలేనా? అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాదు, కానేకాదు అన్న సమాధానం స్పష్టాతిస్పష్టంగా కనిపిస్తోంది. ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల సాధికారతను కాపాడుతూ వారి సంక్షేమం, అభివృద్ధికి పాటుపడాలి. అది వారి ధర్మం, లక్ష్యం. మావోయిస్టుల కార్యాచరణ, ఆలోచన ఇందుకు పూర్తి భిన్నంగా కొనసాగడం విషాదం. దశాబ్దాలుగా ఇదే వ్యవహారం కొనసాగిస్తే అదెలా ఆమోదయోగ్యమవుతుంది? వారి చర్యలపై ప్రశ్నాచిహ్నాలు తప్పక తలెత్తుతాయి. తలెత్తాలి కూడా. వారి హింసాకాండ, ఆయుధాల ప్రదర్శన కారణంగా చాలా మంది మౌనం వహించడం, నోరు మెదపకపోవడమంటే సమాజం మద్దతు తమకుందని మావోయిస్టులు తమకు తాము భావించుకుని చెలరేగిపోతే అదెలా సబబు అనిపించుకుంటుంది? ఓపక్క ప్రపంచం కుంచించుకుపోయి చిన్న దవుతుంటే, సాంకేతిక పరిజ్ఞానం విశ్వరూపంతో సరి హద్దులు చెరిగిపోతుంటే డిజిటల్ టెక్నాలజీ పల్లెలకు సైతం పాకి, ఇంటర్‌నెట్ సౌకర్యం ఇంటింటికి అందు తూ ఉంటే కొత్త తరాలు తమ ఆకాంక్షల కనుగుణంగా తమ జీవితాలను పండించుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే, అటు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ఇటు గుజరాత్ నుంచి ఈశాన్య రాష్ట్రాల వరకు దేశమంతా ఓ సరికొత్త జోష్‌తో, గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని వీక్షిస్తూ, ఆస్వాదిస్తూ అనుభవిస్తూ తమశక్తి సామర్థ్యాల మేరకు ఎదుగుతూ దేశ పురోభివృద్ధిలో తాము ఓ సమిధలా మారుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తున్న వేళ మావోయిస్టుల ఈ నిరర్థక హింసాకాండ, హత్యాకాండ, కాలం చెల్లిన మార్గంలో రక్తం చిందించడం నిందనీయం. ప్రపంచమంతా ప్రజాస్వామ్యం ఇరుసుపై తిరుగుతోంది. ప్రజల చుట్టూనే సమస్తం కొనసాగుతోంది. దీన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇది పెట్టుబడి దారుల ప్రపంచం, సామ్రాజ్యవాద శక్తులువిజృంభిస్తున్న సందర్భం అంటూ వారి నివారణ పేర, వారిని నిలువరించే మిషతో ఇలా ఆయుధాలు పట్టి అరణ్యాలలో తిరిగితే ప్రయోజనం ఉంటుందా? ఫలితం వస్తుందా? ఇది కోటి రూకల ప్రశ్న. ఫలితం శూన్యమని చరిత్ర చర్విత చరణంగా చాటిచెబుతూనే ఉంది. చివరకు మావో ఏ చైనాలో భూతలస్వర్గం సృష్టిస్తానని, కష్టజీవుల నియంతృత్వ పాలనలో సమసమాజం ఏర్పడుతుందని నమ్మి పోరాడారో ఆ చైనా ఇప్పుడు ఎలా ఉంది? మావో ఆలోచనల్ని ఆయన మరణం తరువాత పూర్తిగా పక్కన పెట్టి, సంపద సృష్టికీలకం అన్న ఏకైక సూత్రంతో మావో అనుచరులు ముందడుగు వేశారు. వారిలో



డెంగ్ జియావో పింగ్ ప్రాతఃస్మరణీయుడు. గత 45 ఏళ్లలో చైనా రూపురేఖలు సమూలంగా మారిపోయాయి. ఈ అద్భుతం ఎలా జరిగింది? మావో సిద్ధాంతాలు, మార్క్స్ సూత్రాల వల్ల మాత్రం కాదని భారత మావోయిస్టులకూ తెలుసు. అయినా ఇక్కడ ఆ కాలం చెల్లిన మార్గంలోనే ప్రయాణించ బూనుకోవడంలో ఏమైనా అర్థం ఉందా? ఇది ప్రజలను వంచించడం కాదా? వారి ఆకాంక్షల్ని అభివృద్ధిని కాలరాయడమవదా? అందరూ నిశితంగా ఆలోచించవలసిన అంశమిది. కేవలం తమ మనో కామనను సంతృప్తి పరుచుకోవడానికి, తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు అంటూ వాదిస్తూ పిడివాదంతో వాస్తవాలను పరిణామక్రమాన్ని, అత్యద్భుతంగా విరబూసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని, శ్రమశక్తిని ప్రత్యామ్నాయంగా యంత్రశక్తి, కృత్రిమ మేధాశక్తి పెద్దఎత్తున ఆవిర్భవించిన అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా మూసకరీతిలో వ్యవహారాలు నడవడం, శాస్త్రీయమంటూ అశాస్త్రీయంగా ఆలోచించడం, వింతైన పోకడ తప్ప, ప్రజోపయోగ పోరాటమవదు. శ్రమ దోపిడీ నిర్వచనం సంపూర్ణంగా కనుమరుగైన సందర్భంలో దానిపేరసాయుధ పోరాటమంటూ దండకారణ్యంలో సైన్యం ఏర్పాటునకు సిద్ధపడటం ఏమైన విజ్ఞత అనిపించుకుంటుందా? మానవ వనరులు, ఇతర వనరులు పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి వారి కొత్త తరాల్లో సమకాలీన జ్ఞానవృద్ధికి వెచ్చిం చడంలో అర్థం ఉంటుంది కాని, తమ రాజ్యకాంక్ష రాజ్యాధికార దాహం లాలసకోసం కోట్లాది మంది ప్రజలను పణంగా పెట్టడం 21వ శతాబ్దంలో క్షమించరాని నేరమే అవుతుంది తప్ప గొప్ప త్యాగం అనిపిం చుకోదు. ప్రపంచమంతా ఇప్పుడు భారతదేశం వైపు చూస్తోంది. అగ్రరాజ్యాలు సైతం సాధించ లేని ఆర్థిక ప్రగతిని దేశం సాధిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఎగుమతులు పెరుగుతున్నాయి. సేవలరంగంలో నెంబర్ వన్‌గా నిలిచాం. ఆవిష్కరణల్లో స్టార్టప్ సంస్కృతిలో అగ్రభాగాన ఉన్నాం. దేశవ్యాప్తంగా టెలి కమ్యూనికేషన్స్, రోడ్లు, రవాణా అనూహ్యరీతిలో అభివృద్ధిని సాధించాయి. వందేభారత్ రైళ్లు ఇందుకు తాజా నిదర్శనం. పల్లెల్లోనూ ప్రగతి ఫలాలు కనిపిస్తున్నాయి. చివరకు ఆదివాసీ గూడాల్లోనూ ఆ ఛాయలు అగుపిస్తున్నాయి. ఆశించినంత జరగ లేదన్న అసంతృప్తి ఉండటం వేరు, అసలేం జరగడం లేదని వాపోవడం వేరు. మావోలు అలా వాపోతూ ఆయుధాలు పట్ట మంటున్నారు. పిండికొద్దీరొట్టె అన్న మాట అభివృద్ధికి అతికినట్టు సరిపోతుంది. మరింత వేగంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే మరింత సంపద సృష్టి అవసరం. అటువైపే అడుగులు బలంగా పడుతున్నాయి. అందుకే చైనా స్థాయికి చేరు కోవాలన్న స్పర్థ అన్ని రంగాల్లో కనిపిస్తోంది. ఇవి ఉత్తమాటలు కాదు. ఆచరణలో గణాంకాల రూపంలో కనిపిస్తున్న వాస్తవాలు. చివరికిప్పుడు డాలర్‌కు ప్రత్యామ్నాయం రూపాయి కాబోతుందన్న మాట బలంగా నిపుణులనోట వినబడుతోంది. అంటే ఏమిటి అర్థం? సంపద పెరుగుతోందనేగా? అగ్రరాజ్యమైన బ్రిటన్‌కు చెందిన 72 ఉపగ్రహాలను ఇటీవలి ఇస్రో అంతరిక్షంలోకి ప్రవేశ పెట్టి ఘనతను సాధించడమేగాక పెద్దమొత్తంలో వేలకోట్ల ఆదా యం ఆర్జించింది. ఇది కేవలం మచ్చుకు ఒక విషయం మాత్రమే. ఈ గ్రోత్, పంథా మావోయిస్టులకు నచ్చడం లేదు. తమ సిద్ధాం తాల ప్రకారం జరగాలంటున్నారు. వారి సిద్ధాంతాలను అటు చైనా, రష్యా, కాంబోడియా, వియత్నాం తూర్పు యూరప్‌దేశాలు, తాజాగా నేపాల్ మావోలు సైతం పక్కన పెట్టారన్న విషయం మరిచి ఇంకా వందయాభై ఏళ్ల వెనక్కి వెళ్లి మార్క్స్ కాలపు సూత్రాలు, సిద్ధాంతాలు, సమీకరణాలనే ఆదర్శంగా తీసుకుని ఆయుధాలతో రెచ్చిపోయి, అడవులను ఎర్రబార్చి, వనరులను ధ్వంసం చేసి, పాత వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి దాని స్థానంలో నూతన వ్యవస్థ సమసమాజాన్ని ఏర్పాటు చేస్తామని పదేపదే కలవరిస్తూ కల్లోలం సృష్టించడం నిజంగా దురదృష్టకరం. ఆ విప్లవాల యుగం గతించిందని తెలిసినా పునఃప్రతిష్టిస్తామని వీరంగం వేయడం మహావిషాదం. ఇది డిజిటల్ విప్లవాల కాలం. కృత్రిమ మేధశాసిస్తున్న సందర్భం. పొలాల్లో కార్ఖానాల్లోనూ ఇదే దర్శనమవుతోంది. చివరికి మావోయిస్టుల చేతుల్లో ఆధునిక కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తాయి. అయినా సుత్తి కొడవలి, ఎర్రజెండా ఎర్రకోటపై ఎగరేస్తామని పంతం పట్టి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఏరకంగానూ ప్రసాంగికం కాదు. కాబట్టి మావోలు ఆత్మపరిశీలన, ఆత్మవిమర్శ చేసుకుని సరైన మార్గంలో పేదలను నడిపిస్తారని విశ్వసిద్దాం. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 6153, మృతి 9 మంది

### దేశంలో మొత్తం బాధితులు 4,47,51,259

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 6153 కేసులు నమోదయ్యాయి. మృతి 9 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,51,259 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,89,111 మంది కోలుకోగా 31,194 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,954కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,48,599కి చేరగా,79,95,655 మంది వరకు కోలుకున్నారు.1,48,457మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,46,302కి చేరింది.అందులో 67,64,047మంది కోలుకున్నారు.71,646మందిమరణించారు. కర్ణాటకలో పాజిటివ్ కేసులసంఖ్య40,79,258కిచేరింది.అందులో 40,37,332 మంది కోలుకున్నారు.40,330మంది మరణించారు. తమిళ నాడులో బాధితుల సంఖ్య35,98,320కి చేరగా అందులో 35,58,740 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.



## బిజెపిలో చేరిన రాజగోపాలచారి మునిమనవడు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** భారతదేశ తొలి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలచారి మునిమనవడు, కాంగ్రెస్ మాజీనేత సిఆర్ కేశవన్ శనివారం బిజెపిలో చేరారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీలో తనకు చోటుకల్పించినందుకు బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కేశవన్ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు. తనను పార్టీలోకి తీసుకోవడం ద్వారా సి.రాజగోపాలచారితో సహా దేశ నిర్మాణంలో పాలుపంచుకున్న మహనీయులపట్ల బిజెపికి ఉన్న గౌరవానికి నిదర్శనమని కేశవన్ అన్నారు. ప్రధాని మోడీ అను సరిస్తున్న విధానాలు, అవినీతిరహిత పాలన కోసం చేస్తున్న కృషి తనను ఆకర్షించాయని ఆయన తెలిపారు. బిజెపిలో చేరే దానికి ముందు కేశవన్..కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తన రాజీనామాకు కారణాలను అందులో వివరించారు. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేయడానికి తనను ప్రోత్సాహించిన విలువలు ప్రస్తుతం ఏమాత్రం కనిపించడం లేదన్నారు. పార్టీలో ఇప్పటివరకు వివిధ పదవులు ఇచ్చినం దుకు సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు తన నూతన పంథాను నిర్మిం చుకో వాల్సి ఉన్నదన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్‌దే హవా: శరద్ పవార్

**బెంగళూరు, ఏప్రిల్ 8:** కర్ణాటకలో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ అధినేత శరద్ పవార్ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా అని ధీమాగా చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందని నమ్మకంగా చెప్పారు. అయితే ఈ ఎన్నికలను వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికల కోణంలో చూడలేం. కానీ బిజెపి మాత్రం ఎన్నికల ప్రచారంలో జాతీయ అంశాలను రాష్ట్ర సమస్యలతో ముడిపెట్టే యత్నం చేస్తోంది. నా అంచనా ప్రకారం కర్ణాటకలో రెండు రకాలు ఎన్నికలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఇవి జాతీయ ఎన్నికలు కానీ రాష్ట్రాలకు సాధారణ ఎన్నికలే. అయితే రాష్ట్ర ఎన్నికల్లో వేరే గేమ్ స్ట్రాటజీ ఉంటుంది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో బిజెపి ప్రభుత్వాలు కావు, అందువల్ల కర్ణాటకలోఖచ్చితంగా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే రాష్ట్రాలలో బిజెపియేతర పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా గెలుపొందాయో అందరికీ తెలుసు కాబట్టి రాష్ట్ర ఎన్నికల విషయానికి వస్తే వాస్తవ పరిస్థితులు విభిన్నంగా ఉంటాయి.మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎమ్మెల్యేలు విడిపోయి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, పశ్చిమబెంగాల్ వంటి అనేక రాష్ట్రాల్లో బిజెపియేతర పార్టీలే అధికారంలో ఉన్నాయి. వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికల గురించి ప్రతిపక్షాలు కలిసి ఏదో ఒకటి చేయాలని లేకుంటే బిజెపిని ఓడించడం కష్టం.అందరూ ఐక్యంగా ఉండిచేస్తే గానీ బిజెపిని మట్టికరిపించలేం అని పవార్ అన్నారు. కాగా, ప్రస్తుతం కర్ణాటకలో బిజెపి అధికారంలో ఉంది. 2008లో దేశంలో దక్షిణాది ప్రాంతంలో తొలిసారిగా అధికారంలోకి రావడంతో అదే రాష్ట్రంలో మరో దఫా విజయం సాధించాలని బిజెపి గట్టిగా యత్నిస్తోంది.

## 68.49 కోట్లకు పెరిగినకేసులు

### 68.37 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అటు ఇన్‌ఫ్లుయేంజా కేసులతోపాటు ఇపుడు వైరస్ ఉపవేరియంట్లు రాజ్యమేలుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భారత్‌లో 68.49కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,706మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 65.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.81కోట్ల మందికికరోనా సోకివారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6428 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 16.24 లక్షలమంది చనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.73 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.56 కోట్లకుపైగాకరోనా కేసులు రాగా 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,510 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20లక్షలకుపైగానమోదుకాగా మరో 1.41 కోట్లకు పైగా ఇప్పటికీ బాధితులు వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో10,171 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,29,548 మందిపరిస్థితి విషమంగా ఉంది.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,707 మందిపరిస్థితి మరింత విషమంగా ఉన్నట్లుతేలింది.19 ద్వీప కల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 26,792 మందిచనిపోయారు.రికవరీలు1.38కోట్లకుపైగా నమోదుకాగా మరో1,50,277మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.

## అదానీ అంశంలో ప్రతిపక్షాలతో విభేదించిన శరద్‌పవార్

### జెపిసి డిమాండ్ అర్థరహితమన్న ఎన్‌సిపి నేత

### అదానీ, అంబానీ సంస్థలు దేశానికి చేసిన సేవల్ని కూడా గుర్తించాలని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** అదానీ అంశంలో సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జెపిసి)తో దర్యాప్తు జరిపించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌తో తాను విభేదిస్తున్నానని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో సంఖ్యాబలం ప్రాతిపదికన జెపిసి చైర్మన్‌గా నియమితులయ్యేది అధికార బిజెపి సభ్యుడే అయినందున దర్యాప్తునకు అర్థమే ఉండదని పవార్ అన్నారు. ఆరోపణలు వచ్చింది అధికార పార్టీపైనే అని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటైనందున జెపిసి అవసరం లేదని పవార్ స్పష్టం చేశారు. మరో వైపు అదానీ గ్రూప్‌ను సమర్థించే వ్యాఖ్యలు కూడా పవార్ నుంచి రావడంతో ప్రతిపక్షాలు ఎలా స్పందిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

అదానీ, అంబానీ అంటూ రాహుల్‌గాంధీ విమర్శించే తీరు సరైంది కాదని పవార్ అభిప్రాయపడ్డారు. తాను రాజకీయాల్లోకి ప్రవేశించిన కొత్తలో టాటా,బిర్లా అంటూ విమర్శించేవారిని చూశానని, ఆ తర్వాత ఆ సంస్థల వల్ల దేశానికి అందిన సేవలు చూసి ఆశ్చర్యపోయానని పవార్ అన్నారు. ఇప్పుడు ఆ సంస్థల స్థానంలో అంబానీ, అదానీ సంస్థలపై విమర్శలు సాగుతున్నట్లుగా అనిపిస్తోందని పవార్ అన్నారు. ఇప్పుడు ఈ రెండు సంస్థలు దేశ మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషిని పరిగణనలోకి తీసుకోవాలని పవార్ అన్నారు. పెట్రో రసాయానాల విషయంలో అంబానీ కంపెనీలు, విద్యుత్ ఉత్పత్తి విషయంలో అదానీ కంపెనీలు కృషి చేశాయని పవార్ అన్నారు.

ఎన్‌డిటివికి పవార్ ఇచ్చిన ఇంట ర్వ్యూలో చేసిన పలు వ్యాఖ్యలు ఇప్పుడు ప్రతిపక్షాల మధ్య సుదీర్ఘ చర్చకు దారితీసే అవకాశాలున్నాయి. ఎన్‌డిటివి యాజమాన్యం ప్రస్తుతం అదానీ గ్రూప్ చేతుల్లోకి వెళ్లిందన్నది తెలిసిందే. ఇటీవలి పాం ర్లమెంట్ సమావేశాల్లో మిగతా ప్రతిపక్షాలతోపాటు తమ ఎన్‌సిపి కూడా జెపిసి డిమాండ్‌కు పట్టుపట్టిన విషయం వాస్తవమేనని పవార్ అంగీకరించారు. ఇప్పుడు తన వైఖరి మారిందని పవార్ చెప్పుకొచ్చారు. ప్రతిపక్షాలు అధికార పార్టీపై పోరాడేందుకు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు లాంటివి అనేక అంశాలున్నాయని పవార్ పేర్కొన్నారు. అదానీ గ్రూప్ కంపెనీలు 2014 తర్వాత(మోడీ అధికారం చేపట్టిన తర్వాత) స్టాక్ మార్కెట్‌లో అనూహ్యంగా తమ షేర్ విలువల్ని పెంచుకున్నాయని అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడైన తర్వాత జరిగిన పరిణామాలు తెలిసిందే.

## ప్రధాని మోడీ, సిఎం స్టాలిన్ భాయీభాయీ!



**చెన్నై, ఏప్రిల్ 8:** తెలంగాణ పర్యటనలో పరోక్షంగా కెసిఆర్‌పైనా, పాలనపైనా విమ ర్శలుచేసిన ప్రధానిమోడీ చెన్నైలో మాత్రం అందుకు విరుద్ధంగా కనిపించారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆయన్ను కలిసి చర్చలు జరిపారు. ప్రధాని మోడీతో కరచాలనం చేసి చెన్నై ఎయిర్ పోర్టు టెర్మినల్‌లో ఉన్న ప్రదర్శనలను వీక్షిస్తూ కనిపించారు. తెలంగాణ సిఎం కెసిఆర్ ప్రధాని పర్యటనకు హాజరుకాని విషయం తెలిసిందే. తెలంగాణ కార్యక్రమాల్లో ప్రధానిమోడీ రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టులను రాష్ట్రం అమలు చేయడంలేదని అడ్డుకుంటున్నదని నిప్పులు చెరిగారు. తెలంగాణ గవర్నర్ తమిలిసై సౌం దరరాజన్ ప్రధానితోపాటు పర్యటనలో పాల్గొన్నారు. రాష్ట్రనాయకత్వంపై ప్రధాని తీవ్రస్థాయిలో పరోక్ష విమర్శలుచేసారు. అదే తమిళనాడు పర్యటనలో భిన్నంగా కనిపించారు. తమిళనాడులో గవర్నర్ ఆర్‌ఎన్‌రవి ఇటీవలే రాజకీయ తుపానుకు తెరతీసారు. 2018నాటి యాంటి స్టెరిలైట్‌నిరసనలకు విదేశీ నిధులు అందాయని చెపుతున్నారు. ఇందుకుసంబంధించి డిఎంకె అప్పట్లోనే తీవ్రంగాప్రతిఘటించింది. కేంద్రంలో ఉన్న బిజెపి వల్ల రాష్ట్రాల సమాఖ్యతత్వానికి విఘాతం కలుగుతున్నదని డిఎంకె పదేపదే విమర్శలు కూడా చేసింది. ముఖ్యమంత్రి స్టాలిన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్ష ఐక్యతకు కృషిచేసారు. ఎన్‌డిఎ ప్రభుత్వానికి వ్యతి రేకంగా ఈ కూటమికి మద్దతు కూడా పలికారు. ముఖ్యమంత్రి లేఖరాసిన వెంటనే కావేరి డెల్టారీజియన్‌లోని మూడు బొగ్గు బ్లాక్‌లను జాతీయస్థాయి వేలం ప్రక్రియనుంచి కేంద్రం తొలగించింది. ఇలాంటి వాతావరణంలో కూడా ప్రధాని మోడీ చెన్నై పర్యటనకు వచ్చారు. పిఎం పర్యటించిన ప్రతిచోటా ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాల్గొనడమే కాకుండా చెన్నై ఎయిర్‌పోర్టు కొత్తటెర్మినల్ ప్రారంభో త్సవంలో కూడా కీలకంగా వ్యవహరించారు. చెన్నై ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్టాలిన్ స్వాగతం పలికారు. గవర్నర్ ఆర్‌ఎన్‌రవితోపాటు పౌరవిమానయానమంత్రి జ్యోతిరాదిత్య సింధియాలతో కలిసి కొత్త టెర్మినల్‌చుట్టూ కొంతసేపు నడిచి పరిశీలనచేసారు. అలాగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ప్రారంభోత్సవంలో కూడా ప్రధానివెంటనే ఎంకె స్టాలిన్ కనిపించారు. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసినా ప్రధాని మోడీ రాష్ట్ర విశిష్ట అతిథిగా రావడంతో ఆయనకు స్వాగతం పలకడం మన బాధ్యత అని డిఎంకె వర్గాలు చెపుతూ అందుకే సిఎం స్టాలిన్ అన్నింటా ఆయన వెన్నంటే ఉన్నారని సమర్థించింది.

## ఐపిఎల్ బుకీ అనిల్‌జై సింఘానిని అరెస్టు చేసిన ఇడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఐపిఎల్ బుకీ అనిల్‌జైసింఘానిని మనీలాండరింగ్‌కేసులో అరెస్టుచేసారు. బెట్టింగ్‌ర్యాకెట్‌కు సూత్రధారి అని అధికారులు శనివారం ప్రకటించారు. జైసింఘాని, ఆయన కుమార్తె అనిక్షలు ఇటీవలే ముంబయి పోలీసులు అరెస్టు చేసారు. మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భారత్య అమృత ఫడ్నవిస్‌కు ప్రైవేటు సందేశాలు పంపించి ఆమెకు నగదు ఆఫర్‌చేసి జైసింఘానిని కేసునుంచి రక్షించాలని కోరిన అంశం తెలిసిందే. దీనితో అమృత ఫడ్నవిస్ ఇందుకు తిరస్కరించారు. ఇదేవిషయమై ఆమెపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేసారు. ఇపుడు అహ్మదాబాద్ ఇడి అధికారులు ముంబయికోర్టును ట్రాన్సిట్ వారంట్ దాఖలుచేసి ఆమె తండ్రి జైసింఘానియాను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అహ్మదాబాద్‌కోర్టు ఆతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్ జారీచేసింది. 2015 మనీలాండరింగ్‌కేసు ఒకటి ఆయనపై ఇప్పటికీ నమోదయింది. ఐపిఎల్ మ్యా చ్‌లపై బెట్టింగ్ ర్యాకెట్‌నిర్వహించినట్లు ఇడి అభియోగాలున్నాయి. మధ్యప్రదేశ్ పోలీసులు కూడా ఆయనపై కేసునమోదయి ఉండటంతో అదుపులోకి తీసుకున్నారు. తండ్రి కుమార్తెలిద్దరూ కూడా కుట్రలు చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. అమృత ఫడ్నవిస్‌తో స్నేహపూర్వక సంబంధాలు నెరపుతూ అనిక్ష తన తండ్రిపై ఉన్న క్రిమినల్ కేసులనుంచి రక్షించాలని ఆమె భర్త దేవేంద్ర ఫడ్నవిస్‌కు చెప్పిన రక్షణ కల్పిస్తే కోటి రూపాయలు ఇస్తామని కూడా ఆఫర్‌చేసినట్లు తేలింది.దక్షిణ ముంబయిలోని మలబార్ హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఈమెపైనా తండ్రిపైనా కేసులునమోదుచేసారు. అనిక్షను గతనెల 17వ తేదీ అరెస్టుచేసారు. ఈనెల 27వ తేదీ బెయిల్‌మంజూరు అయింది. అనిల్‌జై సింఘానిని ముంబయి పోలీసులు గుజరాత్‌లో అరెస్టు చేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది.

## 10,11 తేదీల్లో అరుణాచల్‌లో పర్యటించనున్న అమిత్‌షా

### సరిహద్దు గ్రామాల అభివృద్ధికి పలు ప్రాజెక్టులకు శ్రీకారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఈ నెల 10,11 తేదీల్లో అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించనున్నారు. భారత, చైనా సరిహద్దులోని కిబితూ అనే గ్రామంలో వైబ్రాంట్ విలేజెస్ ప్రోగ్రామ్(వివిపి)ను అమిత్‌షా ప్రారంభిస్తారు. ప్రధాని మోడీ నేతృత్వంలో వివిపి కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2022 నుంచి 2026 వరకు మూడేళ్లపాటు ఈ కార్యక్రమం కింద దేశ ఉత్తర సరిహద్దులోని 2967 గ్రామాల్ని సమగ్రంగా అభివృద్ధి చేయనున్నారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేంద్రపాలితప్రాంతం లడఖ్‌లోని 19 జిల్లాల పరిధిలోని గ్రామాలను అందుకు ఎంచుకున్నారు. ఈ కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.4800 కోట్లు కేటాయించింది. అందులో రూ.2500 కోట్లు రోడ్ల నిర్మాణం కోసం ఖర్చు చేయనున్నారు.

ఈ పథకం అమలు ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్తాయని కేంద్రం చెబుతోంది. మౌలిక సదుపాయాల్ని మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఆ గ్రామాల నుంచి వలసల్ని అరికట్టవచ్చని కేంద్రం భావిస్తోంది. ఆ గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే సంక్షేమ పథకాల్ని 100 శాతంమేర అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తాగునీరు, విద్యుత్, మొబైల్, ఇంటర్‌నెట్, ఆరోగ్యకేంద్రాలులాంటి కనీస వసతుల్ని ఆ గ్రామాల్లో కల్పించ నున్నారు. అమిత్‌షా తన పర్యటనలో మౌలిక వసతులకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు.

## బోనీకపూర్ కారులో వెండి వస్తువులు స్వాధీనం

### కారుడ్రైవర్, మరో వ్యక్తిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్

**బెంగళూరు,ఏప్రిల్ 8:** కర్ణాటకలో బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కుచెందిన కారులో లభించిన వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలో జరిగే ఎన్నికల తరుణంలో ఈ వస్తువులను స్వాధీనంచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం తనిఖీలుపెంచింది. ఈ తనిఖీల్లోనే బాలివుడ్‌నిర్మాత బోనికపూర్‌కు చెందిన కారులో వెండి వస్తువులను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. కర్ణాటకలోని ధావణగేరే శివారులో హెబ్బళు టోల్‌సమీపంలో ఈసీ అధికారులు తనిఖీలుచేస్తుండగా బిఎండబ్ల్యుకారులో భారీగా వెండి వస్తువులను గుర్తించారు. ఐదు బాక్సుల్లో చెన్నైనుంచి ముంబయి తరలిస్తున్న ఈ వస్తువులకు సరైన పత్రాలుచూపించలేదుజ. దీనితో అధికారులు వాటిని స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 66 కిలోల వెండిగిన్నెలు, స్పూన్లు, ప్లేట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటి విలువ 39 లక్షలరూపాయలుపైనే ఉంటుందని వెల్లడించారు. డ్రైవర్ సుల్తాన్‌ఖాన్, మరో వ్యక్తి హరిసింగ్‌పై పోలీసులు కేసునమోదుచేసారు. దర్యాప్తులో ఈకారు బాలివుడ్‌నిర్మాత బోనీకపూర్‌ది అని ఆయనకు చెందిన బేవ్యూ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థపై రిజిస్టరు అయి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ వస్తువులు బోనీ కపూర్‌కుటుంబానికి చెందినవేనని హరిసింగ్ వెల్లడించాడు. సరైన పత్రాలు లేకపోవడంవల్లనే సీజ్‌చేసామని అధికారులు తెలిపారు.



## జమ్ము,శ్రీనగర్ హైవేపై కేంద్ర న్యాయశాఖ మంత్రికి తృటిలో తప్పిన ప్రమాదం

**శ్రీనగర్, ఏప్రిల్ 8:** కేంద్రన్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజుప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని ఆయన వాహనాన్ని ఒక ట్రక్కు ఢీకొన్నది. జమ్ముకాశ్మీర్‌లోని ఉద్దంపూర్‌లో న్యాయసేవా శిబిరంలో పాల్గొనేందుకు వెళుతున్న కిరెన్‌రిజిజు ప్రయాణిస్తున్న కారును ఒక ట్రక్కు వచ్చి అకస్మాత్తుగా ఢీకొట్టింది.దీనితో వెంటనే అప్రమత్తం అయిన సెక్యూరిటీ సిబ్బంది వెంటనే కారునుంచి కిరెన్‌రిజిజును కిందికి దించి వేరొక కారును ఏర్పాటుచేసారు. రాంబన్ ప్రాంతంలో జమ్ము,శ్రీనగర్ హైవేపై ఈప్రమాదం జరిగింది.కేంద్రమంత్రి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పిం చుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, దెబ్బతిన్న కారును కాన్వాయ్‌నుంచి వేరుచేసినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సెక్యూరిటీ సిబ్బంది దెబ్బతిన్న వాహనంవద్దకు పరుగులు పెట్టి కారుడోర్లు ఓపెన్‌చేసి అందరినీ బయటకు రప్పించారు. భారీసంఖ్యలో సెక్యూరిటీ సిబ్బంది మోహరించి ఉండగా మంత్రి వాహనం నుంచి దిగి బయటికి వచ్చి ఊపిరిపీల్చుకున్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక కులం కేటాయింపుపై దుమారం

### బీహార్ సాంఘికసంక్షేమ కులగణనపై సర్వత్రా విమర్శలు


**పాట్నా, ఏప్రిల్ 8:** బీహార్‌లోచేపట్టిన సామాజిక కులగణన ఇపుడు వివాదాలమయం అవుతోంది. ఈకులగణనలో ట్రాన్స్ జెండర్లు లేదా హిజ్రాలుగా పేర్కొంటున్నవారికి ప్రత్యేకకులం కేటాయించడంపై దుమారం రేగుతోంది. ఆడ లేదా మగ అని లింగ పురుష తేడాలున్నవారిని ఒక ప్రత్యేక కులంగా ఎలా భావిస్తారని, ఇది వారిని అవమానించడమేనని హక్కుల సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఒక ప్రత్యేకకులంగా ట్రాన్స్ జెండర్లనుపరిగణించి కోడ్‌ను కేటాయించారు. మొత్తం 215 కోడ్స్ నిర్ణయించగా ట్రాన్స్‌జెండర్లకు 22వ కోడ్ కేటాయించారు. ఏసామాజికవర్గంలో అయినా ట్రాన్స్‌జెండర్లు ఉంటారని, వారి విభాగాల్లో పొందుపరచకుండా ప్రత్యేక కులంగా ఎలా పరిగణిస్తారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మైథిల్, కన్యాకుబ్జ్, ఇతరబ్రాహ్మణ ఉపవర్గాలను బ్రాహ్మణులుగా ఒకే సామాజికవర్గంలో విలీనంచేసి 126 కోడ్‌ను కేటాయించారని, రాజ్‌పుతల్‌కు 169, భూమిహార్‌కు 142, కాయస్థ 21 కోడ్‌లను కేటాయించారు. ట్రాన్స్‌జెండర్లను వేరే కులంగా పేర్కొనడం ఇపుడు వివాదం అవుతోంది. వీరిని ప్రత్యేకకులంగా పేర్కొనడం క్రిమినల్‌చర్యలేనని బీహార్ దోస్తానాపార్ ఎన్జీవో వ్యవస్థాపకుడు రమేష్‌ప్రసాద్ అన్నారు.

## చిన్నారులపై ప్రభావం చూపుతున్న కొత్త వేరియంట్ ఎక్స్‌బిబి 1.16



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** దేశంలో తాజాగా కరోనా కేసులు పెరుగుదలకు ఎక్స్‌బిబి 1.16 లేదా ఆర్క్టురస్ అనే నూతన వేరియంట్ కారణమని గుర్తించారు. ఈ వేరియంట్ బారిన పడినవారిలో కొన్ని కొత్త లక్షణాల్ని కూడా వైద్య నిపుణులు గుర్తించారు. ఈ లక్షణాలు గత వేరియంట్ల వ్యాప్తిలో కనిపించలేదన్నారు. ఈ వేరియంట్ వల్ల అధికజ్వరం, దగ్గు, జలుబుతోపాటు కళ్లలో ఊసులు కట్టడం, దురదగా ఉండటం కొత్త లక్షణాలని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మాజీ కన్వీనర్ విపిన్‌ఎం వశిష్ఠ పేర్కొన్నారు. ఈ వైరస్ చిన్నారులపై ప్రభావం చూపుతోం దన్నారు. ఈ ఏడాది జనవరిలో ఎక్స్‌బిబి 1.16 వేరియంట్ కేసులు రెండు నమోదు కాగా ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటి సంఖ్య వందల్లోకి చేరిందని ఇండియన్ సార్స్ కోవ్ 2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గత రెండువారాలుగా పాజిటివ్ ఎక్స్‌బిబి 1.16కే వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వారం రోజుల క్రితం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రతినిధి మరియా వాన్ ఖెర్ఖోవ్ మాట్లాడుతూ కొద్ది నెలలుగా కరోనా కొత్త వెరి యంట్ వ్యాప్తి చెందుతోంది. అది ప్రమాదకరంగా అనిపించనప్పటికీ రూపాంతరం చెంది బలపడేఅవకాశమున్నది, అందువల్ల మనం అప్రమత్తంగా ఉండాలి అన్నారు.

## నేటి నుంచి 4 రోజులు భారత్‌లో పర్యటించనున్న ఉక్రెయిన్ మంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఉక్రెయిన్ విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి ఎమైన్ జాపరోవా భారత్‌లో నాలుగురోజులపాటు పర్యటించనున్నారు. జాపరోవా ఏప్రిల్ 9 నుంచి 12వరకు మన దేశంలో పర్యటిస్తారని భారత విదేశాంగశాఖ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. గతేడాది ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత ఉక్రెయిన్ నుంచి న్యూఢిల్లీకి అధికారిక ప్రతినిధులు రావడం ఇదే తొలిసారి అన్నది గమనార్హం. జాపరోవా తన పర్యటనలో భారత విదేశాంగశాఖ కార్య దర్శి(పశ్చిమ దేశాలు) సంజయ్‌వర్మతో సమావేశంకానున్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు,ఉక్రెయిన్‌తోపాటు ప్రపంచంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారి రువురూ చర్చించనున్నారు. విదేశాంగశాఖ సహాయమంత్రి మీనాక్షిలేఖి, డిప్యూటీ నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ విక్రమ్ మిస్రీతోనూ జాపరోవా భేటీ కానున్నారు. ప్రధాని నరేంద్రమోడీని ఆమె ఉక్రెయిన్‌కు రావాలని ఆహ్వానించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం విషయంలో భారత్ తటస్థ వైఖరిని అవలంభిస్తోంది. దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించింది. యుద్ధం మొదలైననాటి నుంచి ఇరు దేశాల అధ్యక్షులతో ప్రధాని మోడీ పలుమార్లు సంభాషించిన విషయం తెలిసిందే. యుద్ధానికి ఇది సమ యం కాదని, శాంతియుత పరిష్కారాలను అన్వేషించాలని మోడీ హితవు పలికారు.

## విదేశాల రాయబారుల సమావేశంలో పుతిన్ ప్రసంగానికి స్పందన కరవు

### సోషల్ మీడియాలో రష్యా అధ్యక్షుడిపై వ్యంగ్యాస్త్రాలు




**మాస్కో, ఏప్రిల్ 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల విదేశాల రాయ బారులతో నిర్వహించిన సమావేశంలో చేసిన ప్రసంగంపై విమర్శకులు వ్యంగ్యా స్త్రాలు సంధిస్తున్నారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఎవరూ చప్పట్లు కొట్టకపో వడాన్ని గుర్తు చేస్తూ హేళన చేస్తున్నారు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.ఇటీవల రష్యాకు నూతనంగా నియమితులైన 17 దేశాల రాయబారులు బుధవారం పుతిన్‌ను అధికారికంగా కలిశారు. ఆ సందర్భంగా గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాయబారులనుద్దేశించి పుతిన్ కొద్దిసేపు ప్రసంగించారు. అమెరికా, యూరప్ దేశాల రాయబారులపై పుతిన్ విమర్శలు గుప్పించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ప్రారంభించిన తర్వాత రష్యాతో పాశ్చాత్య దేశాల సంబంధాలు దెబ్బతినడానికి ఆ దేశాల రాయబారులే కారణమని పుతిన్ ఆరోపించారు. రష్యాకు నూతనంగా నియమితులైన అమెరికా రాయబారి లైనీ ట్రేసీని ఉద్దేశిస్తూ 2014లో ఉక్రెయిన్ తీర్మానానికి అమెరికా మద్దతు ఇవ్వడమే ప్రస్తుత సంక్షోభానికి దారితీసింది అని పుతిన్ వ్యాఖ్యానించారు. పుతిన్ ప్రసంగం ముగిసిన తర్వాత అక్కడ ఉన్నవారిలో ఎవ్వరూ చప్పట్లు కొట్టలేదు. పుతిన్ కాసేపు నవ్వుతూ ఎదురు చూసినప్పటికీ రాయబారుల నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. దాంతో, పుతిన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. రష్యా అధికారిక మీడియా ఈ వీడియోను కొంత ఎడిట్ చేసి విడుదల చేయగా..పుతిన్ విమర్శకులు దీనిపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. దాంతో, ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రష్యా స్వతంత్ర మీడియా సంస్థ మెడుజా ఈ వీడియోను ప్రసారం చేసింది. దీనిని ఉక్రెయిన్ హోంశాఖ సలహాదారు ఆంటన్ గెరాషెంకో తన ట్విట్టర్ ఖాతాలో షేర్ చేస్తూ పుతిన్‌ని ఎద్దేవా చేశారు. మెడుజా ఎండి కూడా దీనిపై స్పందిస్తూ..గతేడాది జరిగిన విదేశీ రాయబారుల కార్యక్రమంలోనూ పుతిన్ ప్రసంగానికి ఎవరూ చప్పట్లు కొట్లలేదు. అప్పుడు కూడా క్రెమ్లిన్ ఆ వీడియోను ఎడిట్ చేసి బయటకు విడుదల చేసింది అని తెలిపారు.

## నాటు నాటు పాట, డ్యాన్స్‌కు కొరియా ఆర్థికమంత్రి ప్రశంసలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:** ఆస్కార్ అవార్డును అందుకున్న ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటను దక్షిణకొరియా ఆర్థిక మంత్రి ఎంతో మెచ్చుకున్నారు. జి20 సమావేశాల నేపథ్యంలో భారత్‌పర్యటనకు వచ్చిన ఆయన న్యూఢిల్లీలో భారత విదేశాంగమంత్రి జైశంకర్‌తోభేటీ అయ్యారు. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటు పాటతో భారత సంస్కృతి సాంప్రదాయాలుప్రపంచ వ్యాప్తం అయ్యాయని ఆయన అన్నారు. ఆ పాటకు ఇపుడు యావత్తుప్రపంచం ఊగిపోతోందని ప్రశంసించారు. అంతేకాకుండా మంత్రి స్వయంగా హిందీలో మాట్లాడారు. ఇటీవలి ఆస్కార్ పురస్కారంతో భారత్ తన సాంస్కృతిక పటిమను ప్రపంచానికి చాటిచెప్పిందని, అందులోభాగంగా నాటు నాటు పాట, ఆ పాటకు డాన్స్ ప్రపంచం మొత్తం ఆకట్టుకుందని పేర్కొన్నారు. దక్షిణకొరియా మంత్రి పార్క్‌జిన్ న్యూఢిల్లీలోజరిగిన సదస్సులో మాట్లాడుతూ మీ స్వాగతం నా హృదయాన్ని కదిలించింది. మీకు సదా ధన్యవాదాలు అని చెపుతూ భారత్ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశమని, దేశంలో యువజనాభా ప్రపంచంలోని అన్నిదేశాల్లో కంటే ఎక్కువ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ఇపుడు కీలకపాత్రపోషిస్తోందని, జి20 అధ్యక్షస్థానంలో వ్యవహరిస్తున్న భారత్‌ప్రతిష్ట ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా మరింత ఇనుమడింపచేస్తుందన్నారు. దక్షిణకొరియా, భారత్‌లమధ్య ఒకేతరహా వ్యవస్థలు ఉన్నాయని, ప్రజాస్వామ్యం, ప్రకాశిస్తున్న ఆర్థికవ్యవస్థలతోపాటు సాంస్కృతిక శక్తిసామర్థ్యాలు వంటివి ఇండో పసిఫిక్‌ప్రాంతంలో శాంతి సామరస్య వాతావరణం ఏర్పడేందుకు దోహదం చేస్తున్నాయన్నారు.

## గంజాయిసాగును చట్టబద్ధం చేస్తున్న హిమాచల్



**సిమ్లా, ఏప్రిల్ 8:** హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వంగంజాయి సాగును చట్టబద్ధంచేసేందుకు ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. రాష్ట్రానికి ఈ గంజాయి సాగుద్వారా ఆదాయ వనరులు కూడా భారీగా పెరుగుతాయని, అంతేకాకుండా ఈ గంజాయివల్ల అనేక ఔషధ గుణాలున్నాయని, వీటినిసైతం ఔషధాల్లో వినియోగిస్తారన్నారు. ఇందుకోసం ఐదుగురు ఎమ్మెల్యేలతోకూడిన కమిటీని ఏర్పాటుచేసింది. అంతేకాకుండా రాష్ట్రంలో పెచ్చుమీరిన మత్తుఉత్పత్తుల వినియోగంపైనా ఆందోళన వ్యక్తంచేసింది. అయితే గంజాయిసాగుకు సంబంధించి సాధ్యాసాధ్యాలు, రాబడుల పెంపుపై నివేదిక నెలరోజుల్లో ఇవ్వాలని ముఖ్యమంత్రి సుఖు ఆదేశాలు జారీ చేసారు. దేశంలో గంజాయి సాగును చట్టబద్ధంచేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్ అని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని జిల్లాల్లో కూడా ఈ గంజాయిసాగు విస్తృతంగా చేపట్టారని హిమాచల్‌సిఎం వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# నేడు ఈస్టర్ వేడుకలు



ఈస్టర్ వేడుకలు జరిపేందుకు అన్ని పట్టణాల్లోనూ గ్రామాల్లో క్రైస్తవులు క్రీస్తు అభిమానులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు .ముఖ్యంగా వారి పెద్దల సమాధుల వద్ద రంగురంగుల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రీస్తు ఆరాధన ఆలయాలను ఎంతో బాగా అలంకరించారు. గత మూడు రోజుల నుండి ప్రార్థనలు జరిపారు. పాస్టర్లు క్రైస్తవ సోదరులకు మంచి బోధనలను వినిపించారు .ఈస్టర్ పండుగ ఓ గొప్ప జ్ఞాపకానికి ప్రతీక. ఏసుక్రీస్తు తన అభిమానుల కోసం మూడవ రోజు దర్శనం ఇచ్చి న రోజుగా చెబుతారు. సిలువ వేయబడిన తరువాత వచ్చిన ఆదివారం ఈస్టర్ పండుగా పేరు పడింది మార్కెట్లో స్వీట్లు పిండి వంటలు గులాబీలు రకరకాల పూలకు మంచి డిమాండ్ ఏర్పడింది. క్రైస్తవ సోదరీ సోదరులకు ఈస్టర్ శుభాభినందనలు. ప్రభాతవార్త

## ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించకపోతే నిరసనలు ఉధృతం చేస్తాం ఏపీజేఏసీ అమరావతి హెచ్చరిక

ప్రభాతవార్త–ఏలూరు : ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మేల్కొని పరిష్కరించకపోతే నిరసనలు ఉద్రిక్తం చేస్తామని ఏపీజెఏసి అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కె.రమేష్ కుమార్ హెచ్చరించారు. ఏపీజెఏసి అమరావతి కార్యాచరణలో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఏలూరులోని కొత్త బస్టాండ్ వద్ద డిమాండ్ల పోస్టర్లు ఆవిష్కరించారు. అదేవిధంగా ఉద్యోగుల డిమాండ్లు తెలిపే ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్ ల సాధన కోసం ఏపీజేఏసీ అమరావతి అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు ఉద్యోగులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంటే ప్రభుత్వం మాత్రం ఉద్యోగుల సంక్షేమాన్ని పక్కన పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ సిపిఎస్ రద్దు చేయకపోవడం శోచనీయమన్నారు.




ఉద్యోగుల డిమాండ్ సాధన కోసం ఈ నెల 10వ తేదీన సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు వినతిపత్రం అందించి, 11వ తేదీన ప్రతి ఉద్యోగి సెల్ డౌన్ కార్యక్రమానికి చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా 12వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఏలూరు జిల్లా కలక్టరేట్ వద్ద ఉద్యోగులు మరియు పెన్షనర్లతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అందువల్ల ఉద్యోగులు మరియు పెన్షనర్స్ స్వచ్ఛందంగా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే 15వ తేదీన మరణించిన ఉద్యోగుల కుటుంబాలను అదేవిధంగా సిపిఎస్ ఉద్యోగం చేస్తూ పదవి విరమణ పొందిన కుటుంబాలను పరామర్శ యాత్ర జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా 18వ తేదీన ఏలూరు కలెక్టరేట్ వద్ద సిపిఎస్ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అందువల్ల ఈ కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.ప్రమోద్ కుమార్, ఏపీజేఏసీ అమరావతి వైస్ ఛైర్మన్ సిహెచ్.వర్మ, డ్రైవర్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేణు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అధ్యక్ష, కార్యదర్శులు కమల్, సాయినాద్ పెన్షనర్స్ అస్సోసియేషన్ జిల్లా కార్యదర్శి మహాలక్ష్మి, వివిధ సంఘముల జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 14న కొవ్వూరు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర స్థాయి సచివాలయ వాలంటీర్ల కు పురస్కారాలు .. కలెక్టర్ మాధవీలత



ఏప్రిల్ 14 సచివాలయ గ్రామ, వార్డ్ సచివాలయ ఉద్యోగులకు సేవా పురస్కార అవార్డుల రాష్ట్ర స్థాయి కార్యక్రమం నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో వివిధ ప్రాంతాలని చూడడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత లు పేర్కొన్నారు. శనివారం ఉదయం కొవ్వూరు పట్టణంలో జేసీ, ఆర్ ఎం సి మునిసిపల్ కమిషనర్ లతో కలిసి కలెక్టర్ పర్యటించారు. కలెక్టర్ మాధవీలత ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ, ఏప్రిల్ 14 న భారతరత్న డా బి ఆర్ అంబేద్కర్ పుట్టిన రోజును పురస్కరించుకుని సచివాలయ సిబ్బందికి అవార్డ్ లు, నగదు పురస్కారం రాష్ట్ర స్థాయి కార్యక్రమానికి తూర్పు గోదావరీ జిల్లా వేదిక కానుందని తెలిపారు. ఈ పర్యటన కోసం బహిరంగ సభ, హెలిప్యాడ్, వాహనాలు పార్కింగ్, తదితర క్షేత్ర స్థాయి ఏర్పాట్ల ను ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం చర్యల్లో భాగంగా పర్యటన నిర్వహించామని పేర్కొన్నారు. నిన్నటి రోజున హెూం మంత్రి తో కలిసి కొవ్వూరు లోని యువరాజ్ ఫంక్షన్ హాలు సమీపంలో దేచర్ల రిలయన్స్ సైట్, తహాశీల్దార్ కార్యాలయం సమీపంలోహొ ప్రాంతాలను, గోష్పాద రేవు సమీపంలో వున్న ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, ఆర్డీవో ఎస్. మల్లి బాబు, ఆర్ అండ్ బి ఈఈ ఐ. దేవేంద్ర రాజు, మునిసిపల్ కమీషనర్ బి. శ్రీకాంత్, కొవ్వూరు తాహిశీల్దార్ బి. నాగరాజు నాయక్, వివిధ శాఖల అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్త ......వెస్ట్ డెస్క్**



## ప్రతి మనిషిలోనూ కృతజ్ఞత

- ప్రతి మనస్సులోనూ ఆదరణ
- వాడల్లో జగనన్నకు జనం మద్దతు
- ముదునూరి ప్రసాద్ రాజు





నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణంలో శనివారం 8,9,10,11,12,16,17 వ వార్డులకు సంబంధించిన 4,5,6,8 వ సచివాలయాల దగ్గర నుండి "జగనన్నే మన భవిష్యత్తు" కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు.ఆయా సచివాలయాల్లో వాలంటీర్లు, గృహసారదులు,కన్వీనర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి "జగనన్నే మన భవిష్యత్తు"కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్న కుటుంబాలను నేరుగా కలుసుకునే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం జగన్ సైనికులుగా నియోజకవర్గంలో ఉన్నవాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రతీ ఇంటిని14 రోజుల్లో సందర్శిస్తారు. ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుంటారు. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాల్ని తెలుసుకునేందుకు వచ్చాం' అని చెబుతారని అన్నారు. సచివాలయానికి ముగ్గురు చొప్పున నియమించిన కన్వీనర్లు, ప్రతి 50 నుంచి వంద ఇళ్లకు ఇద్దరు చొప్పున నియమించిన గృహ సారథులతో కూడిన సైన్యం ఈ కార్యక్రమంలో పాల్గొంటుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి వారికి ప్రత్యేకమైన కిట్ బ్యాగ్‌లు అందచేసామని తెలిపారు.గత 46 నెలల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరిస్తారని అన్నారు. ప్రజల్లో ప్రతి ఒక్కరిలోనూ కృతజ్ఞత కనబడుతోంది అని వారి మనసు నిండా జగనన్న నిండు ఉన్నారన్నారు వార్డుల్లో తిరుగుతున్నప్పుడు ప్రతి ఇంటిలోనూ వైఎస్సార్ ప్రభుత్వం పట్ల సంతృప్తి కనబడిందన్నారు.టీడీపీ సర్కార్‌కు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను వివరిస్తూ రూపొందించిన 200 కరపత్రాలు, ప్రజా మద్దతు పుస్తకాలు, ఇద్దరు గృహ సారథులు, ముగ్గురు కన్వీనర్లు ధరించేందుకు సీఎం జగన్ ఫొటోతో కూడిన ఐదు బ్యాడ్జీలు, సీఎం వైఎస్ జగన్ ఫొటో ఉన్న 200 స్టిక్కర్లు, సీఎం జగన్ ఫోటో ఉన్న 200 మొబైల్ ఫోన్ స్టిక్కర్లు, గత సర్కార్‌కు ఈ ప్రభుత్వ పాలనకు వ్యత్యాసాన్ని తెలియచేసేలా కరపత్రాలు అందిస్తారు. ఐదు ప్రశ్నలకు అభిప్రాయాలను సేకరించి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేసి రసీదు అందచేస్తారని అన్నారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారిని 82960 – 82960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరుతారు. ఆ తర్వాత నిమిషం లోపే సంబంధిత కుటుంబానికి ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా సీఎం వైఎస్ జగన్ కృతజ్ఞతలు తెలియచేస్తారని అన్నారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటి తలుపు (డోర్), మొబైల్ ఫోన్‌కు

2వ పేజీలో

## దాడి కేసులో నలుగురు వ్యక్తులకు రిమాండ్




ప్రభాతవార్త–ఏలూరు : మద్యం మత్తులో దారికాచి ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ కేసు కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు నగరంలోని తంగెళ్ళమడి ప్రాంతంలో గల ద్వారకానగర్ లో 3వ తేదీ రాత్రి వాహనాలు నిలుపుదల చేసే విషయంలో చోటు చేసుకున్న ఘర్షణలో బీడీ కాలనీకి చెందిన పులపర్తి ధనుష్ నవీన్ కుమార్, బంటుపల్లి గిరి నరసింహారావులను మద్యం మత్తులో ఉన్న నగరంలోని బాలయోగి వంతెన ప్రాంతానికి చెందిన గౌతు శేషు, చాణక్యపురి కాలనీకి చెందిన నేల మధుబాబు, రావాడ దేవేంద్ర, కారు నాగరాజులు తీవ్రంగా గాయపరిచారు. దీంతో కేసు నమోదు చేసుకున్న రూరల్ ఎస్సై లక్ష్మణ్ బాబు డిఎస్పి పైడేశ్వరరావు పర్యవేక్షణలో వన్ టౌన్ సీఐ బోనం ఆది ప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి శేషు, మధుబాబు, దేవేంద్ర, నాగరాజులను శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

## బీసీ నాయకుడు కుమార స్వామి అడుగు ఎటు వైపు – ఓట్ బ్యాంకు కు కీలకం

ముదినేపల్లి మార్చి 8 (ప్రభాతవార్త) కైకలూరు నియోజకవర్గం లో బీసీలకె పెద్దపీట వారి ఓట్లే కీలకం. స్థానిక నియోజకవర్గంలో ఏ అభ్యర్థి బరిలో నిలబడిన విజయానికి బీసీల ఓటింగే గెలుపుకు ప్రధాన కారణం అవుతుంది. అటువంటి బీసీలలో మండవల్లి మండలం కానుకోల్లు గ్రామానికి చెందిన గౌడ సామాజిక వర్గానికి చెందిన శౌంఠి కుమారస్వామి ఎప్పటికప్పుడు ఎన్నికల సమయంలో క్రియాశీల పాత్ర పోషిస్తారు. ఈయన గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పలు రకమైన పదవులు వరించాయి 2009తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన జయ మంగళ వెంకటరమణ గెలుపుకి ప్రతిపక్ష నాయకులు ఎన్ని లక్షల రూపాయలు ఆశ చూపించిన లొంగకుండా తన బిసి సామాజిక వర్గాని మొత్తాన్ని ఒక తాటి మీద తీసుకొచ్చి బిసి సామాజిక వర్గానికి చెందిన వెంకటరమణ గెలుపుకి కుమారస్వామి ఎంత కృషి చేశారు. అంతేకాకుండా కరోనా విపత్కర సమయంలో అడుగు తీసి అడుగు బయట పెట్టలేని తరుణంలో ప్రాణాలు తెగించి సుమారు రెండు నెలలపాటు పేద ప్రజలకు ఉచితంగా ఆహార పదార్థాలు అందించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు , ప్రమాదం శాత్తు గాయపడిన వారికి 32 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన ఘనత కుమారస్వామికి దక్కింది. తెలుగుదేశంలో బీసీలను తక్కువ చేస్తూ అంతర్గత రాజకీయాలు ఎక్కువ కావడంతో తెలుగుదేశం పార్టీ నుంచి వెనుదోలిగి కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జిల్లాలో ఉన్న బీసీల అందరిని ఒక తాటి మీదకు తెస్తూ ప్రజా నాయకుడిగా ఇప్పుడు దూసుకు వెళ్తున్నాడు. అంత పట్టున్న నాయకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ వైపు మగ్గుచూపుతాడని జనాలు ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గం లో అదిక సంఖ్యలో బీసీలు ఉండటం వల్ల కుమారస్వామి ఏ రాజకీయ వైపు ఉంటే ఆ పార్టీ విజయం సాధించడం తథ్యం మని నియోజకవర్గం ప్రజలు



విశ్వసిస్తున్నారు. మరి ఇంతటి ప్రజాదరణ పొందిన నాయకుడిని 2024 ఎన్నికల్లో ఏ పార్టీ ఆహ్వానిస్తుందో నియోజకవర్గం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## విద్యార్థి దశలోనే ఉపాధి కలిగే విధమైన విద్యాబోధన తో సిద్ధం చేయాలి..!

భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :నేడున్న పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి చదువుకునే దశలోనే ఉపాధి పొందే విధంగా విద్యా బోధన ,స్కిల్స్ , పోటీ పరీక్షలు తట్టుకునే విధంగా సిద్ధం చేయాలని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్, కెరీర్ గైడెన్స్ రచయిత డాక్టర్ షేక్ సులేమాన్ చెప్పారు... భీమవరంలో శనివారం నాడు ఆయన రచించిన "బిల్డింగ్ పర్సనాలిటీ అండ్ ఎంప్లాయ్ ఎబిలిటీ స్కిల్స్ " పుస్తకావిష్కరణ నిర్వహించారు.. ఇటీవల 16 ఏళ్లు గా నరసాపురం వైన్ కళాశాల లో అడ్మినిస్ట్రేషన్ అధ్యాపకుడిగా పనిచేసి,ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ బాధ్యతలు చేపట్టు పోతున్న డాక్టర్ సులేమాన్... మాట్లాడుతూ32 సంవత్సరాలుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో సంపాదించిన అనుభవం ద్వారా ఈ పుస్తకాన్ని రాశానని చెప్పారు.. పదహారేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖలో అనేక నివేదికలు కూడా అందజేసినట్లు చెప్పారు.. ఈ అనుభవంతో రాసిన ఈ పుస్తకం నేటి యువతకు విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం సాధించి... ప్రతిభ నిరూపించుకోవడానికి ఉపకరించి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.. పోటీ పరీక్షలో ఎదురయ్యే అంశాలను ఎదుర్కొనే విధంగా ఇందులో అంశాలు రూపొందించామని చెప్పారు.. తనది కాల మండలం సీసలి గ్రామం అని....



విద్యారంగపరంగా ఆ ఊరికి చేయూతనిచ్చినట్లు చెప్పారు... రాబో పయే రోజుల్లో పశ్చిమగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ కేంద్రాల్లో కెరీర్ గైడెన్స్ పై శిక్షణ తరగతులను ఉచితంగా ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆక్వానిపుణుడు బొమ్మిరవి శ్రీనివాస్, బొమ్మిడి వెంకటేశ్వరరావు, మేడిపల్లి ఇశ్రాయేలు, బుద్దిగ గోపి, మేడిద చినబాబు పాల్గొన్నారు.

## ఇరగవరం మండలం కాకిలేరులో గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమం



తణుకు –ప్రభాత వార్త : రాష్ట్రం ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి ప్రజల అభివృద్ధికి తోడ్పడుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు .ఇరగవరం మండలం కాకిలేరు గ్రామం నందు 78 వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి వారు పొందిన సంక్షేమ పథకాలను తెలిపే బుక్ లెట్ ను అందించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఏ రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఏ ప్రభుత్వము అమలు చేయడం లేదని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మరలా ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు అంటున్నారని అన్నారు. అర్హత ఒకటే ప్రామాణికంగా ప్రతి ఇంటికి నాలుగు, ఐదు పథకాలు అందాయని , ఇలాంటి పథకాలు ఇంతకుముందు ఎప్పుడు అందలేదని ప్రజలు తెలియజేస్తున్నారని మంత్రి తెలిపారు . గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు జన్మభూమి కమిటీలు



ఇబ్బందులు గురించి ప్రజలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా అనేక పథకాలు పొంది కృతజ్ఞతలు తెలుపుతున్నారని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తణుకు లో 176 వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

తణుకు – ప్రభాత వార్త :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కంటిపూడి రాంబాబు మనవడి పుట్టినరోజు సందర్భంగా తనకు అన్న క్యాంటీన్లో 176వ రోజు తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి రాంబాబు, ఓమ్మి రాంబాబు, పేక సూరా సాహెబ్, [illegible] ప్రసాద్, గుణ్ణం నారాయణరావు, యలమర్తి శ్రీనివాసరావు, భిమనాధం సుబ్బారావు, వల్లూరి గంగయ్య, కాట్రగడ్డ రాజబాబు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరు ఏపీ ఆర్ ఎస్ గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ యార్లగడ్డ శ్రీదేవి



ముసునూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ఏపీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో 5 తరగతిలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యార్లగడ్డ శ్రీదేవి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో నిర్వహింపబడుతున్న ముసునూరు, నిమ్మకూరు, పులిగడ్డ పాఠశాలల్లో 2023 -24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ఇంగ్లీష్ మీడియం చదువుకునేందుకు నేటి నుంచి ఈనెల 24వ తేదీ వరకు మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలలో ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేయవచ్చు అన్నారు. బాలికలకు ముసునూరు, నిమ్మకూరు బాలురకు పులిగడ్డ నిమ్మకూరు పాఠశాలలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో నాగిరెడ్డిగూడెం, అప్పలరాజు గూడెం పాఠశాలల్లో సీట్లు కేటాయించడం జరుగుతుంది అన్నారు. వివరాలు కొరకు 9866559629. సంప్రదించాలన్నారు .6 ,7, 8 తరగతుల వారికి నిమ్మకూరు ,పులిగడ్డ పాఠశాలల్లో బ్యాక్లాగ్ సీట్లు ఉన్నాయని, ముసునూరు పాఠశాలలో బ్యాక్ లాగ్ సీట్లు ఖాళీ లేవని తెలిపారు.


## వాహనాలకు సరైన పత్రాలు లేకుంటే చర్యలు తప్పవు

మండవల్లి ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కల్గి ఉండి హెల్మెట్ ధరించాలని నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండవల్లి ఎస్ఐ టి రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన మండవల్లి సెంటరులో శనివారం ఆయన పలు వాహనాల రికార్డులను తనిఖీ చేశారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనదారులకు, పరిమితికి మించి అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనదారులపై జరిమానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన కోరారు.

## మా భవిష్యత్తు నీవే జగనన్న కార్యక్రమం...

పెనుగొండ ఏప్రిల్ 8 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ పట్టణంలోని శివాలయం వీధి పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం నుంచి రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి వెలగల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మా భవిష్యత్తు నీవే జగనన్న కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి గడపగడపకి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. కార్యక్రమాన్నినిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమం కోసం జగనన్న తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రతి ఒక్కరు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు తాడి సుబ్బిరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందం ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

## త్యాజంపూడి లో "జగనన్నే మా భవిష్యత్తు"



దేవరపల్లి ఏప్రియల్ 8 (ప్రభాతవార్త): మండలంలో త్యాజంపూడి లో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా" మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు తూర్పుగోదావరి జిల్లా పార్టీ పరిశీలకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ శాసనసభ్యులు తలారి వెంకట్రావు తో కలిసి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడి మరొకసారి మన ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మీరంతా దీవించాలని అన్నారు. ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ కుసులూరి సుధారాణి, వైసిపి మండల అధ్యక్షుడు కూచిపూడి సతీష్, ఎంపీపీ కె వి కె. దుర్గారావు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ కుసులూరి సతీష్, నరహరిశెట్టి రాజేంద్ర బాబు, మాధవరపు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆచంట అనసూయ, కడలి హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్ననే భవిష్యత్తు నువ్వే మా నమ్మకం. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

మదనపల్లి మార్చి 8( ప్రభాతవార్త). కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు శనివారం ఉదయం ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు సచివాలయ పరిధిలో "జగనన్నే మా భవిషత్తు - మా నమ్మకం నువ్వే జగన్'' కార్యక్రమంలో పాల్గొన్నారు.సచివాలయ కన్వీనర్, గృహసారథులతో కలిసి కొన్ని ఇళ్లకు వెళ్లి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించి. వచ్చే 2024 ఎన్నికలో మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నే విజయ కేతనంపై ఎగరవేయాలని మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ మండల జేసిఎస్ కన్వినర్ మోట్రు ఏసుబాబు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు కరేటి గోవిందరాజులు, సచివాలయ కన్వినర్లు పల్లికొండ రజని, సమ్మెట రామలక్ష్మణరాజు,నాయకులు దాసరి చిరంజీవి, రాచూరి కుమార్, బేతు రాజా, దివి సతీష్, యర్రా శ్రీను, గోరింకల గంగరాజు, నేతల మరియరాజు, దాసరి సుబ్బారావు, దాసి



మహేష్, దాసి సుబ్బారావు, దాసి సువర్ణ, కోట శాంతిసుధ, యాళ్ల కిరణ్, దాసి విక్రమకుమార్, అల్లాడి ప్రసాద్, దాసి రంగారావు, పేటేటి లక్ష్మి, గృహ సారథులు, వాలెంటీర్స్, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల లబ్ధిదారులను మోసం చేసిన ప్రభుత్వాన్ని సాగనంపాలి

నూజివీడు ఏప్రిల్ 8 ప్రభాతవార్త: చేతగాని ప్రభుత్వాన్ని సాగనంపాలని, చేతకాని దద్దమ్మ ప్రభుత్వం పరిపాలనలోకి వస్తే ఇదిగో ఇలాగే ఉంటుందనీ ,80 శాతం భవన నిర్మాణాలు పూర్తి చేసినా మిగిలిన 20 శాతం భవనాలు నిర్మాణం పూర్తి చేయలేక టిడ్కో భవనాలను పాడు పెట్టిన జగన్ ప్రభుత్వం ప్రతిఫలంగా లబ్ధిదారులను మాత్రం అప్పులు ఊబిలోకి నెట్టింది అంటూ నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు విమర్శించారు. శనివారం నూజివీడు ఎంఆర్ అప్పారావు కాలనీలో అర్ధాంతరంగా జగన్ ప్రభుత్వం నిలిపివేసిన భవనాల వద్దకు వెళ్లి సెల్ఫీ చాలెంజ్ ను ముద్దరబోయిన విసిరారు. ఈ సందర్భంగా ఆవు చేలో మేస్తే దూడ కంచనమేస్తుందా అన్న సామెతలా టిడ్కో లబ్ధిదారులను అప్పుల ఊబిలోకి రాష్ట్ర ప్రభుత్వం తోస్తే ఇక్కడ స్థానిక శాసనసభ్యులు రెండుసార్లు పట్టాలు ఇచ్చి వారిని మోసం చేశారే గాని ఇళ్ళను మాత్రం పూర్తి చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తానన్న జగన్ రెడ్డి లబ్ధిదారులను మోసం చేసారు అన్నారు.2022 డిసెంబర్ కి ఇళ్ళు పూర్తి



చేస్తామని లబ్ధిదారుల నుంచి లోన్ అప్లికేషన్ పెట్టించి వారిని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్ స్థానిక ఎమ్మెల్యే ప్రతాప్ లు సదరు వడ్డీలను వారే కట్టాలని ముద్దరబోయిన డిమాండ్ చేశారు.అదేవిధంగా తన పదవీకాలం పూర్తయ్యేలోపు గృహాలను లబ్ధిదారులకు ఇవ్వగలరా అంటూ ముద్దరబోయిన సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్మాణ కార్యదర్శి తలపంటి రాజశేఖర్ , కౌన్సిలర్ దాసరి స్వామి , నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ , రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్మాణ కార్యదర్శి గద్దే.రఘుబాబు , నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా , తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా రహదారులు





జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో రహదారులు ప్రమాదకరంగా మారాయి .ఇందుకు శనివారం బుట్టాయగూడెం రోడ్డులోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద డ్రెయినేజీపై రహదారి కుంగిపోయి ఆటో బోల్తా పడిన సంఘటనే నిదర్శనం. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రాణహాని లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదే విధంగా గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం సమీపాన ఎర్ర కాలువ వంతెనపై గోతులు ఏర్పడ్డాయి. ఏడాది కాలంగా ఈ గోతులు అలానే ఉన్నాయి. ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. వేసవిలోనే ఈ పరిస్థితి ఇలా ఉంటే రాబోయే వర్షాకాలం నాటికి పరిస్థితి ఎలా ఉంటుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, అధికారులు ఎప్పటికి స్పందిస్తారో వేచి చూడాలి మరి !

## ఇఫ్టూ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఏలూరులో ర్యాలీ నిర్వహణ

ప్రభాతవార్త-ఏలూరు : కార్మిక, ఉద్యోగ వర్గానికి సరైన దిశా నిర్దేశం చేసే లక్ష్యంతో ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో జరుగుతున్న ఐఎఫ్ టియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం ఏలూరులో హమాలీలు ఇఫ్టూ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎంహెచ్ఏ హాల్ సెంటర్ నుండి బయలుదేరి బిర్లాభవన్, చందన, పెద్ద వంతెన, మెయిన్ బజార్, పాత మార్కెట్, కన్నయ్య పార్కు మీదుగా ఆర్కే సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్మిక హక్కుల హరించే ప్రభుత్వ విధానాల పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు హమాలీ ముఠా కార్మిక సంఘం, జట్టు కార్మిక సంఘం, కూరగాయలు ముఠా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు. వెంకటేశ్వరరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ- షాల ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ, హమాలీ కార్మికులకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్ర చట్టం చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని, స్కీమ్ వర్కర్స్



అందర్నీ (అంగన్వాడి, ఆశ, మిడ్డే మిల్స్ ) ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మిక, ఉద్యోగ వర్గాల హక్కులను హరించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను సమంగా చర్చించి, భవిష్యత్తులో చేపట్టాల్సి కర్తవ్యాలను రూపొందించే లక్ష్యంతో జరుగుతున్న మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు నగర నాయకులు జగ్గపు రమణ, మంగం అప్పారావు, డి.వీరినాయుడు,నౌడు నెహ్రూ బాబు, బి.వీరభద్రం, ఈశ్వరరావు, అన్నవరం, చందక అప్పారావు, తిరుపతిరావు, సూరిబాబు, రమణ, నారాయణ, శ్రీను, లక్ష్మణరావు, నూకరాజు, శ్రీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మనిషిలోనూ కృతజ్ఞత

వారి అనుమతితో సీఎం జగన్ ఫోటోను అతికిస్తారన్నారు.అంతేకాదు, సిఎం జగన్ ఇచ్చిన సందేశాన్ని కూడా ఆ కుటుంబానికి వివరిస్తారని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కులమతాలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, ఒక్క రూపాయి లంచం తీసుకోని విధంగా పథకాలను, సౌకర్యాలను అందిస్తున్న ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు,వైస్ చైర్మన్ కామన నాగిని,పట్టణ అధ్యక్షులు బూసరపు జయప్రకాష్, గోరు సత్తిబాబు,కావలి నాని,కస్తూరి ఇందిరదేవి, చిట్టూరి కృష్ణ,ద్వారా గంగాభవాని,బులిమస్తాన్,జయరాజ్ సింగ్,చింతాడ నారాయణ,అద్దంకి యేసు, కౌన్సిలర్లు,వాలంటీర్లు, గృహసరదులు పాల్గొన్నారు.

## పెంచికలమర్రులో జగనన్నే మా భవిష్యత్తు

కైకలూరు ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): మండలంలోని పెంచికలమర్రు సచివాలయ పరిధిలో శనివారం ఉదయం "జగనన్నే మా భవిషత్తు - మా నమ్మకం నువ్వే జగన్ " కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణలు పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి కొన్ని ఇళ్లకు వెళ్లి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిచారు..గత ప్రభుత్వం కన్నా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి వెంకట కృష్ణ మెహన్(మండల జేసిఎస్ కన్వీనర్) మండల వైకాపా అధ్యక్షులు భట్రాజు శివాజీ , మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సచివాలయ కన్వీనర్లు జయమంగళ కాసులు(గ్రామ సర్పంచ్), బలే లక్ష్మి, ముంగర రాంబ్రహ్మం, గృహ సారథులు బలే అరుణ, ఘంటసాల సీత, ఉప సర్పంచ్



జయమంగళ యువరాజు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు,ముంగర నరసింహారావు, ముంగర కొండలరావు, ఎంపిటిసి సభ్యులు బంటుపల్లి సాధు కొండయ్య, గృహ సారథులు, వాలెంటీర్స్, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలమర్రులో జగనన్నే మా భవిష్యత్తు

కైకలూరు ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): మండలంలోని పెంచికలమర్రు సచివాలయ పరిధిలో శనివారం ఉదయం "జగనన్నే మా భవిషత్తు - మా నమ్మకం నువ్వే జగన్ " కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు,శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణలు పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి కొన్ని ఇళ్లకు వెళ్లి ఈ కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిచారు..గత ప్రభుత్వం కన్నా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు గురించి వివరించారు. మంచి చేస్తున్న జగనన్నకు మద్దతు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి అడవి వెంకట కృష్ణ మెహన్(మండల జేసిఎస్ కన్వీనర్) మండల వైకాపా అధ్యక్షులు భట్రాజు శివాజీ , మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు చెరుకువాడ బలరామరాజు, సచివాలయ కన్వీనర్లు జయమంగళ కాసులు(గ్రామ సర్పంచ్), బలే లక్ష్మి, ముంగర రాంబ్రహ్మం, గృహ సారథులు బలే అరుణ, ఘంటసాల సీత, ఉప సర్పంచ్ జయమంగళ యువరాజు, నాయకులు సయ్యపురాజు గుర్రాజు,ముంగర నరసింహారావు, ముంగర కొండలరావు, ఎంపిటిసి సభ్యులు బంటుపల్లి సాధు కొండయ్య, గృహ సారథులు, వాలెంటీర్స్, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## సొంతానికి 9 లక్షలు వాడుకున్న బిల్ కలెక్టర్

.తణుకు – ప్రభాత వార్త :గ్రామ ప్రజలు కట్టిన ఇంటి పన్నులు 9లక్షలు రూపాయల నగదు తన సొంతనికి వాడుకుని చేతి వాటం చూపించడు అవుట్ సోర్సింగ్ బిల్ కలెక్టర్ బాజీ. ఈ సంఘటన పశ్చిమ గోదావరి జిల్లా దువ్వ పంచాయతీ లో ఆలస్యంగా వెలుగు చూసింది.గత కొన్ని సంవత్సరాలుగా చేతి వాటం చూపిస్తూ సర్పంచ్ అడ్డా బాబుకు దొరికిపోవడంతో వ్యవహారం బయటకు పొక్కింది.గత కొంతకాలంగా కాంట్రాక్టు పద్దతిలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్న బాజీ వచ్చిన సొమ్ము జామచేయకపోవడంతో 9లక్షలు సొంతనికి వాడేసుకున్నాడు. పంచాయతీ వ్యవహారం బయటకు రావడంతో పాలకవర్గ అర్జెంట్ సమావేశం నిర్వహించి బాజీ నుండి 9లక్షలు 6నెలలులో కట్టాలని నిర్ణయించారు. గ్రేడ్ 1పంచాయతీ గా ఉన్న దువ్వకు 4ఏళ్లుగా ఇంచార్జి సెక్రటరీ తో కాలం గడుపుతుండటంతో ఈఅవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి.మరో పక్క గ్రామంలో అసలు మినహాలు ఆక్రమణలు,అక్రమ కట్టడాలు పట్ల పంచాయతీ సిబ్బంది పారదర్శకత పాటించట్లేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పంచాయతీలో జరిగిన తొమ్మిది లక్ష రూపాయలు గోల్మాల్ వ్యవహారం పై ఈఓఆర్డి రాంప్రసాద్ పంచాయతీలో జరిగిన అవకతవకలు వాస్తవమేవనని కానీ పంచాయతీలో ఒక బిల్ కలెక్టర్ చేసిన పనా,లేక ఇంకా ఎవరైనా హస్తము ఉందా అనే విషయంలో విచారణ కొనసాగుతుందని అనంతరం వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల్లో..... ఆత్మహత్య లపట్ల కనువిప్పు కావాలి

పెనుగొండ ఏప్రిల్ 8 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ లో శనివారం నాడు భారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ) కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పి.వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. పది తర్వాత విద్యార్థి కి ఆసక్తి, ప్రతిభ అనుగుణంగా ఏ గ్రూపులో ప్రవేశం పొందితే విజయం సాధించగలరు అని సదస్సులో తెలియజేస్తామన్నారు.పాలిటెక్నిక్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎంసెట్ ఎగ్జామ్ నిర్వహిస్తామని తెలియజేశారు.కార్పొరేట్ కాలేజీల్లో రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు వారిలో కొంతమందికి ర్యాంకులు వస్తున్నాయి.వారిని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసి కేవలం ఆ కళాశాలలో జాయిన్ అవ్వడం ద్వారానే ఆ ర్యాంకులు వచ్చాయని ప్రజల్ని మభ్యపెడుతున్నారు.కానీ విద్యార్థులను తీవ్రత ఒత్తిడికి గురి చేస్తూ,మానసిక ఉల్లాసం



లేకుండా చేస్తున్నాయి కార్పొరేట్ విద్యాసంస్థలు.ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల్లో అత్యధిక శాతం కార్పొరేట్ కళాశాలకు చెందిన విద్యార్థులే ఉంటున్నారు.తల్లితండ్రులు కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార మాయాజాలంలో పడకుండా వారి పిల్లలను ప్రభుత్వ మరియు స్థానిక ప్రైవేటు విద్యాసంస్థలలో జాయిన్ చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.మనోజ్, టి.ప్రసాద్ ఉపాధ్యక్షుడు ఎండి.జాన్ కమిటీ సభ్యులు మోహిని, కిరణ్మయి, నాగేంద్ర,రవి తదితరులు పాల్గొన్నారు.

## వరి కంకులు ఎండి నష్టపోయిన వరి రైతును ఆదుకోవాలి ఏపీఆర్ ఎస్ డిమాండ్

ప్రభాతవార్త-ఏలూరు : అకాల వర్షాలు వలన కంకులు ఎండిపోయి పంట అంతా తాలుగింజలు వచ్చి నష్టపోయిన చొదిమెళ్ళకు చెందిన వరి రైతు వాడవల్లి సాంబశివరాజుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక చొదిమెళ్ళ గ్రామంలో దొండపాడు చెరువు ఆయకట్టు లో ఎనిమిది ఎకరాల్లో సాగు చేసిన వరి కంకి ఎండు తెగులుతో జరిగిన పంట నష్టాన్ని రైతు సంఘం నాయకులు శనివారం పరిశీలించారు. నష్టం వివరాలను రైతు సాంబశివరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వరి పంట ఈనిక వచ్చిన తర్వాత గింజ తయారు కాకుండా పంట అంతా తాలు రావడంతో రైతు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ఎకరాకు రూ. 30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారని 8 ఎకరాలకు రూ. 2 లక్షల 50 వేలు పెట్టుబడి అయిందన్నారు. కంకి పాలు పోసుకుని గింజ తయారై పంట కోతకు వచ్చే దశలో కంకులు ఎండిపోవడంతో వచ్చిన తెగులు ఏమిటో కూడా అర్థం కాక నష్టపోయి వరి రైతు సాంబశివరాజు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆందోళన



వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు వెంటనే పర్యటన చేసి పరిశీలించి తెగులు నిర్ధారణ చేసి నష్టపోయిన రైతును అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10వ తేదీన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు వాడవల్లి సాంబశివరాజు, రైతుకు మద్దతుగా వాడవల్లి కొండప్ప, వాడవల్లి స్వామి, వి.సాయి, వి.మణికంఠ,వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం సద్వినియోగం చేసుకోండి : ఏపీసిడబ్ల్యూసి ప్రసాద్

ప్రభాతవార్త-ఏలూరు : తల్లిదండ్రులులేని 18 ఏళ్ల లోపు పిల్లలకు ఆర్థిక అవసరాలు తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజిత పథకం మిషన్ వాత్సల్య స్కాలర్షిప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర సభ్యులు డాక్టర్ జంగం రాజేంద్ర ప్రసాద్ సూచించారు. స్కాలర్షిప్ ద్వారా పిల్లలకు నెలకు రూ. 4 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకము కేంద్ర, రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని వివరించారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిరుపేద, నిస్సహాయ స్థితిలో 18 సంవత్సరాలు వయస్సు లోపు పిల్లలు అర్హులని తెలిపారు. వితంతువు, విడాకులు తీసుకున్న లేక కుటుంబం వదిలివేసిన తల్లిని కలిగిన పిల్లలు, అనాథ, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్న అనాధ బాలలు అర్హులన్నారు. ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు, ఆర్థికంగా, శారీరకంగా పిల్లలను పెంచలేని నిస్సహాయ తల్లిదండ్రుల పిల్లలు, బాల న్యాయ (రక్షణ, ఆదరణ) చట్టం -2015 ప్రకారం రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలు, ఇల్లులేని బాలలు, ప్రకృతి వైపరీత్యాలకు గురి అయిన బాలలు, బాల కార్మికులు, బాల్య వివాహ బాధిత బాలలు, హెచ్ఐవి, ఎయిడ్స్ బాధిత బాలలు, అక్రమ రవాణాకు గురి అయిన బాలలు, అంగ వైకల్యం ఉన్న బాలలు, తప్పిపోయిన, పారిపోయిన బాలలు, వీధి బాలలు, బాల యాచకులు, హింసకు, వేదింపులకు, దుర్వినియోగం, దోపిడీలకు గురి అయిన బాలలు, సహాయం, ఆశ్రయం కావలసిన బాలలు పీఎం కేర్ ఫర్ చిల్డ్రెన్స్ మంజూరైన బాలలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తండ్రి మరణించిన అనగా తల్లి వితంతువుగా ఉన్న, విడాకులు తీసుకున్న (కోర్టు నుండి పొందిన ఆదేశాలు ఉండాలి, గ్రామ పెద్దల సమక్షంలో రాసుకున్న ఒప్పంద పత్రం తో ధరకాస్తు చెయ్యొచ్చని, అయితే కమిటీ నిర్ణయమే అంతిమ నిర్ణయమన్నారు. పిల్లలకు తల్లి, తండ్రి ఇద్దరు మరణించి అనాధలుగా ఉండి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్న వారు అర్హులన్నారు. తల్లిదండ్రులు ప్రాణాపాయ లేదా ప్రాణాంతక వ్యాధికి గురైన వారు, బాల కార్మికులుగా గుర్తించబడిన పిల్లలు, కుటుంబంతో లేని పిల్లలు, అంగవైకల్యం కలిగిన పిల్లలు, ఇంటి నుండి పారిపోయి వచ్చిన పిల్లలు, బాల యాచకులు, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన పిల్లలు, వీధులలో నివసిస్తున్నటువంటి పిల్లలు, దోపిడీకి గురైన పిల్లలు (జె జె యాక్ట్,2015 ప్రకారం) కోవిడ్ 19 అనగా కరోనా వలన తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు ఎవరైతే పీఎంకేర్స్ పథకం కింద నమోదు అయిన అటువంటి పిల్లలకు అర్హులన్నారు. రెసిడెన్సియల్ స్కూల్ నందు చదువుతున్న బాలలకు ఈ పథకం వర్తించదని ఆయన తెలిపారు. ఈ పథకానికి అర్హులైన పిల్లలకు గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ సంస్థ ఆదాయం రూ. 72,000కి, అదే విధంగా పట్టణ ప్రాంతాలలో కుటుంబ సంస్థ ఆదాయం రూ. 96,000 నుంచి ఉండరాదన్నారు.ఈ పథకాన్ని అమలు చేసేందుకు కేంద్రం 60 శాతం అంటే రూ. 2400 కాగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రూ. 1600 నిధులు సమకూర్చి అనాథ పిల్లలకు అందజేయనున్నారని తెలిపారు. ఈ పథకం నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాల పిల్లల సంరక్షణతో పాటు వారి చదువును కొన సాగించేందుకు దోహదపడుతుందని వివరించారు. స్పాన్సర్ షిప్ కార్యక్రమం 18 ఏళ్ల వయస్సు నిండే వరకు, మిషన్ వాత్సల్య పథకం ముగింపు వరకు బాలలు కుటుంబాన్ని విడిచిపెట్టి ఇన్స్టిట్యూషన్ (సి.సి.ఐ)లో చేరినపుడు ఈ స్పాన్సర్ షిప్ ఆర్థిక సహాయం నిలుపుదల చేయబడుతుందని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పిల్లలు 30 రోజులకు మించి స్కూలుకు హాజరు కానియెడల సదరు స్పాన్సర్ షిప్ నిలుపుదల చేయబడును. (ప్రత్యేక



అవసరాలు కలిగిన పిల్లలకు మినహాయింపు కలదని వివరించారు. ఈ పథకానికి అర్హులైన పిల్లలు భవిష్యత్తులో ఏదైనా హాస్టల్స్ లో జాయిన్ అయితే అక్కడ నుంచి పథకం నిలుపుదల చేస్తారన్నారు. అలాగే ఈ స్పాన్సర్షిప్ కమిటీ వారు ప్రతి ఏడాది ఈ పథకాన్ని సమీక్షించి స్పాన్సర్షిప్ ను నిలిపివేయవచ్చు లేదా కొనసాగించవచ్చని వివరించారు. తల్లి చనిపోయి తండ్రి వేరే వివాహం చేసుకుంటే అటువంటి పిల్లలకు ఈ పథకం రాదని, పిల్లల స్టడీ సర్టిఫికెట్స్ ఈ సంవత్సరం అనగా 2022- 2023 మాత్రమే సమర్పించాల న్నారు. బాలుడి, బాలిక జనన ధ్రువీకరణ పత్రం, బాలుడి, బాలిక ఆధార్ కార్డు, తల్లి ఆధార్ కార్డు తండ్రి ఆధార్ కార్డు, తల్లి, తండ్రి మరణ ధ్రువీకరణ పత్రము,మరణ కారణము, గార్డియన్ ఆధార్ కార్డ, రేషన్ కార్డ్, రైస్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, బాలుడి లేదా బాలిక పాస్ ఫోటో, స్టడీ సర్టిఫికేట్, ఆదాయ ధ్రువీకరణ పత్రము, బాలుడి, బాలిక వ్యక్తిగత బ్యాంక్ ఎకౌంటు లేదా తల్లి లేదా తండ్రి లేదా సంరక్షకులతో కలిసిన జాయింట్ అకౌంట్ సమర్పించాలన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 10 లోగా స్థానిక అంగన్వాడీ కేంద్రం టీచర్స్ ద్వారా సంబంధిత కార్యాలయాల్లో ధరఖాస్తు సమర్పించాలని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.



## మానవతచే పరీక్ష కేంద్రాలకు వాటర్ టిన్ లు పంపిణీ




మార్టేరు ఏప్రిల్–08, ప్రభాతవార్త: మానవత సంస్థ అధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థుల మంచి నీటి అవసరాల కోసం మానవత సంస్థ మార్టేరు లోని శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలకు 2, బసంతి దేవి గర్ల్స్ హైస్కూల్ కు 2, సత్యవరంలో ఉన్నత పాఠశాల కు 1 వాటర్ టిన్ లను మానవత ప్రెసిడెంట్ చిర్ల శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ బాణాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమం లో మానవత సభ్యుడు రేవంత్ సాయి, శ్రీనివాసుల రామకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల బాధ్యత కలిగి ఉండండి



పెనుమంట్ర, ఏప్రిల్–08 ప్రభాతవార్త: ఏసుక్రీస్తు తన తల్లిదండ్రులను ప్రేమించిన విధంగా నేటి యువతరం తల్లితండ్రులను ప్రేమించడం వారి అడుగుజాడల్లో నడవాలని బ్రదర్ విక్టర్ గంజి ఇమ్మానియేల్ అన్నారు. శుభ శుక్రవారం సందర్భంగా మార్టేరు బేతని ప్రార్థన మందిరం సమావేశంలో బ్రదర్ గంజి విక్టర్ ఇమ్మానియేల్ ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు సిలువ వేయబడిన సమయంలో సిలువ పై వేలాడుతూ మాట్లాడిన 7 మాటల్లో 3 మాట ఏసుక్రీస్తు తల్లి అయిన మరియమ్మను తనకు అత్యంత ఇష్టమైన శిష్యుడు యోహానుకు అప్పగిస్తూ ఇకనుండి ఇతనే నీ కుమారుడని ఆమెతో చెప్పెను. ఏసుక్రీస్తు చనిపోతున్న చివరి సమయంలో కూడా తన తల్లి పై ఉన్న బాధ్యతను తెలియజేశారు. తల్లి గర్భంలో నుండి పెంచి పోషించడానికి నేడు తల్లిదండ్రులు ఎంతగానో కష్టపడుతున్నారని (వారి జీవితాలను త్యాగం చేస్తున్నారని) వారి కష్టాన్ని గుర్తించి నేటి యువత ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ వారి చివరి దశలో వారి పట్ల ప్రేమ, దయ, బాధ్యత కలిగి వ్యవహరించే దిశగా ఈ శుభశుక్రవారం తీర్మానం చేసుకోవాలని ఆయన కోరారు.

## మండలంలో ఘనంగా రెబల్ స్టార్ కన్వీనర్ చింతపల్లి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు



మొగల్తూరు ఏప్రిల్ 8 ప్రభాతవార్త : రెబల్ స్టార్, మాజీ మంత్రి, ఉప్పలపాటి కృష్ణంరాజు సోదరు తనయుడు ఉప్పలపాటి ప్రభాస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా , రెబల్ స్టార్ కన్వీనర్ మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధి ఆకన వారి తోట గ్రామానికి చెందిన చింతపల్లి రవికుమార్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం పలు గ్రామాల్లో కృష్ణంరాజు అభిమానులు, ప్రభాస్ అభిమానులు ఘనంగా నిర్వహించారు గ్రామాలలో ప్రభాస్ రవికుమార్ కలిసి ఉన్న పుట్టినరోజు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణంరాజు ప్రభాస్ అభిమానంతో నాకు చూపిస్తున్న ప్రేమతో జీవితంలో మరువలేనిది అభిమానులు ప్రేమాభిప్రాయం వెలకట్టలేనిది అన్నారు అంతేకాకుండా నా పుట్టినరోజు వేడుకలు వివిధ గ్రామాలలో, జిల్లాలోని జరుపుకున్న వారికందరికీ పేరు పేరు నా కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు

## చర్చి నిర్మాణం కుల్చివేతతగదు



ఉండి. ఏప్రిల్8. ప్రభాత వార్త : మండల పరిధిలోని చెరుకూడా గ్రామంలో రాత్రి సమయంలో చర్చి నిర్మాణం కూల్చివేయడం తగదని పలు క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు,ఆవేదన వ్యక్తం చేశారు .దీనిలో భాగంగానే శనివారం చర్చి కూల్చివేతకు నిరసనగా ఉ ండి కలిదిండి రామచంద్ర రాజు పార్క్ నుండి చినవంతెన సెంటర్, రూరల్ బ్యాంకు మీదుగాపెదవంతెన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ,పెదవంతెన సెంటర్లో ధర్నా మానవహారం నిర్వహించారు. చర్చి నిర్మాణం కూల్చివేత తగదని ,క్రైస్తవుల ఓట్లు కావాలి కానీ సమస్య పట్టించుకోరా,క్రైస్తవులపై దాడులు, చర్చిలు కూల్చివేత ఆపాలని , ఎమ్మెల్యేరామరాజు ,ఉండి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహారాజు,సమాధానం చెప్పాలని ,ఆర్డిఓ డాం డాం అంటూ పెద్ద ఎత్తున నివసించారు . పెదవంతెన సెంటర్లో ధర్నా, మానవహారంనిర్వహించడంతో ట్రాఫిక్ కిలోమీటర్ల మేర నిలిచిపోయింది .వివిధ పనులు నిమిత్తం రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు .ఉన్నత అధికారులు హామీ తో ధర్నా విరమించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై గంగాధర్ పోలీస్ సిబ్బంది కిలోమీటర్ల మేర నిలిచిపోయిన ట్రాఫిక్ ను మండుటెండలో క్రమబద్ధీకరించారు .

## ఇద్దరు బాలికలపై లైంగిక దాడి..? -కేసు నమోదు చేసిన పోలీసులు

భీమవరం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఇద్దరు బాలికలపై ముగ్గురు మైనర్ బాలురు లైంగిక దాడికి పాల్పడ్డారనే ఫిర్యాదుపై విచారణను పోలీసులు చేపట్టారు. ఇందుకు సంబంధించి సీఐ అడబాల శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. కూలిపనుల నిమిత్తం వేరొక ప్రాంతం నుంచి ఓ కుటుంబం 4 నెలల క్రితం భీమవరం వచ్చిందన్నారు.

## కొరుటూరులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



జీలుగుమిల్లి, ఏప్రిల్–08, ప్రభాతవార్త: మండలంలొ కొరుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేమి కర్మ కార్యక్రమంలో ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటించి వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తిరిగి టిడిపి అధికారంలోకి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కామయ్యపాలెం తెలుగుదేశం గ్రామ ప్రెసిడెంట్ శీమకుర్తి శ్రీనివాసరావు, నాయకులు యన్నం శెట్టి వెంకటేశ్వరావు, పి అంకంపాలెం ఎంపిటిసి నాలి శ్రీనివాసరావు, పి అంకంపాలెం సర్పంచ్ బుద్ధా జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధరమ్ స్వరూప్ నకారా జయంతి



దేవరపల్లి ఏప్రియల్ 8 (ప్రభాతవార్త):ధరమ్ స్వరూప్ నకారా జయంతి ని ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు పప్పు వెంకట రామారావు ధరమ్ స్వరూప్ నకారా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కేశిరాజు సీతారామయ్య మాట్లాడుతూ నకారా న్యాయపోరాటం వల్ల విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ హక్కుగా లభించిందని అన్నారు. కార్యదర్శి బండి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి ప్రాథమిక హక్కని పెన్షన్ గత సేవలకు ప్రతిఫలమని, పెన్షన్ ప్రభుత్వ రిటైర్ ఉద్యోగి గౌరవంగా జీవించడానికి ఇచ్చే జీవన భృతని అన్నారు. ప్రభుత్వం నాలుగు డి ఆర్ బకాయిలు, పిఆర్సి బకాయిలు ఇంతవరకు చెల్లించలేదని, మంజూరు చేయవలసిన డిఆర్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరావతి జేఏసీ ఇచ్చిన పోరాట కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కూడా పాల్గొంటుందని తెలియజేశారు. రాష్ట్రంలోని నాలుగు జేఏసీలు సమైక్యంగా పోరాడితేనే ఫలితం ఉంటుందని, మిగిలిన మూడు జేఏసీలు పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం నకారా జయంతి సందర్భంగా జై కిసాన్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యలమాటి సత్యనారాయణ, గద్దె కృష్ణారావు, పద్మనాభ శాస్త్రి, వీరవల్లి శేషమని, షేక్ వెంకటేశ్వర్లు, వై సూర్యనారాయణ, పంతగాని రాజారత్నం, ఆచంట రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని 13, 23వ వార్డుల్లో శనివారం జగనన్న మా భవిష్యత్, నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పిపిఎన్.చంద్రరావు, లోకారపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఐసీడీఎస్ రీజియన్ చైర్పర్సన్ వందనపు సాయిబాలపద్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



కామవరపుకోట, ఏప్రిల్ –8, ప్రభాతవార్త.: కామవరపుకోట శివారు యానాదుల కాలనీలో కొప్పిశెట్టి సత్యవతి అనే మహిళకు చెందిన తాటా కిల్లు అగ్ని ప్రమాదాన్ని గురై పూర్తిగా దగ్ధమైంది. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సొంగ రోషన్ కుమార్ శనివారం అగ్ని ప్రమాద బాధితులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, పరస శ్రీను, డాన్ దివాకర్, దొడ్డాకుల గంగాధరరావు, గంటా గోపి, మల్లెల్లి కాంతారావు, ముసునూరు వెంకటేశ్వరరావు,నాగరాజు, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నాం....



భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త : భీమవరం నియోజకవర్గంలో రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి శాఖ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు రోడ్లను నిర్మించడం జరిగిందని అన్నారు. అదే మాదిరిగా కొన్ని రోడ్లకు మరమ్మత్తుల పనులు కూడా చేపట్టి పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. తాజాగా ఎల్ వి ఎన్ పురం రోడ్డు మరమ్మతులకు రూ నలభై లక్షలు, యమునా పల్లి నుండి శృంగ వృక్షం రోడ్డు వరకు మరమ్మత్తుల నిమిత్తం 30 లక్షలు, దెయ్యాల తిప్పనుండి నాగిడిపాలెం రోడ్డు మరమ్మతులకు 16 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ ఇ జీవి భాస్కరరావు, ఈఈ లోకేశ్వరరావు, డిఇ రామరాజు, జె ఇ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# నారాయణమూర్తికి సన్మానం



ఉంగుటూరు (నిడమర్రు), ఏప్రియల్ 8, ప్రభాతవార్త : బీజేపీ సామాజిక వారోత్సవాల్లో భాగంగా శనివారం ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన వెంపరాల నారాయణమూర్తి దంపతులను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీరాణి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణమూర్తి అనేక సేవా కార్యక్రమాలు స్వయంగాను, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. ఆయన సేవలను మరువలేనివని, ఎందరికో ఆయన ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మందలపర్రులో జగనన్న మా భవిష్యత్



నిడమర్రు, ఏప్రియల్ 8, ప్రభాతవార్త : మండలంలోని మందలపర్రు గ్రామంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వలంటీర్ మురమళ్ళ గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు సెల్ఫోన్లకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తి చెంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు భట్రాజు బాసు, ఇందుకూరి సూర్యనారాయణరాజు, దెందుకూరి శ్రీరామకృష్ణంరాజు, రుద్రరాజు పార్థసారధి పాల్గొన్నారు.

# యర్రా నారాయణస్వామికి నివాళి



నిడమర్రు, ఏప్రియల్ 8, ప్రభాతవార్త : రాజ్యసభ మాజీ మంత్రి దివంగత యర్రా నారాయణస్వామికి భీమవరం, ఉంగుటూరు ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, పుప్పాల శ్రీనివాసరావులు నివాళు లర్పించారు. ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో జరిగిన సంతాప సభలో వారు పాల్గొన్నారు. నారాయణస్వామి చేసిన సేవలను వారు కొనియాడారు.

# సీఎం జగన్ కొవ్వూరు పర్యటన విజయవంతం చేయాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఈ నెల 14వ తేదిన కొవ్వూరు నియోజకవర్గంలో జరిపే పర్యటనను అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం జగన్ పర్యటన సందర్భంగా శనివారం కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి వనిత మాట్లాడుతూ ఏప్రియల్ 14న రాష్ట్రానికి, దేశానికి ఒక పండుగ అయితే కొవ్వూరు నియోజకవర్గానికి రెండు పండుగలన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి రోజున సీఎం హోదాలో జగన్మోహన్రెడ్డి ఈనియోజకవర్గంలో పర్యటించడం ఆనందదాయకమన్నారు. 14న ఉదయం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా నాయకులందరూ బాధ్యత తీసుకొని నిర్వహణ, ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. వైసీపీ ముఖ్య నాయకులకు మంత్రి వనిత తగు సూచనలు, సలహాలు చేశారు.

# పాదుకా పట్టాభిషేకం ఘట్టాలపై హరికథ సప్తాహం



భీమవరం ఏప్రిల్ 8 ప్రభాతవార్త : భీమవరం త్యాగరాజ భవనంలో చెరుకువాడ సోదరుల నిర్వహణలో హరికథ సప్తాహ మహోత్సవాలలో భాగంగా మూడో రోజు శనివారం పాదుకా పట్టాభిషేకం హరికథ భాగవతరాణి మోగిలిచర్ల నాగమణి (తెనాలి) అద్భుతంగా తన కదా గానంతో శ్రోతులను మైమరపించారు. శ్రీరాముని పట్టాభిషేకం కోసం దశరద మహారాజు సన్నాహాలు చేయడం – కైకేయి గతంలో దశరథ మహారాజుని రెండు వరాలు కోరినవి ఇప్పుడు కోరడం .. ఒకటి భరతునికి రాజ్య పట్టాభిషేకం – శ్రీరామునికి 14 ఏళ్ళ అరణ్య వాసం చేయాలని కోరడం .. దశరథుడు ఆశ్చర్యపోవడం .. పితృవాక్ ను అమలు చేయడమే నా ధర్మమని శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతంగా అరణ్యానికి బయలుదేరడం ..భరతుడు రాముని వద్దకు వెళ్ళడం శ్రీరాముని పధుకాలు తీసుకుని వెళ్ళమని కోరడం .. వంటి ఘట్టాలతో నాగమణి తన హావా భావ నాట్య సంగీతలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. సహా వాయిద్యాలుగా ఎం నాగదరుడు (తెనాలి), మృధంగంతో శ్రీదక్షిణ మూర్తి( విజయవాడ) వయోలిన్ తో సహకరించారు. ఈ కార్యక్రమానికి డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ స్వర్గీయ యు రంగరాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు యు అనిల్ సహకారంతో నిర్వహించామని చెరుకువాడ సోదరులు తెలిపారు. ఎఎస్పీ రవికుమార్ జ్యోతి ప్రజ్వలన చేయగా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముగ్గళ్ళ రమణారావు కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిడి నారాయణరావు, యర్రంశెట్టి హరినాథ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నందమూరి రాజేష్, నీలాతీ పోతయ్య, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## టీడీపీ కార్యాలయంలో యర్రా కు శ్రద్ధాంజలి

అత్తిలి – ప్రభాత వార్త : మాజీ మంత్రి , రాజ్యసభ మాజీ సభ్యుడు యర్రా నారాయణస్వామి కి అత్తిలి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించారు .ఏఎంసీ మాజీ అధ్యక్షులు దాసం బాబ్జి , పోలిశెట్టి చంటి యర్రా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .అనంతరం పేదలకు అన్నదానం జరిపారు .టీడీపీ మండల అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , పూతినీడి శ్రీనివాస్ బోడపాటి సూర్యచంద్రరావు చేకూరి రవి , మన్యం దానయ్య తదితరులు పాల్గొన్నారు .

## వరాల వెంకన్న కు విశేష అర్చనలు

అత్తిలి –ప్రభాత వార్త : అత్తిలి మండలం ఈడూరు గ్రామంలో గల వరాల వెంకన్న స్వామి వారి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష అర్చనలు జరిపారు .స్వామివారికి సుప్రభాత సేవ , తోమాల సేవ తో పాటు అభిషేకాలు నిర్వహించారు .జిల్లా నలుమూలలనుండి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు .ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదానం జరిపారు .అత్తిలి బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో విశేష అర్చనలు జరిపారు .ఆలయ అర్చకులు వాడవల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు .

## మంత్రి కారుమూరి సంతాపం

అత్తిలి – ప్రభాత వార్త : జిల్లా పరిషత్తు కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ హబిబుద్దీన్ సోదరులు మహ్మద్ నజీముద్దీన్ హఠాన్మరణం చెందటం తో వారి కుటుంబాన్ని రాష్ట్ర పౌరసరఫరాల, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పరామర్శించారు. రంభ సూరిబాబు , కంకటాల సతీష్ , నందం తాతయ్య , గంటా నాగరాజు పైబోయిన సత్యనారాయణ , మంగెన సూర్య , మద్దాల శ్రీనివాస్, దిరిశాల నాగబాబు , అల్లాఉద్దీన్ , భరణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

అత్తిలి – ప్రభాత వార్త : కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్తిలి మాజీ మండల అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దాల నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా కారుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆహారం అందించారు. మద్దాల కుమారులు మద్దాల బాపిరాజు , మద్దాల శ్రీనివాస్, మద్దాల రత్న కుమార్ తమ తండ్రి జ్ఞాపకార్ధంగా పేదలకు ఆహారం అందించినందుకు ఫౌండేషన్ చైర్మన్ కారుమంచి యోహాన్ కృతజ్ఞతలు తెలిపారు .

## టెన్త్ పరీక్షలు మూడవరోజు ప్రశాంతం

అత్తిలి – ప్రభాత వార్త : టెన్త్ పరీక్షలలో 3 వ రోజు అత్తిలి మండలంలో 493 మందికి 487 మంది హాజరయ్యారు .ఇరగవరం మండలంలో 442 మందికి 428 మంది పరీక్ష రాసారు .తణుకు మండలంలో 2269 మందికి 2260 మంది పరీక్ష రాసారు . మూడు మండలాల్లోనూ 29 మంది హాజరు కాలేదని అధికారులు తెలిపారు .

# మద్దాల కు నివాళులు అర్పించిన మంత్రి నాగేశ్వరరావు



అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి పట్టణ ప్రముఖులు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దాల నాగేశ్వరరావు వర్ధంతి సందర్భంగా కెనాల్ రోడ్డు నందు గల ఆయన విగ్రహానికి రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ మద్దాల తన అభివృద్ధి కోసం ఎంతో పరితపించేవారని మంత్రి నాగేశ్వరరావు స్లాఘించారు .ఏఎంసీ చైర్మన్ భరణిప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ మద్దాల శ్రీనివాస్ , బాపిరాజు,రత్న కుమార్ , పైబోయిన సత్యనారాయణ , కందుల సత్యనారాయణ , ఆకుల చినబాబు మద్దాల వెంకటేశ్వరరావు , కూనపరెడ్డి జయరాజు , కంకటాల సతీష్ తదితరులు పాల్గొన్నారు .

## ట్రెడిషనల్ మెడిసిన్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన డాక్టర్ రమేష్



దేవరపల్లి ఏప్రియల్ 8 (ప్రభాతవార్త): వరల్డ్ హెల్త్ డే సందర్భంగా శుక్రవారం హైదరాబాదులో జరిగిన పబ్లిక్ హెల్త్ కేర్ కౌన్సిల్ అవార్డుల ప్రధానోత్సవం లో దేవరపల్లి మండల%శీ% బంధపురం గ్రామానికి చెందిన డాక్టర్ఈతకోట రమేష్ కు సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ దేషా ప్రియా యస్.విజిటింగ్, డాక్టర్ పిఎస్. సాగర్, డాక్టర్ వి. ప్రకాష్ రావు ల చేతుల మీదుగా ట్రెడిషనల్ మెడిసిన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నట్లు శనివారం ఆయన తెలిపారు.

## పారిజాతగిరిలో విశేష పూజలు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం తెల్లవారు జామున సుప్రభాత సేవ, ఆరాధ, తోమాల సేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి శృంగవృక్షం నుంచి మహిళలు, భక్తులు వందలాది మంది కాలినడకన తరలివచ్చారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద వితరణ చేశారు. పోల్నాటి సత్యనారాయణ – అమ్మోరమ్మ కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో అన్నప్రసాద వినియోగం చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కంది బాలకృష్ణారెడ్డి, రెడ్డి రంగప్రసాద్, వాసవి సాయినగేష్ తదితరులు పాల్గొన్నారని ఆలయ ఈవో మానికల రాంబాబు తెలిపారు.

## విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసన

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో లక్కవరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఈ నెల 10వ తేదిన నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, మండల తెలుగు రైతు అధ్యక్షుడు ఎలికే ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, సర్పంచ్లు, ఎమ్పీటీసీలు, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ విభాగాల వారు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పద్మభూషణ్ చిన్నజియ్యర్ స్వామికి అభినందనలు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : చినజీయర్ స్వామి వారికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం లభించిన సందర్భంగా స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో సేవా సంస్థలు ఆలయ అర్చకులు నల్లూరి రవికుమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహించేలా శ్రీవేంకటేశ్వరుని అనుగ్రహం చినజీయర్ స్వామివారికి పరిపూర్ణంగా లభించాలని కోరుతూ ఈ పూజలు జరిగాయి. వికాసర తరంగిణి అధ్యక్షురాలు కొల్లూరు శ్యామలాంబ, సభ్యులు శ్రీరామ్మూర్తి, అనంతలక్ష్మి, నరపనేని తులసి తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు.

## మాజీ మంత్రి యర్రా కు తణుకు టీడీపీ నాయకులు సంతాపం

తణుకు – ప్రభాత వార్త :తెలుగుదేశం పార్టీ తణుకు పట్టణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి వర్యులు యర్రా నారాయణ స్వామి గారి మృతిపట్ల సంతాపసభ పూలమాలలు వేసి నివాళులర్పించిన తణుకు పట్టణ నాయకులు కార్యకర్తలు పోలవరం ప్రాజెక్టు సాధన సమితి కన్వీనర్, మాజీ మంత్రి , జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు, యర్రా నారాయణస్వామి మృతి కి తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సంతపసభ నిర్వహించారు. య ర్రా చిత్రపటానికి తణుకు పట్టణ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు బసవరామకృష్ణ, తణుకు టౌన్ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓమ్మి రాంబాబు, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సురాసాహెబ్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తోట నాగేంద్ర, 7 వర్డ్ ఇంచార్జ్ వల్లూరు గంగయ్య, 21వ వార్డు నాయకులు చింతలపూడి నరసింహారావు, జిల్లా వికలాంగుల అధ్యక్షులు తేతలి సాయి, 28వ వార్డు అధ్యక్షులు తడాల వెంకటేష్, టౌన్ కార్యదర్శి సప్ప వీర రాఘవులు, 4వార్డ్ ఇంచార్జ్ జక్కంశెట్టి వెంకటేష్, పట్టణ పార్టీ కోశాధికారి గమని రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త ల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

తణుకు – ప్రభాత వార్త :అత్తిలి మండలం బల్లిపాడు , ఇరగవరం మండలం కె.ఇలింద్రపర్రు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఅత్తిలి మండల నాయకులు బల్లిపాడు, కె.ఇలింద్రపర్రు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతులు మృదువుగా.. ఇలా !

మనం రోజూ నీటితో చేసే వివిధ పనుల కారణంగా చేతులు తేమను కోల్పోయి పొడిబారిపోతాయి. నిర్జీవంగా మారిపోతాయి. మరి దీనికి పరిష్కారం..? ఇంట్లోనే లభించే కొన్ని పదార్థాలే అంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం..



- ఆలివ్ ఆయిల్, చక్కెరలతో తయారు చేసిన స్క్రబ్ పొడిబారిన చేతులను కోమలంగా మార్చడంలో సహకరిస్తుంది. ఇందుకోసం అరకప్పు చక్కెరలో టేబుల్‌స్పూన్ ఆలివ్ నూనె వేసుకొని బాగా కలుపుకోవాలి. అవసరమైతే ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా వేసుకోవచ్చు. ఇప్పుడు ఈ మిశ్రమం కొద్దిగా తీసుకొని దాన్ని చేతులపై రాసుకొని రెండు నిమిషాల పాటు మృదువుగా మర్దన చేయాలి. ఆపై గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఇలా రోజూ చేయడం వల్ల కొన్ని రోజుల్లోనే పొడిబారిన చేతులు తిరిగి కోమలంగా మారతాయి.



- నిమ్మకాయను రెండు ముక్కలుగా కట్ చేయాలి. ఈ ముక్కల్ని చక్కెర పొడిలో అద్దుతూ చేతులు, మణికట్టుపై ఇరవై నిమిషాలపాటు మృదువుగా రుద్దుకోవాలి. ఆపై చల్లటి నీటితో కడిగేసుకోవాలి. పాదాలు పొడిబారినా ఈ చిట్కా ఉపయోగించవచ్చు. అయితే ముఖానికి మాత్రం దీన్ని ఉపయోగించవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే సున్నితంగా ఉండే ముఖ చర్మంపై నిమ్మకాయను నేరుగా అప్లై చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఎక్కువంటున్నారు.
- కలబంద గుజ్జు సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీన్ని చేతులకు రాసుకొని ఇరవై నిమిషాల పాటు ఉంచుకొని కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చేతులు పొడిబారడం తగ్గుతుంది.
- పొడిబారిన చేతుల్ని కోమలంగా మార్చే సుగుణాలు తేనెలో పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి రోజూ కొద్ది తేనె తీసుకొని చేతులకు రాసుకోవాలి. ఇలా అరగంట పాటు ఉంచుకొని ఆపైగోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం ఉంటుంది.



- పొడిబారిన చేతులకు తేమను తిరిగి అందించడంలో కోడిగుడ్డులోని పచ్చసొన బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ముందుగా గుడ్డులోని పచ్చసొనను ఒక బౌల్‌లోకి తీసుకొని అది మిశ్రమంగా మారేంత వరకు బాగా కలుపుకోవాలి. ఇప్పుడు దీన్ని చేతులకు, మణికట్టుపై పట్టించి అరగంట పాటు అలాగే ఉంచుకోవాలి. ఆపై సబ్బు, చల్లట నీటితో కడిగేసుకుంటే గుడ్డ వాసన రాకుండా ఉంటుంది. ఇలా తరచూ చేయడం వల్ల చేతులు కోమలంగా మారతాయి.

**పడుకునే ముందు ఇలా...** రోజంతా ఇంటి పనులతో, వృత్తి ఉద్యోగాల రీత్యా తీరిక దొరకని వారు పొడిబారిన చేతులకు రాత్రుళ్లు కూడా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. ఇందుకోసం రాత్రి పడుకునే ముందు కాస్త కొబ్బరి నూనె లేదా బాదం నూను చేతులకు రాసుకుని బాగా మర్దనా చేసుకోవాలి. ఫలితంగా నూనె చర్మంలోకి బాగా ఇంకి.. పొడిబారిన చర్మాన్ని తిరిగి రిపేర్ చేస్తుంది. తేమగా,కోమలంగా మార్చుతుంది. ❑

## చెలీ చిట్కా



వంటగదిలోని వాసనలు బయటకు వెళ్లకుండా ఉంటే.. గదిలో అక్కడక్కడా సున్నపు పొడిని ఉంచండి. వాసనలన్నింటిని సున్నం గ్రహించి వేస్తుంది. ❑

# అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థలో మనవాళ్లు !

ఆడవాళ్లకు ఆర్థిక విషయాల్లో అవగాహన అంతంత మాత్రమే అని చాలామంది భావన.. అలాంటివారి మాటలకు అడ్డుకట్ట వేస్తూ, ఆంక్షల అడ్డుగోడల్నీ, లింగ, వర్ణ వ్యత్యాసాల్నీ దాటుకుంటూ.. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థలో అగ్రతాంబూలం అందుకున్నారు ఓ వందమంది మహిళలు. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాను వాల్‌స్ట్రీట్ జర్నల్ అనుబంధ సంస్థ బ్యారన్ ప్రకటించింది. వారిలో ఐదుగురు భారత సంతతి వారు కావడం గర్వకారణం.

### అమ్మ మాటే పాఠంగా.. రూపరల్ జె బన్సాలీ...



ముంబయికి చెందిన రూరల్ తండ్రి స్టాక్ బ్రోకర్ కావడంతో సహజంగానే ఆర్థిక అంశాలపై ఇష్టం ఏర్పడిందామెకు. అయితే, 1970లో మార్కెట్ అస్థిరత.. స్టాక్ నష్టాలు ఆ కుటుంబాన్ని దెబ్బతీశాయి. ఆ సమయంలో 'ఆర్థిక స్థిరత్వం సాధిస్తేనే సంతోషంగా ఉండగల'మని తల్లి చెప్పిన మాటలు రూపల్‌పై ప్రభావం చూపించాయి. దాంతో కాలేజీకి వెళ్తూనే ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, స్టాక్ బ్రోకింగ్ వంటి అంశాల్లో అప్రెంటిస్‌గా పనిచేశారు. ఇండియాలో బ్యాంకింగ్, కామర్స్‌ల్లో మాస్టర్స్ చేశారు రూపల్. ఆపై రోటరీ ఫౌండేషన్ ఫండింగ్‌తో అమెరికా వెళ్లి ఫైనాన్స్‌లో ఎంబిఎ చేశారు. చదువు పూర్తయినా అప్పటి గల్ఫ్‌యుద్ధ సంక్షోభం, స్టాక్ మార్కెట్ ఒత్తిడి వంటివి ఉద్యోగ వేటను క్లిష్టతరం చేయడంతో పెట్టుబడుల రంగంలోకి అడుగు పెట్టారామె. ప్రస్తుతం ఏరియల్ ఇన్వెస్ట్‌మెంట్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌గా, పోర్టు ఫోలియా మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సంక్షోభ సమయాల్లో ఖాతాదారులను సురక్షిత మార్గాల వైపు మళ్లించడమే తన విజయానికి కారణం అంటారు రూపల్.

### ఇరవైనాలుగేళ్ల అనుభవం.. అను అయ్యంగార్ ..



ప్రపంచ అగ్రశ్రేణి పెట్టుబడుల బ్యాంకుల్లో ఒకటైన జెపి మోర్గాన్ ఛేజ్‌లో విలీనాలూ, కొనుగోళ్ల విభాగానికి అంతర్జాతీయ అధిపతి అను. ఈ సంస్థలో ఇరవై నాలుగేళ్ల అనుభవం క్లిష్టమైన మార్కెట్ నాడిని పట్టుకోవడంలోనూ, తన క్లయింట్‌లకు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించడంలోనూ ఆవిడను మేటిగా నిలబెట్టాయి. స్వస్థలం కేరళ. తండ్రి సివిల్ సర్వెంట్ తల్లి టీచర్. చదువు నిమిత్తం అమెరికాలో అడుగుపెట్టిన అను జాత్యాహంకారాన్నీ, లింగ, వర్ణ వివక్షనూ అడుగడుగునా ఎదుర్కొన్నారు. తన ప్రతిభతో వాటిని దాటి ఎమ్ అండ్ ఎ విభాగంలోని సుమారు రూ.50వేల కోట్ల విలువైన లావాదేవీలను సమర్థంగా నిర్వహిస్తున్నారు.

### ఆర్కిటెక్ట్ అవ్వాలనుకొని .... సోనాల్ దేశాయ్



ఆర్కిటెక్ట్ కావాలనుకుని ఆర్థికవేత్త అయ్యారు సోనాల్. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బిఎ ఎకనామిక్స్, అమెరికాలోని నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్‌డి పూర్తి చేశారు. పిట్స్‌బర్గ్ విశ్వ విద్యాయలంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కెరియర్‌ని ప్రారంభించి.. అంతర్జాతీయ ద్రవ్యనిధి, డ్రెస్నర్ క్లీన్‌వోర్ట్ వాసర్ స్టెయిన్, థేమ్స్ రివర్ క్యాపిటల్‌లోనూ కొన్నాళ్లు పనిచేశారు. 2009లో ఈ సంస్థ గ్లోబర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌కు ముఖ్య పెట్టుబడుల అధికారిగా నియమితులయ్యారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగానూ రికార్డు సాధించారు. ప్రస్తుతం సోనాల్ నిర్వహణలో రూ.13వేల కోట్ల విలువైన ఆస్తులున్నాయి. ఫ్రాంక్లిన్ మున్సిపల్, కార్పొరేట్ క్రెడిట్, ఫ్లోటింగ్ రేట్, మల్టీసెక్టార్, గ్లోబల్ (ఎమర్జింగ్ మార్కెట్‌లతో సహా), మనీ మార్కెట్ ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ టీమ్‌ల బాధ్యత డాక్టర్ సోనాల్‌దే. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అడ్జస్ట్‌మెంట్‌లపై ప్రత్యేకంగా పనిచేసిన ఆమె, విధానాల రూపకల్పన, సంక్లిష్టతను అర్థం చేసుకుని కొత్త ప్రణాళికలు తయారు చేయడంలో సిద్ధహస్తురాలు.

### ఆటకు దూరమై.... మీనా లక్డావాలా ఫ్లిన్ ...



ఒకప్పుడు మీనా ఒలింపిక్స్ పోటీలకు సిద్ధ పడ్డ జిమ్నాస్ట్. మోకాలి గాయం కారణంగా ఆటకు దూరమైన ఆమెను ఆర్థిక రంగం ఆకర్షించింది. జార్జ్ వాషింగ్టన్ విశ్వ విద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో పట్టా అందుకున్న.. మీనా బిల్లింగ్స్ రామ్‌సే గ్రూప్‌లో ఇంటర్న్‌షిప్ చేశారు. తర్వాత జెపి మోర్గాన్ ఛేజ్‌లో పనిచేశాక గోల్డ్‌మన్ శాక్స్‌కు మారారామె. అప్పటి నుంచి గ్లోబల్ ఇన్‌క్లూజన్ డైవర్సిటీ కమిటీకి కో చైర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గ్లోబల్ ప్రైవేట్ వెల్త్ మేనేజ్‌మెంట్‌కి కో–హెడ్ కూడా.

### తమిళ అమ్మాయి ... సవితా సుబ్రమణియన్

తమిళనాడుకు చెందిన సవిత కుటుంబం అమెరికాలో స్థిరపడింది. కొలంబియా యూనివర్సిటీ నుంచి ఎంబిఎ చేసిన ఆమె 2001లో మెరిల్‌లించ్‌లో చేరారు. అంతకుముందు కొన్నాళ్లు శాన్‌ఫ్రాన్సిస్కోకి చెందిన స్కడ్డర్ కెంపర్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కి విశ్లేషకురాలుగానూ పనిచేశారు. ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్‌లో యూఎస్ ఈక్విటీ అండ్ క్వాంటిటేటివ్ స్ట్రాటజీ హెడ్‌గా, ఎన్విరాన్‌మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్ (ఇఎస్‌జి) ఎండిగా పనిచేస్తున్నారు. ఈక్విటీలపై యూఎస్ విభాగాల వారీగా కేటాయింపులను సిఫార్సు చేయడం ఎస్‌అండ్‌పి–500, ఇతర ప్రధాన సూచీలకు అంచనాలను నిర్ణయించడం చేస్తారు. ❑



# మజ్జిగ పులుసు రుచులు

ఎండాకాలం అంటే చల్లని మజ్జిగే గుర్తుకొస్తుంది! ఈ మజ్జిగతో కమ్మని కూరలు కూడా చేసుకోవచ్చు. శరీరానికి చల్లదనాన్ని.. పోషకాలని అందించే ఆ కూరలేంటో తెలుసుకుందాం..

## సొర కాయ చల్ల పులుసు....



**కావాల్సినవి :** లేత సొరకాయ ముక్కలు – పావు కప్పు, మునక్కాడ ముక్కలు–మూడు, ఉల్లిపాయ–1, పసుపు– కొద్దిగా, పెరుగు–రెండు కప్పులు, నీళ్లు–కప్పు, కొబ్బరి కోరు–రెండు చెంచాలు, పచ్చి మిర్చి–మూడు, కొత్తిమీర తురుము–రెండు, చెంచాలు, ఆవాలు– పావు చెంచా, మెంతులు– పావుచెంచా, జీలకర్ర–అరచెంచా, కరివేపాకురెబ్బ, ఎండుమిరి –2, నూనె–అరచెంచా.

**తయారీ :** కొబ్బరి, పచ్చిమిర్చి, కొత్తిమీర వీటిని మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. పెరుగుని ఉండల్లేకుండా చిలికి పెట్టుకుని ఇందులో కొబ్బరి పేస్ట్ కలపాలి. సొరకాయ, మునక్కాడ ముక్కల్ని పది నిమిషాలపాటు ఉడికించుకోవాలి. స్టౌపై కడాయిపెట్టి నూనె పోసి వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఎండుమిర్చి, కరివేపాకు, పసుపు వేసి వేయించుకోవాలి. ఉల్లిపాయముక్కలు కూడా వేసి ఎర్రగా అయ్యేంతవరకూ వేగనివ్వాలి. తర్వాత ఉడిఆకించిన సొరకాయ ముక్కల్ని కలపాలి. అవన్నీ బాగా కలిపాక స్టౌ కట్టేసి కొద్దిగా వేడి చల్లారనిచ్చి చిలికిన పెరుగుని ఇందులో కలిపి మూత పెట్టేయాలి. ఓ ఐదు నిమిషాలకు ఆ వేడికి చక్కని సొరకాయ చల్ల పులుసు సిద్ధమవుతోంది.

## బెండకాయ సెనగపిండితో..

**కావాల్సినవి :** బెండకాయలు–ఆరు, వంకాయ–1, ఉల్లిపాయ–1, బంగాళాదుంప–1, సొరకాయ ముక్కలు –పావు కప్పు, క్యారెట్–1, చిక్కటి మజ్జిగ–3 , కప్పులు, సెనగపిండి–4 చెంచాలు, పసుపు–పావు చెంచా, ఉప్పు–తగినంత, పచ్చిమిర్చి పేస్ట్ చెంచా, నూనె–నాలుగు చెంచాలు.

**తయారీ :** స్టౌ వెలిగించి కడాయి పెట్టి నూనె పోసుకుని వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసుకుని చిటపటలాడనివ్వాలి. ఆ తర్వాత ఉల్లిపాయముక్కలు వేసి వేగాక..కాయగూర ముక్కలు, పిచ్చిమిర్చి పేస్ట్ వేసి వేయించి కాసిని నీళ్లు పోసి మెత్తగా అయ్యేంతవరకూ ఉడకనివ్వాలి. చిలికి పెట్టుకున్న పెరుగులో సెనగపిండి వేసి ఉండల్లేకుండా కలపాలి. ఈ పెరుగుని కాయగూరల్లో వేసి ఉడికించుకోవాలి. అన్నం, జొన్నరొట్టె, చపాతీల్లోకి బాగుంటుందీ కూర.



## ఆంధ్ర మజ్జిగ పులుసు..

**కావాల్సినవి :** పెరుగు–రెండు కప్పులు, ఉప్పు–తగినంత, నీళ్లు–రెండు కప్పులు, నెయ్యి–చెంచా, మినపప్పు–అరచెంచా, సెనగపప్పు–అరచెంచా, జీలకర్ర–అరచెంచా, మెంతులు, పావుచెంచా, ఎండుమిర్చి–1, కరివేపాకు–రెబ్బ, వెల్లుల్లి–రెండు, అల్లం చిన్నముక్క, పచ్చిమిర్చి–రెండు, ఉల్లిపాయ–1, పసుపు–పావుచెంచా.

**తయారీ :** పెరుగులో తగినంత ఉప్పు, నీళ్లు వేసి చిలికి పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి పాన్ పెట్టుకుని అందులో నెయ్యి వేసి ఆవాలు, మినపప్పు, సెనగపప్పు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు తాలింపుతో వేసుకోవాలి. ఇందులోని వెల్లుల్లి, అల్లం ముక్కలు, పచ్చిమిర్చి ఉల్లిపాయ ముక్కలు కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేగనిచ్చి చివరిగా పసుపు వేసి దింపేయాలి. చల్లారాక చిలికి పెట్టుకున్న మజ్జిగ కూడా వేసి కలిపితే రుచకరమైన ఆంధ్రా స్టైల్ మజ్జిగ పులుసు సిద్ధం.



## తోటకూరతో..

**కావాల్సినవి :** తోటకూర కట్టలు–2, పెరుగు– అర లీటరు, నీళ్లు–పావు లీటర్లు, పచ్చిమర్చి–మూడు, కరివేపాకు– రెబ్బ, ఉప్పు–తగినంత, అల్లం–చిన్నముక్క–వెల్లులి–5, రెబ్బలు, ఆవాలు–చెంచా, జీలకర్ర–చెంచా, మెంతులు– అర చెంచా, సెనగపప్పు–చెంచా, మినపప్పు–చెంచా, ఎండుమిర్చి–రెండు, పసుపు–పావుచెంచా, నూనె– 2 చెంచాలు.



**తయారీ :** అల్లం, వెల్లుల్లిని కచ్చాపచ్చాగా దంచి పెట్టుకోవాలి. కడాయిలో నూనె వేడి చేసి అందులో మెంతులు, ఆవాలు, జీలకర్ర, మినపప్పు, సెనగపప్పు, ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించుకోవాలి. తరువాత తోటకూర తరుగు, పసుపు, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి 3–4 నిమిషాల పాటు పచ్చి వాసన పోయేలా వేయించుకోవాలి. కాసిని నీళ్ళు పోసి మూత పెట్టి సన్నమంట మీద పొడిగా అయ్యేదాకా పూర్తిగా మగ్గనిచ్చి దింపేయాలి. పెరుగుని బాగా చిలికి తగినన్ని నీళ్ళు, ఉప్పు వేసి అందులో చల్లార్చుకున్న తోటకూర వేసి కలిపితే కూర రెడీ.

## మెంతి మజ్జిగ ....

**కావాల్సినవి :** పెరుగు–కప్పు, నీళ్లు–అరకప్పు, తాలింపు కోసం: నూనె–చెంచా, మినపప్పు–అరచెంచా, ఆవాలు– అరచెంచా, జీలకర్ర–చెంచా, మెంతులు–అరచెంచా, వాము–అరచెంచా, ఎండుమిర్చి–రెండు, కరివేపాకు–రెబ్బ, ఉప్పు–రుచికి తగినంత.



**తయారీ :** పెరుగని ఉండల్లేకుండా చిలికి పెట్టుకోవాలి. దీనికి తగినన్ని నీళ్లు, ఉప్పు కలపాలి. స్టౌ వెలిగించి, ఒక పాత్రలో కొద్దిగా నూనె పోసుకుని వేడెక్కాక ఆవాలు వేసి చిటపటలానివ్వాలి. మినపప్పు వేసి రంగు మారేంతవరకూ ఆగాలి. ఆ తర్వాత వాము, జీలకర్ర, మెంతి గింజలు వేసి కాసేపు వేయించుకోవాలి. ఆ తర్వాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి స్టౌ కట్టేయాలి. తాలింపు చల్లారాక పెరుగు కలిపితే మెంతి మజ్జిగ. ❑


# ఆ రోజు రావొద్దంటే..

కొన్ని పెద్ద సంస్థలు సైతం ఉద్యోగులను పక్కన పెట్టేస్తున్నాయి. ఆర్థికమాంద్యం భయంతో జీతాలు తగ్గించడం, పని రోజుల్లో కోత విధించడం చేస్తున్నాయి. లే ఆఫ్ భయం మీకూ ఉందా? అవి మీ వరకూ రావొద్దంటే కొన్నింటిపై దృష్టి పెట్టమటున్నారు నిపుణులు.

**విలువ పెంచుకోండి..** వీళ్లు లేకపోయినా పని నడుస్తుంది. అన్నప్పుడే సమస్య మీ ప్రాధాన్యం పైవాళ్లకు తెలిసేలా చేయండి. అయితే కేవలం అబద్దాలతో, మీ గొప్పలు చెప్పడం ద్వారా ఒప్పించలేరు. పని చేస్తూ దాన్ని వ్యక్తీకరించండి. తోటివారితో స్నేహంగా ఉండటం, వాళ్లు మీ మీద ఆధారపడేలా చేయడం కూడా మీ విలువను పెంచేవే. సాధారణంగానే మనలో ఈ గుణం ఉంటుంది. అయితే కొందరితోనే స్నేహం చేస్తోంటే మాత్రం అది బయట పడదు. అందరికీ సాయపడాలి.

**ఎక్కువ లాభం..** ఇలాంటి సమయంలో తక్కువ వనరులు, ఎక్కువ లాభం గురించే ఆలోచిస్తాయి సంస్థలు. దాన్ని సాధించగలవారికే ఓటేస్తాయి. కాబట్టి, సంస్థకు ఏ ప్రయోజనకరమైన వాటివైపే మీ ఆలోచనలు ఉండాలి. చేతల్లోనూ వాటిని చూపించాలి.

**సమాధానం చెప్పగలిగితే..** ఉదాహరణకు అకస్మాత్తుగా మీటింగ్ పెట్టారు. మీరు సాధించినవి లేదా ఈ నెలలో,



వారంలో చేసినవి చెప్పండి. అని అడిగారనుకోండి. ఏం చెబుతారు? రోజూ వచ్చి పనిచేశాం అని చెప్పినంతలో సరిపోదు కదా! సాక్ష్యం కనిపించాలి కూడా! సమయం గడిపి వెళ్లడానికి, నాణ్యమైన పనితనం చూపడానికీ తేడా ఉంటుంది. దాన్ని చూపించినప్పుడే 'మీరు ముఖ్యం' అన్న భావన కలిగించగలుగుతారు. ఈ విషయంగా అవసరమైతే మిమ్మల్ని మీరు మలచుకోండి.

**ఆ అవసరం ఉండొద్దు..** ముల్లు గర్ర ఉంటేనే ఎద్దు ముందుకు అన్న చందాన ఉండొద్దు. పైవాళ్లు గమనిస్తున్నారు. అన్నప్పుడు కష్టపడటం, ఎవరూ లేరనుకున్నప్పుడు పక్కవారితో మాటలు, ఫోన్‌లో గడిపేయడం వంటివి చేస్తున్నారో.. బాధ్యత లేదనే అనుకుంటారు. ఎవరో గమనింపుతో సంబంధం లేకుండా పని చేయండి. బాధ్యత తీసుకోండి. అలాంటివారిని సంస్థలు వదులుకోవు కదా! ❑

# హ్యాపీ ఈస్టర్

'దూత ఆ స్త్రీలను చూచి మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును, ఆయన ఇక్కడ లేడు, తాను చెప్పినట్టే ఆయన లేచి యున్నాడు, రండి ప్రభువు పండుకొనిన స్థలము చూచి, త్వరగా వెళ్లి, ఆయన మృతులలోనుండి లేచియున్నాడని ఆయన శిష్యులకు తెలియజేయుడి' (మత్తయి 28:5,6). నేడు 'ఈస్టర్' పండుగ. 'గుడ్‌ఫ్రైడే' నాడు సిలువలో మరణించిన యేసుక్రీస్తు మూడవ దినం అనగా ఆదివారం సమాధిలో నుంచి లేచాడు. దీనే 'ఈస్టర్'గా క్రైస్తవులు జరుపుకుంటారు. యేసు తాను మరణించి, తిరిగి మూడవరోజున లేస్తానని, చనిపోయకముందే తన శిష్యులకు చెప్పారు. ఆయన జీవం, పునరుత్థానం కాబట్టి, మరణించి, తిరిగి పునరుత్థానమయ్యారు. 'అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను' (2 కొరంథీ 15:4,5).



యేసుక్రీస్తు లేచిన తర్వాత ఆయన శిష్యులకు మాత్రమే కాదుకానీ, ఐదువందల మందికంటే ఎక్కువగా ఒకేసారి ప్రభువు కనిపించాడు. తర్వాత పరలోకానికి ఆరోహణమయ్యాడు. ఇది సత్యం. ఈ విషయాలను విశ్వసించిన వారికి ఈస్టర్ పండుగ ఆనందాన్ని అనుభవించగలరు. లేకపోతే ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం అన్యులమాదిరిగా మన పండుగలు కూడా ఎలాంటి ప్రభావాన్ని చూపని విధంగా ఉంటాయి. శుభశుక్రవారం నాడు యేసుప్రభువు మన పాపాల కోసం మరణించాడు. మూడవ దినం అనగా ఆదివారం ఆయన మృత్యుజయుడిగా లేచాడు. దీన్నే ఈస్టర్ అని అంటారు. కాబట్టి ప్రభువు చనిపోయిన రోజును సంతాపదినంగా ఏడవడం, ఈస్టర్ రోజును ఆనందంచేందుకు ప్రభువు ఈ పనులు చేయలేదు. కాని, మనం ఆయనతో కూడా సహవాసం కలిగి ఉండాలనే ఉద్దేశంతో, నిత్యరాజ్యంలో సదా ప్రభువును స్తుతించాలనే గొప్ప సంకల్పంతో మన కోసం మరణించి, లేచాడు. దీన్ని విశ్వసించే వారందికి హ్యాపీ ఈస్టర్.

–పి.వాణిపుష్ప

అంతర్వాణి

# 'ఆయనే ఒక మహా సందేశం'

క్రీస్తు 'ఫ్రైడే' మరణించాడు. లోకానికి మేలు జరిగింది. 'గుడ్‌ఫ్రైడే' క్రీస్తు మరణాన్ని జయించి, తిరిగి మూడోరోజున లేచాడు. అదే పునరుత్థానం అయిన రోజు ఆదివారం 'ఈస్టర్' ఆధ్యాత్మిక నేపథ్యంలో గమనిస్తే..ఒక నిర్దోషిని నిర్దాక్షిణ్యంగా చంపడం అనేది తప్పుకాదా అని లోకం కోడైకూసి, సానుభూతి ప్రకటించడం అనేది సామాజిక నేపథ్యం, ఆధ్యాత్మికత, సామాజికతకు సమన్వయమై మార్గదర్శకం కాగలిగినప్పుడే ప్రభువు మరణానికి పునరుత్థానానికి ఒక ప్రయోజనం ఉంటుంది. మనిషి ఎంతగా బాధ పడినప్పటికీ అది మరణం కంటే తక్కువే. అలా అత్యధిక కష్టాన్ని అంటే మృత్యుశిక్ష అనుభవించాడు. ఇది సహజంగా వచ్చే మరణం కాదు. కావాలని కొనితెచ్చుకున్న మరణం ఇది. దీన్ని తప్పించుకునే శక్తి ఉన్నప్పటికీ, ఇష్టపడి మరణించాడు. ఇందులో అనంత మానవకోటి కోసం త్యాగం ఉంది. ప్రేమ ఉంది. తండ్రి ఆజ్ఞ పట్ల విధేయత ఉంది. పాపుల్లో మానసిక పరివర్తన తేగల విమోచన ఉంది. మనకు ఇన్ని ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగించడం కోసం మరో ప్రాణం ఇలా బలిగొన్నదా? అని సానుభూతి చెంది, అది పశ్చాత్తాపం చెంది, ఇకపై ఏ తప్పు చెయ్యకూడదు, అనే నిర్ణయానికి మానవకోటిని రప్పించడం ఇందులో కనిపించే సామాజిక ప్రయోజనం. 'నేనే మార్గం' అని అన్నాడంటే ఇదే అర్థం ప్రవర్తన గురించి చెబితే చాలదని చేసి చూపించాడు. మానవలోకానికి ఇది చెప్పడానికే అవతరించాడు. ఈ రహస్యం అర్థం అయితే క్రీస్తు అర్థమైపోతాడు.

- డా॥దేవదాసు బెర్నార్డ్ రాజు

# ఢిల్లీ కేపిటల్స్‌పై రాజస్థాన్ రాయల్స్ గెలుపు



## హ్యాట్రిక్ ఓటమి మూటగట్టుకున్న ఢిల్లీజట్టు

**గువాహాతి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ రాతమారలేదు. ఐపిఎల్ 2023లో మరో ఓటమి మూటగట్టుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తోశనివారం జరిగిన పోరులో ఢిల్లీకేపిటల్స్ 57 పరుగుల తేడాతో ఓడిపోయింది. పరాజయాలతో హ్యాట్రిక్ పూర్తిచేసింది. 200 పరుగుల భారీ లక్ష్యంతో బరి లోకి దిగిన ఢిల్లీ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 142 పరుగులుచేసింది. డేవిడ్ వార్నర్ 55 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఏడుఫోర్లు కూడా రాబట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.రాజస్థాన్ బౌలర్లలో(ట్రెంట్ బౌల్ట్ చాహల్‌లు చెరో మూడు వికె ట్లుతో మెరుపులు మెరిపించారు. అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. భారత లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీకేపిటల్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్ వేసిన బౌల్ట్ పృథ్వీషా, మనీశ్‌పాండేలను వరుసబంతుల్లో ఔట్‌చేసాడు. రైలీ రోసో 14 పరుగులతో మరోసారి విఫలం అయ్యాడు. లలిత్‌యాదవ్ 24 బంతుల్లో 38 పరుగులుచేసి ఐదు బౌండరీలు సాధించాడు. మరో ఎండ్‌లో వార్నర్ నెమ్మదిగా ఆడాడు. దాంతో అవసరమైన రన్‌రేట్ ఓవర్‌ఓవర్‌కు పెరుగుతూ వచ్చింది.

నాలుగో వికెట్‌కు వార్నర్‌తోకలిసి 64 పరుగులు జోడించిన తర్వాత లలిత్‌యాదవ్ ఔట్ అయ్యాడు. కాసేపటికే అక్షర్‌పటేల్ రెండు, రోవమన్‌పావెల్ రెండు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. వార్నర్ నిలబడ్డా మరీ నెమ్మదిగా ఆడటంతో అర్థ సెంచరీచేసాడే తప్ప జట్టును గెలిపించలేదు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 199 పరుగులుచేసింది. జోస్ బట్లర్ 51 బంతుల్లో 79 పరుగులుచేసాడు. 11 ఫోర్లు, ఒకసిక్స్‌కూడా సాధించాడు. మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ 31 బంతుల్లోనే 60 పరుగులుచేసాడు. 11ఫోర్లు ఒకసిక్స్ సాధించాడు. ఢిల్లీ బౌలర్లపై బౌండరీల వర్షంకురిపించాడు. చివరిలో షిమ్రన్ హిట్‌మెయిర్ 21 బంతుల్లో 39 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.

రాయల్స్‌లో ఓపెనర్లు జైస్వాల్‌శుభారంభంచేసాడు. ఖలీల్ అహ్మద్‌వేసిన తొలి ఓవర్‌లో జైస్వాల్ ఫోర్లు కుపి రించాడు. ఢిల్లీ కేపిటల్స్‌న్లు ఓ ఆట ఆడుకున్నాడు. రాజస్థాన్ స్కోరు బోర్డు రాకెట్‌వేగంతో దూసుకు పోయింది. తొలి వికెట్‌కు 98 పరుగులుజోడించిన తర్వాత జైస్వాల్ ఔట్ అయ్యాడు. కాసేపటికే కెప్టెన్ సంజూ శాంసన్ డకౌట్‌కాగా రియాన్‌పరాగ్ ఏడుపరుగులతో నిరాశ పరిచారు. అప్పటివరకూ నెమ్మదిగా ఆడిన జోస్ బట్లర్ జోరుపెంచి ఫోర్లు వర్షం కురిపించాడు. హెట్‌మెయిర్ కూడా రెచ్చిపోవడంతో రాయల్స్ స్కోరు పరుగులుపెట్టింది. రాజస్థాన్‌కు భారీ స్కోరు వచ్చింది.

## ఐకాన్‌స్టార్‌కు వార్నర్ వెరైటీ బర్త్‌డే విషెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంత ఇష్టమో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌నటించిన పుష్ప, అలవైకుంఠపురంలో సినిమాలను వార్నర్ బాగా ఫాలో అయ్యాడు. వైకుంఠపురం సినిమాలోని బుట్టబొమ్మ పాటకు మైదానంలో కాలుకదిపాడుకూడా. అలాగే క్రికెటర్లలో మొట్టమొదటిసారి పుష్పస్టైల్‌చూపించిందికూడా వార్నరే. వార్నర్ ఒక్కడే కాదు ఆతడి పిల్లలకు కూడా ఇష్టం. అందుకే అల్లు అర్జున్ బర్త్‌డే సందర్భంగా ఆతనికి విడియోద్వారా ఆసీస్‌స్టార్ విషెస్ పంపాడు. హ్యాపి బర్త్‌డే టు అల్లు అర్జున్ అని వార్నర్ పేర్కొనట్లుగా విడియో ఉంది. ఇక చివరిలో అయితే ఆతని చిన్నారి కూతురుకూడా హ్యాపిబర్త్‌డే టుయు పుష్ప అని విషెస్ చెప్పింది. తాముకూడా పుష్ప2 కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని వార్నర్ ఈవిడియోలో చెప్పాడు. ఈవిడియోను ఫ్యాన్స్ నెట్టింట వైరల్‌చేస్తు న్నారు. అల్లు అర్జున్‌క్రేజ్ మామూలుగా లేదనిఈ విడియో సాక్ష్యం చాలని ఫ్యాన్స్ పోస్టులు వెల్లువెత్తించారు.

## ఐపిఎల్ సీజన్లలో వార్నర్ రికార్డ్‌బ్రేక్



**గువాహాతి:** ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్ ఐపిఎల్‌లో అరుదైన మైలురాయిని చేరాడు. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల వ్యక్తిగత స్కోరువద్ద వార్నర్ ఐపిఎల్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందు కున్నాడు. 165 ఇన్నింగ్స్‌లోనే వార్నర్ ఈ ఫీట్ సాధించాడు. కోహ్లి, ధావన్‌ల రికార్డును బ్రేక్ చేసి ఐపిఎల్‌లో అతితక్కువ ఇన్నింగ్స్‌లో ఆరువేల పరుగుల మార్క్ అందుకున్న తొలి విదేశీ ఆటగాడిగానిలిచాడు.

ఇదే ఆరువేల పరుగూల మార్క్ అందుకోడానికి కోహ్లి 188 ఇన్నింగ్స్, శిఖర్‌ధావన్ 199 ఇన్నింగ్స్‌లు తీసుకున్నారు. కానీ వార్నర్‌కు మాత్రం 165 ఇన్నింగ్స్‌లోనే రికార్డు దక్కింది. ఇక ఐపిఎల్‌లో అత్యధికపరుగులచేసిన జాబితాలో వార్నర్‌మూడోస్థానంలో ఉన్నాడు. తొలిస్థానంలో కోహ్లి 6727 పరుగులు, 225 మ్యాచ్‌లతో ఉంటే శిఖర్‌ధావన్ 6370 పరుగులు 208 మ్యాచ్‌లతో రెండోస్థానంలోనిలిచాడు. ఐపిఎల్‌లో నాలుగువేలకంటే ఎక్కువ పరుగులుచేసిన బ్యాటర్లలో వార్నర్ బ్యాటింగ్ యావరేజ్‌ది బెస్ట్ అని చెప్పాలి. వార్నర్ సగటు 42.28 కాగా, స్ట్రైక్‌రేట్ 140.08గా ఉంది. ఇకస్ట్రైక్‌రేట్ పరంగా ఎబి డివిలియర్స్ 151.68, క్రిస్‌గేల్ 148.906 తర్వాత వార్నర్‌కు మాత్రమే 140 స్ట్రైక్‌రేట్ కలిగి ఉన్నట్లు తేలింది.



## ధోనీ కెప్టెన్సీపై నోడౌట్

### చికాకు రప్పించడంలో నంబర్ వన్: రాబిన్ ఊతప్ప

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్‌లో ఎంఎస్ ధోనీ నేతృత్వంలోని చెన్నై సూపర్‌కింగ్స్ ఈరోజు ముంబయి ఇండియన్స్‌తో తలపడుతోంది. గుజరాత్ టైటాన్స్‌చేతిలో ఓడిన చెన్నై లఖ్‌నవూమీద పోరాడి 12 పరుగుల తేడాతో విజయం సాధించింది తొలిమ్యాచ్‌లో విజయం అనంతరం ధోనీ కెప్టెన్సీపై టీమిండియా మాజీక్రికెటర్ వీరేంద్రసెహ్వాగ్ అసంతృప్తి వ్యక్తంచేసారు. ఇంతకుముందున్న పదునైన కెప్టెన్సీ పటిమలేదన్నాడు. అయితే సెహ్వాగ్ వ్యాఖ్యలకు విభిన్నంగా మాజీ ఆటగాడు రాబిన్ ఊతప్ప స్పందించాడు. ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై ఎలాంటి అనుమానాలు అనవసరమన్నాడు. ధోనీ ప్రత్యర్థిగా ఆడాలంటే చాలా చికాకు వస్తుందని అన్నాడు. గతంలో సిఎస్కేకుప్రత్యర్థిగా చాలా మ్యాచ్‌లు ఆడానని, నాకు ఎప్పుడూ చికాకు వచ్చేదని, ధోనీ ఆడే సమయంలో తాను ఇరిటేట్ అయ్యేవాడినని ఒక మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ బౌలింగ్‌చేస్తే ఫైన్‌లెగ్‌లో ఎవరినీ ఉంచేవాడుకాదని, ఒకే ఆఫ్‌సైడ్‌వేస్తాడు కాబటి బౌండరీ కొట్టాలని భావించేవాడినని కానీ అదే బంతికి పెవిలియన్‌కు చేరా. ఎక్కడికైతే కొట్టకూడదని బ్యాటర్లు భావిస్తారో ఆవైపే ఆడేలా చేయడం ధోనీ ప్రత్యేకత. బ్యాటర్‌మైండ్‌తో ఎంఎస్ ఆడతాడు. విభిన్నంగా ఆలోచించే అవకాశం బ్యాటర్లకు ఇవ్వడు. బౌలర్లకు ఎన్నో ఛాన్స్‌లిస్తాడని, ఎక్కడ వేయాలని వారు భావిస్తారో ముందే పసిగట్టేస్తాడని దేవదుత్ పడిక్కల్ బంతిని పైకి లేపేస్తాడు. ఆతడు ఆలాంటి షాట్లు బాగా ఆడతాడు. ఇలాంటి షాట్లనే ఆడేలా ఆతడిపై ఒత్తిడితెచ్చి మరీధోనీ తన బౌలర్లతో వికెట్ తీయి స్తాడు. దీనితో ఫైన్‌లెగ్ స్థానంనుంచి ఫీల్డర్‌ను లెగ్‌గల్లీప్లేస్‌కు తెస్తాడని ఉతప్ప అన్నాడు. గతసీజన్‌లో చెన్నైకు ఆడిన ఊతప్ప అంతకుముందు రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు,ముంబయి ఇండియన్స్‌కు కూడా ఆడాడు.

## ఐపిఎల్ మ్యాచ్‌లో కావ్యమారన్ హిప్‌హిప్ హుర్రే



**ముంబయి:** ఐపిఎల్ 16వ సీజన్‌లో రెండో ఓటమిని సన్‌రైజర్స్ చవిచూసినా ఆ జట్టు ఫ్రాంచైజీ యజమాని కావ్యమారన్‌మాత్రం చిరునవ్వుతోనే కనిపిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో లక్నో జట్టు విజయం సాధించింది. హైదరాబాద్ ఓడినా సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్‌మాత్రం నెట్టింట్లో వైరల్ అవుతోంది. హైదరాబాద్ నిర్దేశించిన 122 పరుగుల లక్ష్యఛేదనకు లక్నో బ్యాటర్లు బరిలోకి దిగారు. అయితే మంచి ఫామ్‌లో ఉన్న కైల్ మేయర్స్ రెండుఫోర్లు కొట్టి ఊపుమీదున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లోను అర్థశతకాలు బాదిన మేయర్ మరోసారి భారీ స్కోరు చేస్తాడేమోనని అంతా భావించారు. ఇంపాక్ట్‌ప్లేయర్ ఫరూఖి వేసిన బంతికి భారీ షాట్‌కు యత్నించి మయాంక్ అగర్వాల్‌చేతికి చిక్కాడు. దీంతో 13 పరుగులకే మేయర్స్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కావ్య మారన్ ఆనందంతో చేసిన హంగామా సోషల్‌మీడియాలో వైరల్ అయింది. చివరికి మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె సంతోషం అంతా ఆవిరైపోయింది. ప్రస్తుతం ఈ విడియోనెట్టింట వైరల్ అవుతోంది.

# వాణిజ్యం

## ముద్రా రుణాలు రూ.23.2 లక్షల కోట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం (పిఎంఎంవై) కింద 40.82 కోట్ల మంది లబ్ధిదారులకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రూ.23.2 లక్షల కోట్ల రుణాలు మంజూరు చేసి నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 8, 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిం చిన పిఎంఎంవై పథకం ద్వారా చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తలకు 10 లక్షల రూపాయల రుణాన్ని అందిస్తారు. దీని కింద బ్యాంకు లు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థ లు అర్హులైన లబ్ధిదారులకు రుణాన్ని అందచేస్తాయి. పిఎంఎంవై 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి మార్చి 24, 2023 నాటికి 40.82 కోట్లమంది లబ్ధిదారులకు సుమారు రూ.23.2 లక్షల కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమా నికి ఎంఎస్‌ఎంఇల వృద్ధి భారీగా దోహదపడింది. దేశీయ ఉత్పత్తులు భారీగా పెరిగాయని కూడా ఆమె అన్నారు. పిఎంఎంవై అట్టడుగు స్థాయిలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పనలో సహాయపడింది. ముఖ్యంగా ఈ పథకం కింద 68శాతం ఖాతాలు మహిళా పారిశ్రామి కవేత్తలకు చెందినవి కాగా, 51 శాతం ఖాతాలు ఎస్‌సి, ఎస్‌టి, ఎబిసి వర్గాలకు చెందినవి. భారత్‌లో తయారీకి ఎంఎస్‌ఎంఇలు ఊతమిస్తున్నాయని, వాటి ఏర్పాటుకు ముద్ర యోజన పథకం ఉపయోగ పడుతోందని చెప్పారు. ఈ పథకం వల్ల క్షేత్ర స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు దేశం ఆర్థికంవృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ పథకంలో మూడు రకాల రుణాలుఉంటాయి. శిశు రుణాల కింద రూ.50వేల వరకు, కిశోర రుణాల కింద రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు, తరుణ్‌రుణాల కింద రూ.5-10లక్షల మేర ఆర్థికతోడ్పాటు అందిస్తారు. లబ్ధిదారులు మూల ధనం లో పది శాతాన్ని సమకూర్చుకుం టే, మిగతా 90శాతాన్ని రుణంగా అందు కోవచ్చు. అయితే మొత్తంరుణాల్లో 83శాతం రుణాలు శిశు రుణాలు ఉండగా, 15శాతం కిశోర్ రుణాలు ఉన్నాయి. తరుణ్ రుణాలు రెండు శాతం మాత్రమే ఉండడం విశేషం. కొవిడ్ సమ యంలో అడ్డంకులు ఎదురైనప్పటికీ ఈ పథకానికి సంబంధించి అనుకున్న లక్ష్యాలు సాధించినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.



## మాంద్యంలోనూ భారత్ వెలుగులు: ఐఎంఎఫ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: ప్రపంచవ్యాప్తం గా పరిస్థితులు రోజురోజు కూ దారుణంగా మారుతు న్నాయి. దీనికి కరోనా నుంచి రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వరకు అనేక కీలక కారణాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆర్థిక వృద్ధి ఎలా ఉండనుందనే దానిపై ఐఎంఎఫ్ చీఫ్ సంచలన ప్రకటన చేశారు. 2023లో ప్రపంచ ఆర్థిక వృద్ధి 3శాతం కంటే తక్కు వగా ఉండనుందని అంతర్జా తీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా తెలిపారు. మరికొంత కాలం పాటు ఆర్థిక కార్యకలాపాలు మందంగానే కొనసాగుతాయని ఆమె తెలిపారు. రానున్న ఐదేళ్లలో 3శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు కానుందని వెల్లడించారు. 1990 నుంచి ఇది అత్యల్పంగా ఉంది. గడచిన రెండు దశాబ్దాల సగటు 3.8శాతం కంటే తాజా అంచనాలు తక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యేడాది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్, చైనాల వాటా సగం ఉంటుందని ఐఎంఎఫ్ తాజా నివేదికలో వెల్లడించింది. అల్పాదాయ దేశాలకు వృద్ధి మందగమనం చాలా పెద్ద దెబ్బ అని ఆమె అన్నారు. దీని కారణంగా ఆయా దేశాల్లో పేదరికం, ఆకలి కేకలు మరింతగా పెరగవచ్చని తెలిపారు. ఇలాంటి సందర్భంలో వచ్చే వారు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని అత్యంత ముఖ్య మైన సమస్యలను విధాన రూపకర్తలు చర్చించనున్నారు. భారీగా వడ్డీరేట్ల పెంపులు జరుగుతున్న క్రమంలో ఈ సమావేశాలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందినదేశాల్లో 90శాతం తమ వృద్ధి రేటులో తగ్గుదలను అంచనా వేస్తు న్నాయని ఐఎంఎఫ్ చీఫ్ పేర్కొ న్నారు. చిన్న దేశాలకు ఎగుమ తుల డిమాండ్ తగ్గుదల కారణంగా రుణ ఖర్చులు అధికమైతాయని ఐఎంఎఫ్ తెలిపిం ది. అయితే 2008 సంక్షోభం తర్వాత గ్లోబల్ బ్యాంకింగ్ వ్యవస్థలో తాజా సంక్షోభం చాలా దేశాల్లో ప్రకంపనలు సృష్టిం చడంపై చర్చ కొనసాగు తోంది.



## బంగారం ధరల్లో అనిశ్చితి..

ముంబై, ఏప్రిల్ 8: భారత దేశంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటు న్నాయి. విపరీతంగా బంగారం ధరలు పెరగడం, ఆపై కొద్దిగా బంగారం ధరలు తగ్గడం నిత్యకృత్యంగా మారింది. బంగారం ధరలు 60వేల రూపా యల మార్కును చేరుకుంటాయని గత కొంతకాలం గా చెబుతున్నదే నిజమైంది. ప్రస్తుతం 60వేలను దాటి కొనసాగుతున్న బంగారం ధరలు సామాన్యా, మధ్యతరగతి ప్రజలకు బంగారం కొనుగోలు చేయా లని పరిస్థితిని తీసుకువచ్చాయి. ఇదిలా ఉండగా, శనివారం బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతు న్నాయి. దీంతో హైదరాబాద్‌లో శనివారం బంగా రం ధర 22 క్యారెట్లు రూ.55,800గా ఉండగా, 24క్యారెట్ల 10గ్రాముల బంగారానికి రూ.60,870 గా ట్రేడవుతున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ తదితర ప్రధాన నగరాలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,800లుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,870గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,950గా ఉండగా, 24 క్యారెట్లు 10గ్రాముల పసిడి ధర రూ.61,020 గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,800గా ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,870గా కొనసాగుతోంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,920గా ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి బంగారం ధరల లో తగ్గుదల పెద్దగా ఉంటుంది అన్న భావన నిపుణుల లోనూ వ్యక్తం కావ డం లేదు. అంత ర్జాతీయ ప్రతికూల పరిస్థితుల నేపథ్యం లో బంగారం ధర లలో గణనీయంగా మార్పులు జరుగుతా యని భావిస్తున్నారు. బంగారం ధరలు మరిం త పెరిగే అవకాశం లేక పోలేదని చెబుతున్నారు. బంగారం ధర 70వేల రూపా యలకు చేరుకున్నా ఆశ్చర్యపోవా ల్సిన అవసరం లేదని చెబుతున్న పరి స్థితి ఉంది. అంతర్జాతీయంగా ఉన్న పరిస్థి తులతో పాటు, గత కొంతకాలంగా బంగారం ధరల ట్రెండ్ ఈ అనుమానానికి కారణంగా మారింది.



## వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

ముంబై, ఏప్రిల్ 8: ఇటీవల ఆర్‌బిఐ తీసుకున్న చర్యల కారణంగా ఎఫ్‌డిలపై వడ్డీని పెంచుతు న్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్ల డించింది. ఈ బ్యాంకు ఇప్పుడు 7 రోజుల నుంచి 10సంవత్స రాల్లో మెచ్యూర్‌అయ్యే డిపాజిట్లపై వడ్డీరేట్ల ను సాధారణ ప్రజల కు 2.75శాతం నుంచి 6.20 శాతాని కి పెంచింది. అలాగే సీనియర్ సిటిజన్లకు 3.25శాతం నుంచి 6.70శాతం వరకు అందిస్తోంది. 390 రోజుల కంటే 12 నెలల 25 రోజుల నుంచి 2 సంవత్స రాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపా జిట్లకు సాధారణ వ్యక్తులకు గరిష్టంగా 7.20శాతం వడ్డీ, సీనియర్ సిటి జన్లకు 7.70శాతం వడ్డీరేటు అందిస్తుంది. 91-120 రోజులమధ్య మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 4శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే 180 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6.50 శాతం అందిస్తుంది. అయితే 181రోజుల నుంచి 363 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై 6శాతం వడ్డీరేటును అందిస్తుంది. 364 రోజుల్లో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 6.25శాతం, 365 రోజుల నుంచి 389 రోజులలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లకు 7శాతం వడ్డీ అందిస్తుంది. అలాగే 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలో మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీరేటు 7.00 శాతంగా ఉంది. మూడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలవ్యవధి ఉన్న డిపాజిట్లపై వడ్డీరేటు 6.50శాతం, కానీ నాలుగేళ్లలోపు ఉన్న డిపాజిట్లపై 6.25శాతం మాత్రమే వడ్డీ అందిస్తుంది. అయితే కోటక్ మహీంద్రా బ్యాంకు వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ కనిష్టంగా రూ.5వేలతో ప్రారంభించ వచ్చు. అయితే దీనికి గరిష్ట పరిమితి లేదు. అలాగే ఖాతాదారులు నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఎఫ్‌డిల్లో పెట్టుబడి పెట్టవచ్చని బ్యాంకు తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.



## చందాకొచ్చర్ దంపతులపై సిబిఐ చార్జిషీట్

ముంబై, ఏప్రిల్ 8: ఐసిఐసిఐ బ్యాంకు మాజీఎండి, సిఇఒ చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, విడియోకాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు వేణుగోపాల్ ధూత్‌లపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. రూ.3,250 కోట్ల రుణం మోసం కేసులో భాగంగా భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్లు 120-బి నేరపూరిత కుట్ర, 409 నేరపూరిత విశ్వాస ఉల్లంఘన, అవినీతి నిరోధక చట్టం లోని నిబంధనల కింద ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. విడియోకాన్ గ్రూపునకు అనుకూలంగా వ్యవహరిం చారనే ఆరోపణలతో ఐసిఐ సిఐ బ్యాంకు సిఇఒగా 2018లో చందా కొచ్చర్ వైదొలిగారు. 2012లో బ్యాంకు సిఇఒ హోదాలో రూ.3,250 కోట్ల రుణం మంజూరు చేయడం, అది నిరర్థక ఆస్తిగా మారడంతో తద్వారా ఆమె కుటుంబం లబ్ధి పొందినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో భాగంగానే తాజాగా వేణుగోపాల్ ధూత్, చందాకొచ్చర్‌తో పాటు ఆమె భర్తపై సిబిఐ అధికారులు ఛార్జిషీట్ దాఖలు చేశారు.



## చాట్‌జిపిటి నుంచి శాంసంగ్ రహస్యాలు లీక్

సియోల్, ఏప్రిల్ 8: ప్రముఖ సౌత్ కొరియా ఎలక్ట్రానిక్ దిగ్గజం శాంసంగ్‌కు చెందిన రహస్య సమా చారం చాట్‌జిపిటి చేతికి చిక్కింది. కంపెనీ కి చెందిన రహస్య సమాచారాన్ని తెలుసుకునేం దుకు వీలుగా శాంసంగ్ ఉద్యోగులు చాట్‌జిపిటికి అనుమతి ఇచ్చారు. ఇలా 20 రోజుల్లో మూడుసార్లు కాన్ఫిడెన్షియల్ డేటా చాట్‌జిపిటికి యాక్సెస్ ఇవ్వడంతో తప్పిదానికి కారణమైన ఉద్యోగుల్ని సంస్థ తొలగించినట్లు తెలుస్తోంది. కానీ ఉద్యోగుల తొలగింపుపై శాంసంగ్ స్పందిం చలేదు. సెమీ కండక్టర్ విభాగానికి చెందిన ఉద్యోగులకు ఆఫీస్ వర్క్ విషయంలో ఏదైనా సమస్యలు తలెత్తి వాటిని పరిష్కరించేందుకు వీలుగా చాట్‌జిపిటిని వినియోగించేం దుకు శాంసంగ్ అవకాశం కల్పిం చింది. ఈ నేపథ్యంలో ఆ విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి కొత్త ప్రోగ్రామ్ గురించి సోర్స్‌కోడ్ కావాలని చాట్‌బాట్‌ను కోరాడు. అందుకు శాంసంగ్ సెమీకండక్టర్‌కు సంబంధించిన అత్యంత సున్నితమైన డేటాను చాట్‌జిపిటికి షేర్ చేశాడు. ఈ అంశంపై శాంసంగ్ సిఇఒ హాన్ జోంగ్ హీ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఒక నివేదిక వెల్లడించింది. చాట్‌జిపిటి వినియో గం విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదని వార్నింగ్ ఇచ్చినట్లు పేర్కొంది. అంతేకా కుండా చాట్‌జిపిటి లాంటి థర్డ్ పార్టీ చాట్‌బాట్‌ల అవసరం లేకుండా సొంత చాట్‌బాట్‌లను తయారుచేసే పనిలో శాంసంగ్ నిమగ్న మైందని రిపోర్ట్ తెలిపింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.